మొబైల్ గేర్ గాడ్జెట్లపై ఫీచర్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

14-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 135 పేజీలు: 10+4 వెల: 6.50

ఉగ్రమూకల ఏరివేతకు కార్యాచరణ: ప్రధాని 5లో

ఎన్నికల్లో ఓడిన మాజీలు రాజ్యసభకు

# మెగా డిఎస్సీపై తొలి సంతకం



గురువారం సచివాలయంలో తొలి సంతకాలు చేసిన సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల, పయ్యావుల తదితరులు

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై మలి సంతకం చేసిన సిఎం చంద్రబాబు

## అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, పెన్షన్ల పెంపు, నైపుణ్య గణనపై కూడా సంతకాలు

## సచివాలయానికి వస్తున్న చంద్రబాబుకు భారీగా స్వాగతం పలికిన రైతులు

**విజయవాడ, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాగ్రహానికి గురైన ఎంతటి వారైన కాలగతిలో కలిసి పోవాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజలు తనపై అపార నమ్మకంతో ఇచ్చిన అధికార బాధ్యతలను అత్యంత అంకితభావంతో నిర్వహిస్తానని స్పష్టం చేసారు. ముఖ్యమంత్రిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం 4.41 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లోని తన చాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఈ సందర్భంగా ఆయన ఎంతో ఉత్సాహంగా కన్పించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడానికి వెలగపూడి సచివాలయానికి ప్రత్యేక వాహనంలో ఉండవల్లి నుంచి బయలుదేరారు. దారి పొడువున అమరావతి రైతులు ఆయన పూలు జల్లి, హర్షధ్వనులు ఘన స్వాగతం పలికారు. సచివాలయానికి నిర్దేశిత సమయానికి చేరుకుని చంద్రబాబు ముఖ్యమంత్రిగాబాధ్యతలను నిర్వహించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు అభినందించారు. సిఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఘనస్వాగతం పలికారు. ఇక ముఖ్యమంత్రి బాధ్యతలను స్వీకరించిన వెంటనే 15,347 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేసారు. మేగా డీఎస్సీలో కేటగిరి వారిగా >>2



గురువారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న సిఎం చంద్రబాబు నాయుడు దంపతులు

# తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తా

## దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతా: సిఎం చంద్రబాబు

**తిరుమల, జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ఐదేళ్ల అరాచక పాలననుండి ప్రజాపాలన దిశగా అడుగులు వేస్తున్నామని, పేదరికం లేని సమాజం కోసం నిత్యం పనిచేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల పవిత్రతను కాపాడుతానని, ఇక్కడ గోవింద నామం తప్ప మరొకటి వినిపించకూడదన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నా నన్నారు. ముఖ్యమంత్రిగా నాల్గవ సారి >>2

# శాఖలపై మల్లగుల్లాలు

## • ఇంకా కొలిక్కిరాని కసరత్తు • ఉపముఖ్యమంత్రిగా పవన్ ఖాయం • స్పీకర్‌గా జనసేన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రస్తావన • నాదెండ్లకు పౌరసరఫరాలు ఇచ్చే సూచన



**విజయవాడ, జూన్13, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రులకు శాఖల కేటాయింపు ఇంకా కసరత్తు జరుగుతునే ఉంది., మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన 24మంది మినిస్ట్రిస్‌కు సిఎం చంద్రబాబు శాఖలను కేటాయించాల్సి ఉంది, ఆయన తిరుమల స్వామివారి దర్శనం చేసుకుని విజయవాడ చేరుకున్నారు. అక్కడ శ్రీకనకదుర్గమ్మ వారిని దర్శించుకుని ఉండవల్లిలోని తన నివాసగృహంలో మంత్రుల శాఖలపై కసరత్తు చేసారు. అయితే ఒక కొలిక్కిరాలేదు. ఈ రాత్రిగాని శుక్రవారం ఉదయంగాని మంత్రుల శాఖలు ప్రకటిస్తామని చంద్రబాబు ప్రకటించారు. మంత్రుల అబీష్టం, వారి సామర్ధ్యాన్ని బట్టి శాఖలు కేటాయిస్తామని ఇప్పటికే చంద్రబాబు చేసారు. ఈ క్రమంలో మంత్రి పదవులపై భాగస్వామ్య పక్షాలతో ఆయన అవగాహనకు వచ్చారంటున్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రిత్వశాఖతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు చంద్రబాబు అవకాశం ఇచ్చినట్టు సమాచారం ఇచ్చారు. కందుల దుర్గేష్‌కు సినిమాటోగ్రఫీ శాఖ, నాదెండ్ల మనోహర్‌కు పౌరసరఫరాలశాఖ కేటాయిస్తారన్నది స్పష్టమైంది. ఇక అసెంబ్లీ స్పీకరుగా జనసేన అవనిగడ్డ అభ్యర్థి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు సభాపతి అవకాశం దక్కుతుందంటున్నారు.

ప్రస్తుతం హోంశాఖ/ఆర్థిక మంత్రిత్వశాఖలకు అచ్చెన్ననాయుడు, ఐటీశాఖ నారా లోకేష్ కేటాయించే అవకావం ఉంది. వైద్య ఆరోగ్యశాఖ సిఎం చంద్రబాబు తన దగ్గర ఉంచుకునే వీలుంది. పురపాలక శాఖకు ఆనం నారాయణరెడ్డి, ఇరిగేషన్‌కు సంబంధించ పార్ధసారధికి, పశు సంవర్ధకశాఖ కొల్లు రవీంద్రకు వంగలపూడి అనితకు స్త్రీ శిశుసంక్షేమశాఖలు కేటాయించే అవకాశం ఉంది.

**'అయిదేళ్ల తర్వాత మిమ్మల్ని కలిశాం'**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం 4.41 గంటలకు సచివాలయంలో తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల హామీలపై తొలిసంతకాలు పెట్టారు. అనంతరం ఇంటికి వెళుతున్న చంద్రబాబు నాయుడు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద మీడియా ప్రతినిధులను చూసి కారు ఆపారు.. కారు దిగి ముందుకు వచ్చి మీడియా ప్రతినిధులను స్వయంగా పలకరించారు. సీనియర్ రిపోర్టర్లను పేర్లతో పలకించి ఎలా ఉన్నారు. ఏం చేస్తున్నారు అని ఆప్యాయంగా అడిగారు. 5 ఏళ్ల తర్వాత తాము సిఎంను కలిశామని, స్వేచ్ఛగా దగ్గరకు వచ్చి మాట్లాడుతున్నామని మీడియా ప్రతినిధులు బదులిచ్చారు.

రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఉండే తాము గత అయిదేళ్లుగా సిఎంను కనీసం కలవలేకపోయామని, పాలనా అంశాలపై కూడా మాట్లాడలేదని రిపోర్టర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. సచివాలయంలో వార్తలు కవర్ చేసి తాము 5ఏళ్ల తర్వాత సిఎంను కలిశామని నవ్వుతూ అన్నారు.

ఇకనుంచి మీకు చాలా పని ఉంటుంది అంటూ సిఎం వారితో అన్నారు. పాలనలో సమూల మార్పు ఉంటుందని, అన్ని చోట్లా మార్పు ఉండబోతుందని సిఎం మీడియా ప్రతినిధులతో వ్యాఖ్యానించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన మీడియా ప్రతినిధులకు సిఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మళ్లీ కలుద్దాం అంటూ ఉండవల్లి నివాసానికి వెళ్లారు.



విద్యుత్ ధగధగల్లో సచివాలయం

# రాజధానిలో వెలుగు జిలుగులు

## ఇక నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

**విజయవాడ, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టుతోపాటు ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు ఉన్నందున అంతరాయాలు లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు వీలుగా పనులు ప్రారంభించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 33 కేవీ సబ్ స్టేషన్లు 20 నిర్మించి, వాటి నుంచి వినియోగదారులకు 440 వోల్టుల సరఫరా ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వం మారడంతో ఆ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. వాటన్నింటినీ ఇప్పుడు తెరపైకి తెచ్చి అధ్యయనం చేస్తున్నారు. తాజాగా ప్రతి సబ్ స్టేషన్‌నూ రెండు నుంచి మూడు 33 కేవీ లైన్లతో అనుసంధానం చేస్తున్నారు. ప్రస్తుతం ఎయిమ్స్ లోని సబ్ స్టేషన్ నుంచి 33 కేవీ లైను ద్వారా సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ విద్యుత్ సరఫరా అవుతోంది. దీనికి అదనంగా తాడికొండ 132 కేవీ స్టేషన్ నుంచి మరో 33 కేవీ లైనును సచివాలయం వద్ద ఉన్న కేంద్రానికి అనుసంధానించారు. ఒకవేళ ఎయిమ్స్, తాడికొండల్లో సమస్యలు తలెత్తినా.. కొండవీటివాగు వద్ద ఉన్న కేంద్రం నుంచి సచివాలయానికి సరఫరా ఇచ్చేందుకు కొత్తగా 33 కేవీ లైను నిర్మిస్తున్నారు. ఎయిమ్స్‌లో ఉన్న కేంద్రంలో సాంకేతిక సమస్యలు ఏర్పడినా ఆసుపత్రికి సరఫరా ఆగిపోకుండా ఉండేం దుకు కొండవీటివాగు కేంద్రం నుంచి 33 >>2





# గ్రామ వలంటీర్ వ్యవస్థ యధాతథం

## - మంత్రి నిమ్మల

**విజయవాడ, జూన్13, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రామ వాలంటీరు వ్యవస్ధ కొనసాగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేసారు. ఈ వ్యవస్ధ రద్దు కాలేదని తెలిపారు. కేవలం ఎన్నికల సమయంలో తాత్కాలికంగా వారిని విధుల నుంచి దూరంపెట్టినట్లు చెప్పారు. వాలంటీర్లు, ప్రభుత్వం నుంచి గౌరవవేతనం పొందుతున్న వ్యక్తులని పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఈ వ్యవస్థపై సమీక్ష నిర్వహిస్తుందన్నారు. ఆయన గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లు, ప్రభుత్వంనుంచి గౌరవ వేతనం పొందుతున్న వ్యక్తులని పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఈ వ్యవస్ధపై సమీక్ష నిర్వహిస్తుందని, వారిని ప్రజాసేవ కోసం వినియోగించుకుంటుందని చెప్పారు. ప్రజలకు ఇంటి వద్దే పించను అందించే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కొక్కటిగా అన్ని హామీలు నెరవేరతాయని తెలిపారు. శాఖల వారిగా శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నామన్నారు.

# ఇక చంద్రబాబు తప్పులను లెక్కిద్దాం

## ప్రస్తుతం కూటమి హనీమూన్ నడుస్తోంది

## మనకు ప్రతిపక్ష హోదా సందేహమే..

## కార్యకర్తల సమావేశంలో జగన్



**విజయవాడ, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం మహాకూటమి హనీమూన్ నడుస్తుందని మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. మనం ఎప్పటికి ప్రజల్లో ఉండే వాళ్ల బలంలోనే అధికారంలోకి వచ్చాం, ఎక్కడో ఎదో జరిగింది, దానిపై పునరాలోచన చెద్దాం. చంద్రబాబు మనల్ని ఏమీ చేయలేడు, మహ అయితే నాలుగు కేసులు పెడతారు. ఇబ్బందులు పెడతారు. దేన్నయినా ఎదుర్కొందామన్నారు. మళ్లీ జనంలోకి వెళ్లనున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ నేతల కీలక సమాచారం. ఇందు అనుగుణంగా జగన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రోజు ముఖ్యనేతలు, మాజీ మంత్రులతో బేటీ అవుతున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్ ఎన్నికల తరువాత ఎలా ఉన్నారని ఆయన వారిని అడుగుతున్నారు. దాడులపై ఇప్పటికే పార్టీపరంగా ఆయన కమిటీల వేసినట్లు చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాలు మరో నాలుగు రోజుల్లో జరుగుతాయనే కథనాల క్రమంలో గురువారం వైకాంగ్రెస్ శాసనమండలి సభ్యులతో మాజీ సీఎం జగన్ సమావేశం నిర్వహించారు. గతంలో నేను 14 నెలలపాటు పాదయాత్ర చేసాను, ఆ వయస్సు, ఆ సత్తువ నాలో ఇప్పటికి ఉన్నాయి. ప్రజలతో కలిసి పోరాటం ముమ్మరం చేద్దామన్నారు. మనం చేయాల్సిందల్లా వాళ్ల పాపాలు పండేదాకా వేచి చూడటమేనని జగన్ వ్యాఖ్యానించారు. ఇక అసెంబ్లీ మనకున్న సంఖ్యా బలం ప్రకారం ప్రతిపక్ష హోదా ఇస్తారా అనేది సందేహమే. మనం కచ్చితంగా ప్రజల్లోనే ఉందాం, రోజులు గడిచేకొద్ది మనం ప్రజల్లో వెళదాం, త్వరలో జనంలోకి వెళ్లాలని ఆయన పార్టీ నేతలకు స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా >>2




# అరుణాచల్ సిఎంగా పెమాఖండూ

**ఇటానగర్, జూన్ 13:** అరుణాచల్ బిజెపి శాసనసభా పక్ష నేతగా పెమా ఖండూఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గురువారం ఆయన అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. గవర్నర్ లెఫ్టినెంట్ ఝనరల్ కెటి పర్నాయక్ పెమాఖండుచేత ప్రమాణంచేయించారు. రాజధాని ఇటానగర్‌లోని దోర్జీ ఖండూ కన్వెన్షన్ హాలులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు మంత్రులు కూడా ప్రమాణస్వీకారంచేసారు. రాష్ట్ర డిప్యూటి సిఎంగా చౌనా మీన్ ప్రమాణంచేసారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమాజీ మంత్రి రవి శంకర్ ప్రసాద్, అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ తదితరప్రముఖులు పెమా ఖండూ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్తకేబినెట్‌లో ఎనిమిది మంది కొత్తవారికి స్థానం కల్పించారు. వారిలో మాజీ సీఎం సతీమణి దాసంగ్లు పుల్ కూడా ఉన్నారు. ఆ తర్వాత వారికి పోర్టుఫోలియోలు కేటాయింపు జరుగుతుందని ప్రకటించారు. ముందురోజు పెమాఖండు >>2

# పిన్నెల్లి బెయిలు పిటిషన్‌పై విచారణ 20కి వాయిదా

## అరెస్టు చేయకుండా ఇచ్చిన ఉత్తుర్వులు కొనసాగింపు





**విజయవాడ, జూన్13, ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల మాజీ ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం సహా మరో నాలుగు కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు ఈ నెల 20కి వాయిదా వేసింది. అరెస్ట్ నుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి రక్షణ కల్పిస్తూ హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులు జూన్ 20 వరకు పొడిగిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. గత నెల13న ఎన్నికల పోలింగ్ సందర్భంగా పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో కలిసి దౌర్జన్యంగా ప్రవేశించి ఇవిఎంలు బద్దలు కొట్టారన్న అభియోగాన్ని ఇసి చేసింది. ఈ ఘటనకు సంబంధించి ఏడేళ్ళ వరకు శిక్ష పడే 10 కేసులు నమోదు చేసినట్లు ఇసి ప్రకటించింది. ఆయన అరెస్ట్ చేసే క్రమంలో పిన్నెల్లి అరెస్ట్‌పై నిర్దేశిత గడువు వరకు హైకోర్టు మధ్యంతర స్టేను జారీ చేసింది. తాజాగా ఈ గడువును హైకోర్టు ఈ నెల 20 వరకు పెంచింది.

**వాసుదేవరెడ్డి బెయిల్ పిటిషన్ వాయిదా**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిపై సిఐడి కేసు నమోదు చేసింది. ఆయనపై సంస్థకు చెందిన కీలక డాక్యుమెంట్లు మాయం చేసారని సిఐడి ఆరోపణ చేసింది.

ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ వాసుదేవరెడ్డి ఏపీ హైకోర్టు ఆశ్రయించారు. ఈ కేసులో తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వాసుదేవరెడ్డి హైకోర్టు కోరారు. అయితే సిఐడి తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు విన్పించారు. అనంతరం పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈ లోపు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నికారించింది. ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్లు పరికరాలు, ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి ఈ నెల 6న కారులో తరలిస్తుండగా చూసామంటూ కంచికచర్ల వాసి గద్దె శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై సిఐడి కేసు పెట్టింది. విలువైన ఆధారాలు, వస్తువులు ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర తదితరం అభియోగాలపై ఐపిసి 427.379 రెడ్‌విత్ 120బీ సెక్షన్ల కింద సిఐడి కేసు నమోదు చేసింది.

# రాష్ట్రమంతా బడులు మొదలు

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**విజయవాడ జూన్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవుల అనంతరం ఏపీలో గురువారం పాఠశాలలు తెరుచుకునున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు నేటి నుంచి బడిబాట పట్టనున్నారు. ప్రతి ఏటా జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. కానీ ఈ ఏడాది నూతన ప్రభుత్వం కొలువుదీరనున్న నేపథ్యంలో అదనంగా ఓ రోజు సెలవువచ్చింది. బడులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

మొదటి రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇస్తామని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ గతంలో చెప్పారు. ఈ క్రమంలో నేటి నుంచే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, కిట్లు పంపిణీ చేయనున్నారు. యూనిఫారంతో పాటు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, విద్యాకానుకను పూర్తిస్థాయిలో అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

రాష్ట్రంలో మొత్తం 62,023 స్కూల్స్ ఉండగా వీటిలో ప్రభుత్వ యాజమాన్యంలో 44,954 పాఠశాలలు, ప్రైవేటు యాజమాన్యంలో 15,784, ఎయిడెడ్‌లో మరో 1,225 పాఠశాలలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో మరో 60 పాఠశాలలు ఉన్నాయి. కేంద్ర పాఠశాలలు మినహా మిగతా పాఠశాలలు నేడు ప్రారంభమవుతాయి. ఇక కేంద్రీయ విద్యాలయాలు ఈనెల 21న, నవోదయ విద్యాలయాలు 30న ప్రారంభం కానున్నాయి.



గురువారం విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన సిఎం చంద్రబాబు దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

# దుర్గమ్మను దర్శించిన చంద్రబాబు దంపతులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 13, ప్రభాతవార్త :** దుర్గమ్మను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు గురువారం దర్శించుకున్నారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం దుర్గమ్మను దర్శించుకోటానికి ఆలయానికి వచ్చారు. ఆయనకు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఆర్‌జెసి రత్నరాజు, ఆలయ ఇఓ కెఎస్ రామారావు, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్‌డిఓ బిహెచ్ఓ భవానీ శంకర్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపిలు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి నేతలు బుద్దా వెంకన్న, కె పట్టాభిరాం, నాగుల్‌మీరా, జంపాల సీతారామయ్య తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులు సంప్రదాయ నృత్యంతో స్వాగతం నడుమ ముఖ్యమంత్రి దంపతులు రాజగోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి ఆలయ వేదపండితులు పూర్ణకుంభంతో ముఖ్యమంత్రి దంపతులకు స్వాగతం పలికి వేదమంత్రోచ్ఛారణతో అమ్మవారి దర్శనానికి తోడ్కొని వెళ్ళారు.

అంతరాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులు వేదాశీ ర్వచనం పలికారు. దేవదాయ శాఖ కమీషనర్, ఆలయ ఇఓలు ముఖ్యమంత్రి దంపతులకు అమ్మ వారి శేష వస్త్రం, పట్టువస్త్రాలను, అమ్మవారి ప్రసాదాలను, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# ప్రక్షాళన చేస్తా

>> ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా కుటుంబంతో కలసి చంద్రబాబు, మంత్రులు నారాలోకేశ్, నారాయణ గురువారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ దంపతులు ఆలయంలోనికి చేరుకుని చంద్రబాబుతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. నాల్గవసారి సిఎం హోదాలో తొలిసారిగా గురువారం ఉదయం గాయత్రినిలయం అతిథిగృహంలో మీడియాప్రతినిధులతో మాట్లాడారు. తాను ఏ సంకల్పంచేసినా ఒక్కనిమిషం వేంకటేశ్వరస్వామిని తలచుకుని ఆ సంకల్పం ప్రకారం చేయడం జరుగుతుందన్నారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం, దేశ రాజకీయాల్లో ముఖ్యపాత్ర పోషించే పరిస్థితి వచ్చిందన్నారు. 1983లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు తలపెట్టిన ఉచిత భోజనం పథకం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. తరువాత దేవాన్ష్ పుట్టినప్పటి నుండి ఒకరోజు అన్నదానం కార్యక్రమానికి విరాళం ఇస్తున్నాన్నారు. తాను ఎప్పుడూ వేంకటేశ్వరస్వామిని ఒక్కటే కోరుకుంటానని, తాను పవిత్రమైన మనసుతో నిద్రలేచి బయటకు వచ్చేముందు నిమిషంపాటు స్వామివారిని ధ్యానం చేస్తాన్నారు.

# మెగా డిఎస్సీపై తొలి సంతకం

>> గమనించినప్పుడు ఎస్టీటీ 6371, సిఇటి 132, స్కూల్ అసిస్టెంట్లు 7725, టిజిటి 1781, పిజిటి 286, ప్రిన్సిపల్స్ 52 ఉన్నాయి. రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. వారికి ఎన్నికల వాగ్దానంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన వెంటనే సంబంధిత ఫైల్‌పై సంతకం చేస్తానని చంద్రబాబు వాగ్దానం చేసారు. అన్నట్లుగానే డీఎస్సీ నోటిఫికేషన్‌పై చంద్రబాబు తన తొలిసంతకం చేసారు. ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్టురద్దు ఫైల్‌పై చంద్రబాబు రెండో సంతకం చేసారు. ఈ యాక్ట్ అమలులోకి వస్తే ఎవ్వరి భూములపై వారికి హక్కులుండవని, ప్రభుత్వమే వీటిని స్వాధీనం చేసుకుంటుందనే భయం రైతాంగంలో బాగా పాతుకుని పోయిన దిశలో ఈ యాక్ట్‌ను రద్దు చేస్తానని చంద్రబాబు స్పష్టం చేసారు. అన్నట్లుగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బిల్లును ఆయన రద్దు చేసారు. వృద్ధులకు ఏప్రిల్ నెలనుంచి వర్తించే విధంగా నెలకు రూ.4వేలు పెన్షన్ పెంపు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటానని చంద్రబాబు ఎన్నికల్లో ప్రకటించారు. అన్నట్లుగానే పెన్షన్‌ను పెంచుతూ రూపొందించిన ఫైల్‌పై సిఎం చంద్రబాబు తన మూడో సంతకం చేసారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఉపయుక్తం రూ.5కే అల్పాహారం, భోజనం అందించే అన్నా క్యాంటీన్లు అమలు చేసారు. ఇవి పేదలకు ఎంతో ఉపకరంగా ఉండేవి. వీటిని జగన్ ప్రభుత్వం రద్దు చేసిన వాటి స్థానే తిరిగి అన్నా క్యాంటిన్లు తీసుకుని వస్తానని చంద్రబాబు ప్రకటించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బాబు అన్నట్లుగానే నాలుగవ సంతకం అన్నాక్యాంటీన్ల ప్రారంభానికి సంబంధించిన ఫైల్‌పై సంతకం చేసారు. నైపుణ్యగణనపై ఐదో సంతకం చేసారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తాము ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామన్నారు. ప్రతి కార్యక్రమాన్ని విశ్లేషించిన తరువాతనే వాగ్దానం చేసామన్నారు. వాటికి సంబంధించి నిపుణులతో విశ్లేషించి అమలు చేస్తామన్నారు. పరిపాలన వ్యవస్థను ప్రజల వద్దకు తీసుకునే దిశలో తమ ఆలోచన సరళి ఉందన్నారు. ఇక సీఎం చంద్రబాబును కలిసేందుకు భారీగా ఐఎఎస్ అధికారులు క్యూలుకట్టారు. వారిలో గత ప్రభుత్వహయంలో కీలకంగా వ్యవహరించిన అధికారులున్నారు. వారందరు సిఎం చంద్రబాబును కలుసుకుని అభినందించారు.

## కేంద్ర సహాయ మంత్రిగా 'పెమ్మసాని' బాధ్యతల స్వీకారం

### అవకాశం కల్పించిన మోడీ, సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు : చంద్రశేఖర్



గురువారం న్యూఢిల్లీలో పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్

**అమరావతి, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసేవకు అవకాశం కల్పించిన నరేంద్రమోడీ, ఎపి సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు అని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ప్రజలు, నాయకుల అంచనాలకు తగిన విధంగా పనిచేస్తానని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలిపెట్టను అని అన్నారు. ఢిల్లీలోని స్థానిక సంచార్ భవన్‌లో కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రిగా డాక్టర్ పెమ్మసాని బాధ్యతలు చేపట్టారు. కార్యాలయంలోకి అడుగుపెట్టిన పెమ్మసాని సంబంధిత అధికారులు ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం అధికారులతో ఆయన మాట్లాడారు. శాఖాపరమైన వివరాలు, కార్యాలయం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

అలాగే ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే క్రమంలో అందరి సహకారం ఉండాలని, మన మేధస్సును రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఉపయోగించాలని అన్నారు. తనను, తన వ్యక్తిత్వాన్నినమ్మి ఇంతటి బాధ్యతను అప్పగించిన ప్రధానమంత్రి మోడీ, సిఎం చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభావంతులైన జ్యోతిరాధిత్య సింధియా, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లతో కలిసి పనిచేయటం ఎంతో గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర, దేశఖ్యాతిని దశదిశలా ఇనుమడింప చేసేలా .. తన పనితీరు ఉండబోతోందని అన్నారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామ్మోహన్ నాయుడు

# పదవీ బాధ్యతలు స్వీకరించిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు

**శ్రీకాకుళం, జూన్ 13 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆయన తండ్రి దివంగత ఎర్రనాన్నయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నరేంద్రమోడీ, జిల్లా ప్రజల ఆశీర్వాదంతో పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ ఫ్లయింగ్ అనే ఉద్దేశ్యంతో తన పదవీ కాలంలో భారతీయ విమానయాన రంగాన్ని గ్లోబల్ లీడర్‌లలో ఒకటిగా చేయాలని ఆయన తెలిపారు. దేశంలో ఉండే ఎయిర్‌పోర్ట్స్ గాని, మనం చేసే కార్యక్రమాలుగాని ఎకో ఫ్రెండ్లీ, పర్యావరణానికి అనూకలంగా చేసే విధంగా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. దానితో పాటు ఎయిర్ పోర్ట్స్ నిర్మాణాలు చేపడతామని, బడ్జెట్ కూడా నెల రోజుల్లో ప్రవేశపెట్టబోతున్నారు కాబట్టి దానికి కావల్సినటువంటి ఫండ్స్, స్కీంలు మా తాలుక ఆలోచన అంతా టైర్ టు టైర్ సీటీస్ కూడా ఎయిర్‌పోర్ట్స్, సౌకర్యాలు చేరువ చేస్తామన్నారు.

ఒక సాధారణ వాహనంకింద ఎయిర్ ఫ్లైయింగ్‌ని సామాన్యునికి అందుబాటులో తెస్తామని దీని కోసం మౌళిక సదుపాయాలు, ప్రాజెక్ట్స్ కొత్తగా మొదలు పెట్టాల్సినవి కావు గతం నుంచి నిర్వహించబడుతున్నాయని, కొన్ని మధ్యలో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి స్థాయిలో చేస్తామని తెలిపారు.

# తప్పులను లెక్కిద్దాం

>> పర్యటిస్తానని వారికి ఆయన సమాచారం అందించారు. ప్రజల్లో మన పట్ల అపార అభిమానం ఉంది. మన కార్యకర్తలకు ధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. నేను నేరుగా వారి వద్దకు వస్తాను. ధైర్యం చెబుతానని జగన్ వ్యాఖ్యానించారు. ఇటీవలి ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరిగా ఉన్నాయి. ఈవీఎంల గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరగాలన్నారు. ఎన్నికల ఫలితాలతో మనోస్థైర్యం కోల్పోవద్దు. మేనిఫెస్టోను పరమ పవిత్రంగా భావించి 99శాతం హామీలు అమలు చేసామన్నారు. ప్రజామోదం పొందిన తరువాత ఎన్నికలకు వెళ్ళాం, ఎన్నికల్లో ఏం జరిగిందో అర్ధం కావడం లేదన్నారు, 2019-24 మధ్యకాలం వేగంగా గడిచింది. మరో అయిదేళ్ళు అలానే గడిచిపోతాయి, చంద్రబాబు తప్పులు పండుతాయి. మనం అధికారంలోకి వస్తామన్నారు. గెలిచిన 11 మంది ఎంఎల్ఏలతో జగన్ రేపు సమావేశం అయ్యే అవకాశం ఉంది.

## వెలుగు జిలుగులు

>> కేవీ లైను వేస్తున్నారు. తాడికొండ నుంచి సచివాలయానికి వచ్చే 33 కేవీ లైను నుంచి రాయపూడి వద్ద ట్యాప్ చేసి దొండపాడు టిడ్కో ఇళ్ల వద్ద ఉన్న ఉప కేంద్రానికి కొత్తగా మరో లైను నిర్మిస్తున్నారు. ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి ప్రస్తుతం ఎయిమ్స్ వద్ద ఉన్న సబ్ స్టేషన్ నుంచి 33 కేవీ లైను ద్వారా సరఫరా ఇస్తున్నారు. ఈ లైనులో ఇబ్బందులు తలెత్తితే జనరేటర్ వినియోగిస్తున్నారు. ఇకపై అలా కాకుండా ఉండేందుకు కొండవీటివాగు కేంద్రం నుంచి ఉండవల్లిలోని ఉప కేంద్రానికి 33 కేవీ లైను వేయాలని నిర్ణయించారు. తద్వారా సీఎం నివాసానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూస్తారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 527648
2nd Prize Rs.7000/- 33697
3rd Prize Rs.3500/-
00278 05212 10684 12151 21723
34867 36245 46315 51329 95159
4th Prize Rs.200/-
3075 3144 3688 3938 5074 5146 5514
6366 8115 8822
5th Prize Rs.100/-
1337 1423 2882 4987 5129 6130 6194
7489 7853 9321
6th Prize Rs.50/-
0001 1585 2748 4612 6326 7810 9110
0029 1611 2804 4615 6526 7834 9172
0046 1632 2839 4639 6709 7897 9225
0055 1689 2857 4716 6809 8024 9471
0072 2014 2949 5063 6873 8186 9546
0286 2020 3192 5172 6888 8338 9628
0389 2024 3284 5234 6896 8352 9752
0502 2073 3314 5608 6898 8560 9808
0883 2097 3419 5730 6920 8567 9835
0963 2130 3663 5813 7217 8615 9854
1065 2272 3781 5837 7299 8651
1214 2496 4301 5965 7396 8755
1373 2550 4315 5971 7540 8771
1390 2597 4415 6221 7553 8967
1460 2712 4609 6238 7798 9042

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 469304
2nd Prize Rs.7000/- 33390
3rd Prize Rs.3500/-
03896 05072 12864 22653 23115
39101 46700 47753 64515 75550
4th Prize Rs.200/-
0133 1469 1755 1958 3962 4398 4958
5509 6427 9651
5th Prize Rs.100/-
1547 3836 4373 5635 7072 7219 8160
8370 8384 8435
6th Prize Rs.50/-
0097 1765 3353 4894 6743 8166 9386
0162 1945 3580 4969 6928 8197 9443
0218 1988 3590 5114 6947 8283 9547
0264 2061 3620 5144 6974 8568 9605
0304 2244 3839 5776 7034 8580 9714
0421 2420 4048 5783 7286 8599 9738
0535 2570 4093 5897 7359 8697 9758
0725 2577 4211 6069 7471 8747 9846
0800 2618 4325 6146 7523 8864 9971
0879 2650 4358 6204 7774 8901 9985
1305 2704 4384 6506 7815 9085
1487 2871 4392 6562 7836 9106
1596 2970 4429 6616 7885 9152
1608 3171 4601 6692 7893 9184
1651 3221 4646 6694 7934 9192

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:13/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 631137
2nd Prize Rs.7000/- 96270
3rd Prize Rs.3500/-
01690 25753 28071 33661 45268
71995 75686 85491 89586 90475
4th Prize Rs.200/-
1276 1811 3240 4027 4366 4476 4934
7167 7309 9073
5th Prize Rs.100/-
0880 1532 4085 5481 5684 6013 6205
7545 7905 8952
6th Prize Rs.50/-
0003 1574 2699 3870 5762 7614 9385
0121 1629 2815 4052 5981 7647 9464
0171 1636 2853 4325 6154 7716 9543
0174 1642 2863 4328 6419 7805 9681
0459 1687 2874 4467 6502 7877 9716
0601 1805 2918 4543 6580 8019 9764
0666 1840 2987 4573 6627 8372 9828
0838 1936 3127 4616 6689 8374 9931
0977 1962 3371 4704 6787 8504 9943
1071 2055 3382 4758 6880 8505 9966
1335 2088 3438 4960 6938 8764
1418 2334 3492 4987 7144 8944
1502 2459 3591 5325 7222 8994
1551 2660 3836 5504 7430 9054
1560 2675 3848 5670 7463 9061

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 356775
2nd Prize Rs.7000/- 19205
3rd Prize Rs.3500/-
18039 46510 57524 58195 64741
65239 74526 89471 89670 96128
4th Prize Rs.200/-
0201 4663 5459 5488 7293 8627 9093
9488 9623 9927
5th Prize Rs.100/-
1735 2274 3999 4626 5634 5725 7134
7226 7963 8351
6th Prize Rs.50/-
0033 1384 2695 4022 5660 7056 8801
0049 1419 2985 4114 5706 7343 9078
0076 1511 3006 4118 5737 7458 9234
0153 1558 3033 4259 5804 7573 9280
0254 1613 3210 4335 5959 7628 9560
0256 1738 3227 4394 6000 7690 9617
0277 1809 3250 4410 6047 7902 9675
0672 2064 3508 4457 6175 7911 9754
0718 2293 3658 4720 6767 8186 9774
0881 2320 3690 5114 6808 8300 9924
1005 2412 3696 5147 6826 8372
1013 2497 3778 5285 6845 8378
1120 2572 3897 5293 6851 8505
1138 2643 3904 5341 7023 8533
1358 2664 3981 5364 7032 8668

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 213312
2nd Prize Rs.7000/- 70570
3rd Prize Rs.3500/-
04366 38497 45970 48388 51472
52644 58547 78499 83712 92151
4th Prize Rs.200/-
0736 0956 1261 1380 4904 5102 6759
7171 9767 9968
5th Prize Rs.100/-
0055 1932 3651 4655 5845 7883 8233
8551 9242 9385
6th Prize Rs.50/-
0077 1564 2988 4593 5768 7286 8895
0089 1600 3054 4765 5869 7322 8987
0175 1632 3208 5047 5935 7377 9027
0191 1679 3242 5072 5952 7488 9088
0514 1689 3347 5118 5956 7737 9244
0622 1897 3355 5167 6229 7810 9353
0670 1952 3492 5196 6362 8068 9664
0910 1968 3521 5300 6387 8086 9776
0998 2089 3661 5323 6413 8251 9945
1085 2254 3944 5415 6516 8395 9988
1208 2394 3957 5507 6616 8420
1280 2573 4252 5509 6630 8540
1329 2832 4302 5511 6777 8696
1471 2893 4322 5637 6953 8840
1492 2897 4537 5672 7076 8872

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 647318
2nd Prize Rs.7000/- 78588
3rd Prize Rs.3500/-
03886 12243 18589 28919 44929
52643 61464 74380 75580 90002
4th Prize Rs.200/-
0736 0823 0917 2367 4300 5552 7312
9282 9611 9778
5th Prize Rs.100/-
0113 0866 1107 2166 3242 3709 5271
5818 7157 8400
6th Prize Rs.50/-
0018 2586 4235 5566 6846 8020 9297
0188 2623 4329 5650 6881 8158 9400
0599 2828 4333 5702 6902 8179 9482
0670 2909 4352 5737 6926 8228 9494
1034 2959 4369 5789 7105 8338 9514
1187 3014 4496 5848 7118 8510 9622
1208 3135 4750 6044 7190 8546 9633
1239 3225 4836 6184 7216 8727 9706
1678 3282 4860 6280 7269 8772 9753
1864 3427 4887 6364 7418 8856 9880
1911 3582 4910 6444 7583 8892
2025 3665 5015 6539 7603 9005
2108 3686 5170 6620 7623 9013
2425 3806 5303 6735 7758 9020
2579 4042 5563 6802 7999 9200

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 659495
2nd Prize Rs.7000/- 42138
3rd Prize Rs.3500/-
02369 02768 13261 19816 31200
42091 52278 53630 57040 96531
4th Prize Rs.200/-
0415 2305 3364 4376 4439 4604 5000
6529 7062 7712
5th Prize Rs.100/-
0796 1319 1767 3120 4805 5812 6818
7938 9464 9647
6th Prize Rs.50/-
0108 1394 2386 3491 5109 7185 9083
0192 1608 2652 3542 5383 7187 9158
0518 1720 2827 3754 5526 7399 9243
0528 1747 2852 3763 5851 7432 9452
0754 1853 2954 3848 6160 7490 9583
0801 1854 3013 4218 6195 7773 9661
0804 1943 3047 4225 6290 7851 9776
0841 1968 3077 4247 6490 8418 9938
0965 2009 3179 4557 6724 8504 9961
0973 2103 3319 4634 6950 8541 9985
0994 2161 3325 4733 7003 8579
1125 2215 3350 4768 7063 8650
1183 2286 3444 4804 7082 8703
1215 2306 3448 4926 7100 8851
1360 2370 3483 5049 7168 8881

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 971479
2nd Prize Rs.7000/- 32538
3rd Prize Rs.3500/-
16004 44008 55425 63232 67307
68856 83106 85965 88862 98878
4th Prize Rs.200/-
0855 1538 3898 4014 5128 6365 7024
9089 9748 9899
5th Prize Rs.100/-
2833 4554 5054 5096 5941 6868 7388
8040 9084 9537
6th Prize Rs.50/-
0064 1791 3823 4866 6259 8004 9386
0156 1880 3926 4889 6383 8036 9621
0182 1881 4092 5009 6458 8060 9676
0206 2031 4127 5022 6538 8415 9707
0387 2076 4178 5167 6598 8426 9711
0526 2231 4186 5364 6696 8506 9784
0530 2374 4187 5375 6946 8529 9898
0557 2640 4342 5380 7098 8553 9918
0677 3058 4441 5385 7164 8693 9975
0741 3246 4503 5463 7319 8808 9997
0861 3372 4540 5575 7398 8893
1053 3373 4652 5736 7633 8912
1071 3491 4699 5932 7731 8958
1158 3637 4722 5948 7802 9242
1559 3757 4731 6220 7980 9373

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 422959
2nd Prize Rs.7000/- 64215
3rd Prize Rs.3500/-
02722 13727 13751 26607 48695
56371 70318 72567 74899 83517
4th Prize Rs.200/-
0774 2198 2220 2961 4346 6045 6923
6969 7106 7820
5th Prize Rs.100/-
2614 4790 4881 5607 5883 5910 6203
6272 6920 9710
6th Prize Rs.50/-
0373 2025 3359 5037 5732 7055 8871
0465 2026 3424 5075 5912 7118 9010
0475 2290 3548 5110 5996 7640 9028
0592 2295 3614 5277 6025 7715 9043
0593 2321 3633 5295 6044 7779 9308
0766 2538 3699 5368 6074 7798 9401
0902 2552 3740 5381 6112 7799 9702
0959 2612 3794 5387 6167 7995 9816
1004 2646 3840 5410 6219 8033 9884
1057 2732 3997 5488 6228 8474 9920
1274 2883 4343 5546 6400 8654
1354 2887 4361 5558 6441 8702
1465 3044 4462 5608 6568 8710
1527 3163 4823 5640 6762 8771
1553 3230 4851 5671 7037 8852

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 158254
2nd Prize Rs.7000/- 42731
3rd Prize Rs.3500/-
07735 21529 54235 56659 65564
65872 83392 85816 85866 88310
4th Prize Rs.200/-
1445 1935 2084 2356 4317 5570 5660
5941 6524 9294
5th Prize Rs.100/-
0256 0864 1664 2786 4802 5555 6418
6854 6913 7710
6th Prize Rs.50/-
0028 0729 2913 4925 6363 8207 9106
0067 1146 3283 4938 6450 8281 9142
0076 1182 3483 5125 6733 8297 9197
0095 1186 3691 5454 6885 8345 9260
0135 1651 3704 5535 6959 8394 9450
0148 1739 3982 5542 6978 8422 9455
0183 1798 4010 5664 7201 8528 9517
0298 1835 4024 5718 7322 8574 9542
0305 1986 4195 5792 7359 8661 9817
0308 1996 4240 5854 7567 8701 9928
0321 2214 4285 5896 7624 8794
0330 2259 4345 5911 7780 8833
0514 2351 4402 5977 7852 8954
0545 2383 4430 6001 7947 8984
0630 2546 4476 6196 8131 9007

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 672598
2nd Prize Rs.7000/- 26147
3rd Prize Rs.3500/-
15628 26594 37442 48286 59483
61286 72132 83534 83825 94678
4th Prize Rs.200/-
0278 1890 2175 3294 3401 7566 8290
9676 9689 9918
5th Prize Rs.100/-
0719 0875 1425 2770 3418 5031 5288
9277 9345 9968
6th Prize Rs.50/-
0011 1347 2420 3705 5478 6795 8262
0031 1514 2426 3748 5767 6798 8874
0090 1538 2461 3856 5917 7106 9116
0147 1587 2492 4114 6009 7473 9185
0192 1725 2509 4343 6012 7522 9301
0267 1989 2563 4563 6096 7604 9523
0279 2054 2853 4611 6304 7726 9553
0330 2093 3065 4634 6323 7850 9669
0341 2100 3209 4707 6339 7957 9797
0354 2130 3226 4737 6371 7975 9849
0444 2164 3329 4779 6447 7985
0494 2240 3464 4810 6463 8042
0568 2249 3491 4859 6530 8076
0602 2314 3601 5105 6744 8132
0911 2341 3662 5116 6759 8195

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 836965
2nd Prize Rs.7000/- 93174
3rd Prize Rs.3500/-
14565 25604 36348 47389 58173
58724 69427 71512 82655 93489
4th Prize Rs.200/-
0300 0325 2402 2628 3275 4106 6015
6977 9761 9989
5th Prize Rs.100/-
2918 3710 4303 4665 4709 6929 7089
9249 9720 9816
6th Prize Rs.50/-
0023 1207 2629 4611 6156 7544 9060
0044 1283 2635 4731 6297 7687 9079
0215 1307 2647 4775 6355 7688 9104
0409 1328 2880 5038 6498 7694 9223
0480 1457 2904 5059 6818 7778 9334
0524 1471 2950 5146 6821 7826 9423
0589 1521 2992 5262 6892 7937 9458
0768 1531 3101 5351 7008 7947 9863
0845 1816 3119 5420 7063 8210 9874
0854 2023 3297 5580 7167 8449 9942
0899 2110 3633 5670 7185 8492
0951 2292 4166 5779 7224 8813
1103 2338 4342 5830 7271 8823
1148 2359 4384 6000 7382 8904
1151 2382 4592 6147 7387 8916



గురువారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలేశుని దర్శించుకున్న సిఎం చంద్రబాబు, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ దంపతులు కూడా చిత్రంలో ఉన్నారు.

# సిఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఎఎస్ అధికారి ముద్దాడ

**విజయవాడ,జూన్13. ప్రభాతవార్తప్రతి:** సీఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు సీనియర్ ఐఎఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర బాధ్యతలను స్వీకరించారు. గురువారం ఉదయం బాధ్యతలను స్వీకరించిన వెంటనే ఆయన మర్యాదపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను కలుసుకున్నారు. సీఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు తీసుకోవాలని రవిచంద్రను ప్రభుత్వం ఆదేశించింది. ముద్దాడ రవిచంద్ర గతంలో ఐఎఎస్ అధికారిగా అనేక కీలక బాధ్యతలను నిర్వహించారు.

అయితే గత ప్రభుత్వం కొంత కాలం కితం నుంచి ఆయనకు పోస్టింగ్ ఇవ్వని పరిస్థితి ఉంది. ఇప్పటి వరకు పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ముద్దాడ రవి చంద్రకు సిఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ నియమించారు.

# అరుణాచల్ సిఎంగా పెమాఖండూ

>> సీనియర్ బిజెపి నాయకులు తరుణ్‌చుగ్; ఇతర ఎమ్మెల్యేలతోకలిసిగవర్నర్ లెఫ్టినెంట్‌ఝనరల్ కెటిపర్నాక్‌ను రాజ్‌భవన్‌లో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని కోరుతూ లేఖ ఇచ్చారు. దీనితో గవర్నర్ కూడా ఖండును ప్రభుత్వం ఏర్పాటుచేయాలని ఆహ్వానించారు. వెనువెంటనే గురువారం దోర్జీఖండూ హాలులో ప్రమాణ స్వీకారం జరిగింది. ఖండూ పేరును బిజెపి అధ్యక్షుడు బియూరామ్ వాఘే ప్రతిపాదించారు. ఆ తర్వాత 46 మంది పార్టీ ఎమ్మెల్యేలు బలపరిచారని చుగ్ చెప్పారు. 60 మంది సభ్యులున్న అరుణాచల్ అసెంబ్లీలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం పది స్థానాలు ఏకగ్రీవం చేసుకోగా మరో 36 స్థానాలు ఎన్నికల్లో గెలిచింది. ఈశాన్యరాష్ట్రంలో ఖండూ ప్రముఖ నేతగా ఎదిగారు. 2016లో లేచిన రాజ్యాంగ సంక్షోభంతో అరుణాచల్‌లో రాష్ట్రపతి పాలన విదించారు. తన తండ్రి అకాల మరణంతో ఆయన రాజకీయ ఇన్నింగ్స్ ప్రారంభించారు. మాజీ సీఎం దోర్జీ ఖండూ 2011లో జరిగిన హెలికాప్టర్‌ప్రమాదంలో మరణించారు. ఉప ఎన్నికలో ముక్తోస్థానంనుంచి ఎన్నికయి తన తండ్రి స్థానం భర్తీచేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం నబామ్ తుకి ఆధ్వర్యంలో ఆయన పర్యాటక మంత్రిగా పనిచేసారు. 2016లో ఏర్పడి రాజ్యాంగ సంక్షోభంతో రాష్ట్రపతి పాలనకు అంకురార్పణ జరిగింది. రాష్ట్రపతి పాలన ఎత్తివేసిన తర్వాత కలిఖోపుల్ ప్రభుత్వంలో మంత్రిగా వచ్చారు. ఆనాడు బిజెపి మద్దతుతోప్రభుత్వం ఏర్పాటయింది. అయితే స్వల్పకాలం మాత్రమే ఈప్రభుత్వం ఉంది. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో మళ్లీ నబాంతుకి ముఖ్యమంత్రిగా వచ్చారు. అటుతర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో పెమాఖండూ ముఖ్యమంత్రిగా వచ్చారు.

37 ఏళ్ల వయసులో చిట్టచివరి ఈశాన్యరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టారు. బౌద్ధ మతస్తుడుఅయిన మోంగ్పా గిరిజన తెగకు చెందిన పెమా ఖండూ ఢిల్లీ హిందూ కళాశాలలో చదువుకున్నారు. గత ఏప్రిల్‌లోజరిగిన లోక్‌సభ, అసెంబ్లీ ఏకకాలం ఎన్ని కల్లో అవినీతిరహిత సుపరిపాలన అందిస్తామని ప్రచారంచేసారు. ప్రజాప్రయోజన విధానాలతో పారదర్శకపాలన అందిస్తామని 45 ఏళ్ల పెమా ఖండూ తన తండ్రిస్థానం ముక్తోనుంచే మళ్లీ ఎన్నిక య్యారు. అరుణాచల్ సరిహద్దుజిల్లా తవాంగ్‌లో ఈ నియోజకవర్గం ఉంది. ఆయనతోపాటే మరో తొమ్మిదిమంది పోటీలేకుండా ఎన్నికయి చరిత్ర సృష్టించారు.

## వారం - వర్జ్యం

తేది : 14-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
అష్టమి రా. 12.04,
ఉత్తర పూర్తి
వర్జ్యం మ. 1.15-3.04,
దు.ఉ. 8.19-9.12,
2) మ. 12.42-1.35,
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా పూర్తిచేస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. నూతన వస్తువులు, వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** నూతన కార్యక్రమాలకు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**తుల :** ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. అనుకోని అతిథులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన మిత్రుల సహాయంతో అధిగమిస్తారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** మిత్రులతో కలహాలు ఏర్పడినా పరిష్కరించుకుంటారు. శ్రమధికం. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**మీనం :** దూరప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్.

# మంత్రి వర్గంలో నిన్నటి ఎమ్మెల్సీలు, నేడు ఎమ్మెల్యేలు

**విజయవాడ జూన్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** గతంలో ఎమ్మెల్సీలుగా ఉండి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన నలుగురికి చంద్రబాబు ప్రస్తుత మంత్రివర్గంలో చోటు దక్కింది. సీనియర్ నేత ఎన్ఎండీ ఫరూక్, నారా లోకేశ్. పొంగూరు నారాయణ, గుమ్మిడి సంధ్యా రాణిలు మంత్రులుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. 2014-19 మధ్యకాలంలో అప్పటి చంద్రబాబు మంత్రివర్గంలో లోకేశ్, నారాయణ ఫరూక్ (అప్పటికి ముగ్గురు ఎమ్మెల్సీలు) మంత్రులుగా పనిచేశారు. 2015-21లో ఎమ్మెల్సీగా వ్యవహరించిన సంధ్యారాణికి ఇప్పుడు మొదటిసారి మంత్రి పదవి దక్కింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నంద్యాల, మంగళగిరి, నెల్లూరు పట్టణం, సాలూరు నియోజకవర్గాల నుంచి వీరు శాసనసభకు ఎన్నికయ్యారు. వీరిలో సీనియర్ నేత ఫరూక్ మాత్రమే రెండు (అసెంబ్లీ, మండలి) సభల్లో సభ్యుడిగా వ్యవహరించిన అనుభవం ఉంది. కూటమి తరపున విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాసయాదవ్ గెలుపొందినా మంత్రివర్గంలో చోటు దక్కలేదు. మండలి నుంచి ఒక్కరికీ దక్కని అవకాశం కొత్త మంత్రివర్గంలో మండలి నుంచి ఒక్కరికీ స్థానం కల్పించలేదు. ఈ ఎన్నికల్లో 164 స్థానాల నుంచి కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులు గెలుపొందారు. దీంతో ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన వారి మధ్య మంత్రి పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది.

# రాష్ట్రంలో తిరిగే తిరుమల ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లకు కొత్త నంబర్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 13 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరిగే పలు రైలు నెంబర్లను సవరిస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. విశాఖపట్నం-తిరుపతి-కడప-విశాఖపట్నంల మధ్య తిరిగే తిరుమల ఎక్స్‌ప్రెస్‌ల కొత్త నెంబర్లు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం నుంచి కడప వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 18521, కాగా కడప నుంచి విశాఖపట్నం వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 18522. అలాగే హుబ్లీ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07337 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 56911, కాగా గుంతకల్లు నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07338 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 56912, అనంతపురం జిల్లా రాయదుర్గం మీదుగా హొస్పేట నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06243 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 56519, కాగా హొస్పేట నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06244 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 56520, ఈ రైలు తెలుగు రాష్ట్రాల ప్రజలు అధికంగా ఉండే తోరణగల్లు, బళ్లారి, రాయదుర్గం, చిత్రదుర్గం, కడూర్, అరసికెర, తుమకూరుల మీదుగా తిరుగుతుంది.

# నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గుంతకల్లు చిన్నారి క్రిస్టినా సియారా

## - జిల్లాకు గర్వకారణం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసుకున్న గుంతకల్లుకు చెందిన చిన్నారి క్రిస్టనా సియారాను అభినందిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, జూన్ 13 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చెందిన రైల్వే విద్యుత్ వవిభాగంలో పని చేస్తున్న సి.సుధాకర్-సింధు దంపతుల నాలుగు నెలల చిన్నారి క్రిస్టినా సియారా ప్లాష్‌కార్డులను (అల్ఫా బిట్స్, అనిమల్స్, ఫ్రూట్స్, బర్డ్స్ లాంటివి) గుర్తించడంలో అతిచిన్న వయస్సు కలదిగా నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసికొని రికార్డు సృష్టించింది. అనంతపురంజిల్లా కలెక్టరేట్లుఓని గురువారంజిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో చిన్నారి క్రిస్టినా సియారాతో కలిసి తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కలిశారు. చిన్నారిని వెరీ గుడ్ అంటూ జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నారిని సాధారణ అమ్మాయిలా పెంచానలి తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారిలో ఎంతో ప్రతిభ ఉందని, భవిష్యత్తులో కూడా చిన్నారికి ప్రోత్సహం అందించాలన్నారు. చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ.. 149 ప్లాష్ కార్డ్లను గుర్తించి నోబెల్ బుక్ ఆఫ్ రికార్డులో చిన్నారి క్రిస్టినా సియారా పేరు నమోదు చేసిందన్నారు. గతంలో కర్ణాటకకు చెందిన ఓ చిన్నారి 125 ప్లాష్ కార్డులను గుర్తించిందని, ఆ పాప రికార్డును ప్రస్తుతం ఈ చిన్నారి బ్రేక్ చేసిందని తెలిపారు. ఈ నెల 7వ తేదిన చిన్నారి 3 నెలల 15 రోజుల వయస్సులో వరల్డ్ రికార్డు నెలకొల్పిందని నోబెల్ బుక్ ఆఫ్‌వరల్డ్ రికార్డు నుంచి సర్టిఫికేషన్ రావడం జరిగిందన్నారు. తమ చిన్నారిని అభినందించడం పట్ల జిల్లా కలెక్టర్‌కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న గుంతకల్లు ఆర్డిఓ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబుకు సచివాలయం వద్ద ఘనస్వాగతం



**సచివాలయం, జూన్13.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేందుకు వెళ్తుండగా ఆయనకు ప్రజలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. గురువారం సాయంత్రం ఉండవల్లిలోని తన నివాసం నుంచి వెలగపూడి సచివాలయానికి బయల్దేరిన చంద్రబాబు సీడ్ యాక్సెస్ రోడ్‌లో దారి పొడువునా పూల చల్లి అఖండ స్వాగతం పలికారు. అమరావతికి మళ్ళీ మంచి రోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేసారు. క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు రాజధాని రైతులు భారీగా తరలివచ్చారు. దారి పొడువునా రైతులకు అభివాదం చేస్తూ సీఎం చంద్రబాబు ముందుకు సాగారు. మహిళలు ముఖ్యంగా అమరావతి నుంచి వచ్చిన వారు బాబు వాహనానికి ఎదురు వచ్చి హారతులు పట్టారు. దాదాపు సచివాలయానికి చేరుకునే వరకు చంద్రబాబు అఖండ స్వాగతం, జై నీరాజనాలు లభించాయి.

# పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ తొలగించాలి

## రాష్ట్ర గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్‌సంఘం



మీడియాతో మాట్లాడుతున్న రవీంద్రరాజు

**విజయవాడ, జూన్ 13, ప్రభాత'వార్త' :** పాస్‌పుస్తకాలపై జగన్ బొమ్మను వెంటనే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్ సంఘం డిమాండ్ చేసింది. గురువారం విజయవాడలో ఏపి గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్ సంఘం 13 జిల్లాల అధ్యక్ష కార్యదర్శుల రాష్ట్ర కమిటీ సభ్యులు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు పవన్‌కళ్యాణ్, కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి విజయంలో ప్రధాన పాత్ర వహించిన ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు రావాల్సి బకాయిలు, పిఆర్‌సి అమలు అంశాల్లో తీవ్ర నిరాశకు గురయ్యామన్నారు. 100 రోజుల్లో భూ రీసర్వే చేయాలన్నారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన భూకబ్జాల విషయంలో విఆర్‌వోలు సస్పెండయ్యారన్నారు. రెవెన్యూశాఖను ప్రక్షాళన చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపి గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొన్నారు.



# సిఎం చంద్రబాబును కలిసిన ఎస్ఆర్ఎం కులపతి

**మంగళగిరి,జూన్ 13,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉపకులపతి, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ టిఆర్ పారివేందర్, యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్‌లు బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్ళిన డాక్టర్ పారివేందర్ ముఖ్యమంత్రిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏపి ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని వేగవంతం చేస్తుందన్న ఆశా భావాన్ని కులపతి డాక్టర్ పారివేందర్ వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధమైన పాలన అందించాలని ఆయన కోరారు. అమరావతిలోని ఎస్ఆర్ఓం యూనివర్సిటిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ పేర్కొన్నారు.

రాష్ట్రాభివృద్ధితోపాటు అమరావతి పునరి ్నర్మాణ పనులు వేగవంతం చేయనున్నామనీ, ఎస్ఆర్ఎం వర్సిటీకి అన్ని విధాలా అవసరమైన సహాయ సహకారాలను తప్పక అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. సీఎంను కలసిన వారిలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన పలువురు అధికారులు కూడా ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే ఇంజినీరింగ్ ఉన్నతాధికారుల బదలీలు

## - గుంతకల్లు సీనియర్ డిఇఎస్ కోఆర్డినేటర్‌గా జీబియస్ శ్రీనివాస్..

**గుంతకల్లు రైల్వే, జూన్ 13 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న దక్షిణ మధ్య రైల్వే సివిల్ ఇంజినీరింగ్‌క్యాడర్ ఉన్నతాధికారులకు స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎన్ కోఆర్డినేటర్‌గా పని చేస్తున్న ఉన్నం అక్కిరెడ్డిని జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ ట్రాక్ విభాగం-1గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో జోనల్ ప్రధాన కేంద్రంలో ఇదే హోదాలో పని చేస్తున్న జీబియస్ శ్రీనివాస్‌ను గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎస్ కోఆర్డినేషన్‌గా బదిలీ చేశారు. జోనల్ కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (టిపి)గా పని చేస్తున్న జి.వామన మూర్తిని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డిఇఎన్(నార్త్)ను, గుంతకల్లులో సీనియర్ డిఇఎన్ (సెంట్రల్)గా పనిచేస్తున్న బి.సంజీవ్ కుమార్‌ను రైల్వే నిర్మాణాల విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్-1గాను, జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఈ.మల్లిఖార్జునను సికింద్రాబాద్ డివిజన్‌లో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (జిఎస్)గాను, నాందెడ్ డివిజన్‌లో సీనియర్ డిఇఎన్ (పశ్చిమ)గా పని చేస్తున్న కె.శ్రీనివాస్‌ను గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎన్ (సెంట్రల్)గా నియమించారు. రైల్వే నిర్మాణాల విభాగంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్-1గా పని చేస్తున్న కె.లక్ష్మిరెడ్డిని జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (టియం)గాను, సికింద్రాబాద్ డివిజనల్‌లో సీనియర్ డిఇఎన్(నార్త్)గా పనిచేస్తున్న కౌశల్ పాండేను డిప్యూటీ చీఫ్ ఇంజినీర్(ఆర్ఎస్‌పి)గా, నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డిఇఎన్(ఎస్‌ఈ)గా పనిచేస్తున్న రితేష్‌కుమార్‌ను జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్(టిపి)గా, జోనల్ ప్రధాన కేంద్రంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(టియం)గా

పని చేస్తున్న సుజీత్ కుమార్‌ను నాందేడ్ డివిజనల్ సీనియర్ డిఇఎన్(పశ్చిమ)గా సర్దుబాటు చేశారు. గుంతకల్లు డివిజన్‌లో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్(జిఎస్)గా పని చేస్తున్న యస్.రమేష్‌బాబును రైల్వే విద్యుదీకరణ విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా బదిలీ చేశారు. గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎన్(నార్త్)గా పని చేస్తున్న ఎంఎన్‌కిష్టప్పను, రమేష్‌బాబు స్థానంలో నియమించారు. జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాక్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న ఎల్.నరేందర్‌రెడ్డిని జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (ట్రాక్ విభాగం-2)గా పదోన్నతి కల్పించి సర్దుబాటు చేశారు.

# మంత్రుల కేటాయింపుల్లో జనసేన బిసి ప్రతినిధులకు అన్యాయం

## రాష్ట్ర ఫిషర్‌మెన్ జెఎసి చైర్మన్ సైకం రాజశేఖర్



**విజయవాడ, జూన్ 13, ప్రభాత'వార్త' :** నూతనంగా ఏర్పడిన టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీకి చెందిన బిసిలకు ముఖ్యంగా మత ్స్యకారులకు అన్యాయం జరిగిందని ఏపి ఫిషర్‌మెన్ జెఎసి చైర్మన్ సైకం రాజశేఖర్ అన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రివర్గ కూర్పులో బిసిల్లో అత్యధిక జనాభా కలిగిన మత ్స్యకారులకు జనసేన పార్టీ నుండి సామాజిక న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో రాజ్యసభ, ఎమ్మెల్సీ, జిల్లాపరిషత్ చైర్మన్ వంటి పలురకాల నామినేటెడ్ పోస్టుల్లో కూడా కేటాయింపుల్లో మత్స్యకారులకు న్యాయం చేయాలని కోరుతున్నామయన్నారు.

# ఆంధ్రాలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుపట్ల హర్షాతిరేకం



టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్‌కు నోట్ పుస్తకాలు అందిస్తున్న మెప్మా సిబ్బంది

**జగ్గయ్యపేట, జూన్ 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను స్వీకరించిన నారా చంద్రబాబునాయుడు తాను ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని రద్దుచేస్తూ గురువారం రెండో ఫైల్ సంతకం చేసినందుకు హర్షాతికేకలు వ్యక్తం అవుతున్నాయి. ఈమేరకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని దస్తావేజు లేఖరులు కృతజ్ఞతలు తెలుపుతూ టిడిపి జాతీయ కోశాధికారి, స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను ప్రత్యేకంగా కలుసుకుని సత్కరించారు. అలాగే మెప్మా సిబ్బంది టిఎంసిలు, సిఓలు, ఆర్‌పిలు ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్‌ను గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందిస్తూ బాలల కోసం నోట్ పుస్తకాలను కానుకగా అందజేశారు. పెనుగంచిప్రోలు శ్రీగోపయ్య సమేత లక్ష్మీ ్మతిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన అర్చకులు రాజగోపాల్ వద్దకు విచ్చేసి వేద ఆశీర్వాదం అందించి అమ్మవారి ప్రసాదాలు సమర్పించారు. స్వాత్రిక ఎన్నికల్లో భారీ విజయం సాధించిన శ్రీరాం రాజగోపాల్‌ను అభినందిస్తూ పెద్దవరం క్రక్స్ బయోటెక్ కంపెనీ ఎండి రవిచంద్ర, వాసిరెడ్డి ప్రసాద్, విఆర్ఓల సంఘ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో దస్తావేజు లేఖరులు చిల్లకంటి పూర్ణచంద్రరావు, చామర్తి శ్రీనివాసరావు, గడివేముల రాము, కిరణ్, ఉమా, నజీర్, కిషోర్, అనంత్, నరేష్, చందు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 18న ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

**తిరుమల, జూన్13 ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు.. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజు వారీగా, వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో 90రోజుల ముందే విడుదల చేస్తోంది. రానున్న సెప్టెంబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 18వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి టిక్కెట్లు విడుదల చేస్తోంది. భక్తులు "తిరుపతిబాలాజీ. ఎపి.జివోవి, ఇన్" వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 18వతేదీ ఉదయం 10గంటల నుంచి 20వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి.

ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 20వతేదీ మధ్యాహ్నం 12గంటల తరువాత వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు. అంగప్రదక్షణ, సీనియర్‌సిటిజన్లు, దివ్యాంగులు దర్శన కోటాను నిర్ణత తేదీల్లోనే విడుదల చేస్తుంది.

# దుర్గమ్మ సేవలో రాష్ట్ర మంత్రులు



మంత్రి వంగలపూడి అనితకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 13, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో నూతనంగా కొలువుతీరిన ప్రభుత్వంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి లు , విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లు దుర్గమ్మను గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, శ్రీ అమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:**

దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి గురువారం గుంటూరుకు చెందిన బొమ్మారెడ్డి శివమ్మ రు.1లక్ష విరాళాన్ని ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- శ్రీదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు:**

దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వరస్వామివారి ఆలయంలోవున్న శ్రీ దక్షిణామూర్తి

సా ్వమివారికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.

ఈ సందర ్భంగా ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# గురువుకు విశేషాభిషేకాలు దక్షిణామూర్తి దర్శనంతో పునీతం

**శ్రీకాళహస్తి జూన్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సేవల్లో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంతో పునీతులయ్యామని భావించారు. గురువారం దక్షిణామూర్తి అభిషేకానికి ఆదరణ పెరుగుతుంది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు నుంచి వచ్చే భక్తులు కూడా విశేషంగా వస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

# తూర్పుపూండ్లలో టిడిపి, వైఎస్సార్సీ వర్గీయుల మధ్య ఘర్షణ

## - ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

**సైదాపురం,(నెల్లూరు) జూన్ 13, ప్రభాతవార్త** సైదాపురం మండల పరిధిలోని తూర్పుపూండ్ల గ్రామంలో బుధవారం రాత్రి టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న క్రమంలో ఆ గ్రామంలోని వైసీపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య వివాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. దీంతో ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకోవడంతో ఇరు పార్టీలకు సంబంధించిన కొంత మంది వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఆ గ్రామంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నారు. ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ దాడి ఘటనలో కొంత మంది వైసీపీకి చెందిన నాయకులు టీడీపీ వాళ్ళు ఏర్పాటు చేసిన డీజే స్పీకర్లను, ట్రాక్టర్లను పెట్రోల్ పోసి తగలబెట్టడంతో ఘటనా స్థలాన్ని ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తూర్పుపూండ్ల గ్రామంలోని టీడీపీ నాయకులు బుధవారం రాత్రి విజయోత్సవ సంబరాలు చేయడం జరిగిందని, ఈ క్రమంలో బస్టాండ్ సెంటర్ వద్దకు రాగానే ఏర్పాటు చేసిన డీజే వాహనం రోడ్డుకు అడ్డంగా ఉందని, ఆ వాహనాన్ని పక్కకు తీయాలని వైసీపీ నాయకులు అభ్యంతరం తెలపడంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకోవడం జరిగిందని, దీంతో టీడీపీకి సంబంధించిన ముగ్గురికి, వైసీపీకి సంబంధించిన ఐదు మంది వ్యక్తులకు గాయాలు అయ్యాయని, అందులో ఒకరికి తలపై తీవ్ర గాయాలు అవడంతో పరిస్థితి విషమంగా ఉందని డీఎస్పీ కోటారెడ్డి తెలిపారు. అంతే కాకుండా ఆ ప్రాంతం నుండి వెళ్తున్న డీజే వాహనాన్ని వెంబడించి కొంత మంది పెట్రోల్ పోసి తగలబెట్టారని ఆయన అన్నారు. దీంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ కోటారెడ్డి తెలిపారు.

వార్త

పుస్తకాలు చదవాలనే అభిలాష ఉన్నవారు ఎక్కడ ఉన్నా సుఖంగా ఉంటారు.

-ఆస్కార్‌వైల్డ్

# కువైట్‌లో విషాదం

పుట్టిపెరిగిన ఊరు, కని,పెంచిన వారిని భార్యాబిడ్డలను, బంధుమిత్రులను వదిలి కడుపు చేతపట్టుకొని జీవనోపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లినవారు అగ్నిప్రమాదానికి గురై కాన రాని లోకాలకు వెళ్లిపోయారనే వార్త మనసులను కది లించేస్తున్నది. ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా యభై మందికిపైగా ఇలా పరలోకానికి పయనం కట్టారు. మరో ముప్ఫై మందివరకు క్షతగాత్రులయ్యారు. అందులో అర డజన్ మందికిపైగా పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలే వెల్లడిస్తున్నాయి. మృతిచెందిన వారిలో నలభైరెండు మంది భారతీయులేనని స్పష్టమవుతున్నది. బుధవారం తెల్లవారుజామున కువైట్‌లో భారతీయ కార్మి కులు నివాసంఉండే అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమా దంలో ఆహుతైపోయారు. వారిలో కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన వారు ఇరవైఒక్కమంది కేరళవాసులేనని చెబుతు న్నారు. ఈజిప్ట్, నేపాల్, పాకిస్థాన్ ఫిలిప్పీన్స్ జాతీయు లున్నట్లు తెలుస్తున్నది. కార్మికులంతా గాఢనిద్రలోఉండగా వంటగదిలో చెలరేగిన మంటలు క్షణాల్లో భవనం అంతా వ్యాపించడంతో ప్రాణనష్టం జరిగింది. కువైట్‌లోనిమంగఫ్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌బిటిసి గ్రూపు భవనంలో ఈ దారుణ సంఘటన చోటుచేసుకున్నది. ఈ కార్మికు లకు వసతి కల్పించేందుకు ఆ కంపెనీ కువైట్‌లోని వేర్వే రు ప్రాంతాల్లో భవనాలు నిర్మించింది. మంగఫ్ నగరం లోని ఆరు అంతస్తుల భవనంలో 196 మంది మళయా ళీలు, తమిళులు, మరికొందరు ఇతరులు నివసిస్తున్నారు. దీన్ని మళయాళీల క్యాంపుగా కువైట్‌లో ఉండే భారతీయు లు పిలుస్తుంటారు.బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల నలభై నిమిషాల సమయంలో ఈకార్మికులు నివ సించే భవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న వంట గదిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. అయితే వంటగదిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు ఒక్కసారిగా పై అంతస్తులకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలా నికి చేరి మంటలు ఆర్పేందుకు శతవిధాలుగా ప్రయత్నం చేశారు. సుమారు ఆరుగంటలకు మంటలు అదుపులోకి వచ్చినా జరగాల్సి న ఘోరం జరిగిపోయింది. సంఘటనా స్థలంలోనే ముప్పైఐదుకుపైగా మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలు ప్రకటించాయి. అయితే అగ్నిప్రమాదం నుంచి తప్పించుకునేందుకు కొందరుపై నుండి కిందికి దూకడం వల్ల మృతిచెందితే మరికొందరు ఒక్కసారిగా మంటలు వ్యాపించడం, దట్టమైన పొగ చుట్టుముట్టడంతో శ్వాసపీల్చుకోలేక మృతిచెందినట్లు ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. క్షతగాత్రులను సమీప ఆస్ప త్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వైద్యవర్గాలు పేర్కొ న్నాయి. మరణించినవారిని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. సహాయక చర్యల సందర్భంగా అగ్నిమాపక దళ సభ్యులు కొందరు గాయపడ్డారు. కువైట్ హోంశాఖా మంత్రి షేక్ ఫహీద్ ఆల్ యుసుఫ్ ఆల్ సభ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. భవన యజమానితోపాటు ఈ సంఘటనకు కారణమైనవారిని అరెస్టు చేయాలని ఆదేశా లు ఇచ్చారు.ఇక గాయపడిన వారిని,వారు చికిత్స పొందు తున్న ఆస్పత్రులను కువైట్‌లోని భారత రాయబారి ఆదర్శ్‌స్వైక సందర్శించి బాధితులను పరామర్శించారు. ఆస్పత్రిలో ఉన్నవారి పరిస్థితి నిలకడగా ఉందని ప్రక టించారు. అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం ఈ సంఘటనకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు.ప్రధాని ఆదేశాలతో విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్‌సింగ్ కువైట్‌కు బయలుదేరారు. మరొకపక్క ఈ అగ్నిప్రమాదం పై దర్యాప్తుకు కువైట్‌పాలకులకు షేక్‌మేషాల్ ఆల్‌అహ్మద్ ఆల్ జబేర్ ఆల్ సభ ఆదేశాలు ఇచ్చారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరా రు. ఇప్పటికే సంఘటనకు బాధ్యులు చేస్తూ పలువురు మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేశారు. ఎవరు ఎన్ని చర్యలు తీసుకున్నా, ఎన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు.ఆ కుటుంబ సభ్యుల శోకా న్ని తీర్చలేం. ఎక్కడో కానరాని దేశాలకు వెళ్లి ఆకస్మికం గా ఇలాంటి ప్రమాదాల్లో తనువు చాలిస్తే ఆ కుటుంబాలు పడుతున్న వేదన మాటల్లో వర్ణించలేం. కొందరికి కనీసం కడసారి చూపులకు కూడా నోచుకోలేని పరిస్థితులు ఎదు రవుతాయి. ఇవేకాదు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నవారి సంఖ్య కూడా తక్కువేమీ కాదు.అమెరికా లాంటి దేశాల్లో భద్రత కూడా కరవైంది. ఎందుకు ఎప్పుడు ఎవరి మీద కాల్పులు జరుపుతారో ఊహించని పరిస్థితులు దాపురిం చాయి. ఈ కాల్పుల్లో బలైపోతున్నవారిలో అధికశాతం భారతీయులే ఉన్నారు. ఇటీవల కాలంలో మరింతగా పెరిగిపోయింది.జీవనోపాధికి విదేశాలకు వెళ్తున్న యువతీ యువకులకు భద్రత ప్రశ్నార్థకంగా మారుతున్నా ఇక్కడ జీవనోపాధి లేకపోవడంతో ఏదోరకంగా ఆ దేశాలకు చేరు కొని అక్కడే ఏదోరకంగా జీవనం సాగించేందుకు ప్రయ త్నం చేసుకుంటున్నారు. ఈ జీవన పోరాటంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇక దళారుల చేతిలో మోసపోయి అక్కడ బందీలుగా మారి వెట్టిచాకిరి లో మగ్గిపోతున్నవారెందరో ఉన్నారు.విదేశీబాట పడు తున్నవారిలో అగ్రస్థానంలో భారతదేశం నుంచి వెళ్తున్న వారే ఉన్నారు. వీటన్నింటికి మూలం నిరుద్యోగమే. ఆ కోణంలో ఆలోచించగలిగితే ఏదో ఒక జీవనోపాధి చూపిం చగలిగితే ఈ విదేశీబాట కొంతమేరకైనాతగ్గుతుంది.అలాగే విదేశాలకు వెళ్లేవారి భద్రత విషయంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు. ఎమర్సన్

విషయాలను అన్ని కోణాల నుంచి చూసి తెలుసుకోగల సామర్థ్యాన్ని మేల్కొల్పడానికి ఉపయోగపడేదే విద్య.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### నీట్ పరీక్షలో గందరగోళం

**వైద్యకోర్సుల్లో** ప్రవేశార్హతకు నిర్వహించే నీట్ పరీక్ష గతం లో ఎన్నడూ లేనివిధంగా అప్రతిష్టపాలవడం బాధాకరం. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్ష నిర్వహణ లో కనీస జాగ్రత్తలు తీసుకున్నారా? ఎంతో చిత్తశుద్ధితో నిజాయితీగా నిర్వహించాల్సిన పరీక్షల్లో పారదర్శకతేదీ? అంటూ అంతటా చర్చ సాగుతోంది.పరీక్షను రద్దు చేయా లంటూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు. ప్రశ్నాపత్రం లీకైందంటూ కొన్ని ఫొటోలతో పరీక్ష జరిగి మే 5నే సోషల్ మీడియా హోరెత్తింది. ఫలితాలు విడు దల చేయొద్దని, నీట్ మళ్లీ నిర్వహించాలనే డిమాండ్లు నాటి నుంచే ప్రారంభమయ్యాయి. దానితోపాటు ప్రశ్నా పత్రం లీక్ చేస్తామని బలవంతపు వసూళ్లకు పాల్పడిన వారిని అరెస్ట్ చేసిన ఘటనలు కూడా జరిగాయి. 2019, 2020లోఒక్కొక్కరు2021లో ముగ్గురు టాపర్లుగా నిలిస్తే ఈ యేడాది 67మంది టాపర్లుగా ఎలా ఎంపికయ్యారు? ఒకే పరీక్షా కేంద్రంలో ఒకే హాల్‌టిక్కెట్ సిరీస్ ఉన్న 8 మంది ఎలాటాపర్లయ్యారు అన్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో నేష నల్ టెస్టింగ్ ఏజెన్సీ విఫలమయింది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలి

**కేంద్రంలోనూ,** రాష్ట్రంలోనూ ఇటీవలకాలంలో నూతన ప్రభుత్వాలు ఏర్పడినాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభించిన సంక్షేమ పథకాలు కొన్ని అమలు జరగడం లేదు. వాటిస్థానంలో కొత్తసంక్షేమ పథకాలను ప్రారంభించా లి.పేదఎస్సీ,ఎస్టీ, బిసి మైనారిటీ మహిళలు వికలాంగులకు ఆయా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వాలు నూతన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలి. వాటి కోసం కేంద్ర,రాష్ట్రబడ్జెట్లో నిధులుకేటాయించాలి.నిరుద్యోగ నిర్మూ లన, పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### అధికంగా బస్సులు నడపాలి

**విజయవాడ** నుంచి రాయాచూర్‌కు అధికంగా బస్సులు నడపాలి. ప్రస్తుతం తక్కువ సంఖ్యలో బస్సులున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్‌లో విజయవాడ ప్రాం తం వారుస్థిరపడిఉన్నారు. ఆర్టీసి వారు ఈప్రాంతం ప్రాధాన్యతను గుర్తించి అధికంగా బస్సులు నడపడాలి.

-స్నేహిత, శాంతినగర్

### చర్యలు తీసుకోవాలి

**వాయుకాలుష్యానికి,** ఆత్మహత్యలకు మధ్య సంబంధం ఉన్న ట్లు అమెరికా పరిశోధకులు చైనాలో చేపట్టిన అధ్యయనం సూచిస్తుంది.చైనాప్రభుత్వ వాయుకాలుష్య నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడటం వల్లే బలవన్మరణాలు తగ్గు ముఖం పట్టాయని పరిశోధకులు విశ్లేషించారు. కాలుష్యకార కాలు నాడీ మండలాన్ని దెబ్బతీసి ఆత్మహత్యలకు పురిగొల్పు తున్నట్లు వారు గుర్తించారు.ఇకనైనా ప్రభుత్వాలు మేల్కోవాలి. కాలుష్య నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### దేవాలయాలను అభివృద్ధి చేయాలి

**తెలంగాణ** నుండి మరిన్ని దేవాలయాలను ప్రసాద్ పథకంలో చేర్చాల్సి న అవసరం ఉంది.ఇప్పటికే చేర్చిన జోగులాంబ గద్వా ల్‌తోపాటు జైనం విలసిల్లిన కొలనుపాక, బడ్డగేశ్వరుడి సన్నిధి లో ఉన్న వేములవాడా కొండగట్టు లాంటి ప్రాంతాలను ప్రసాద్ పథకంలో చేర్చాల్సి న అవసరం ఉంది. అంత మాత్రమే కాదు విష్ణుకుందినుల సాంస్కృతిక ప్రాంతంగా వెలసిన బావపురి, తెలంగాణకే ప్రతీకగానిలిచిన భద్రకాళి అమ్మవారు ఇలా మరిన్ని ప్రాంతాలను చేర్చడం ద్వారా మరింత అభివృద్ధి జరిగి చిరు వ్యాపారులు అసంఘటిత రంగ వ్యాపారులు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఎలాగైతే ప్రాజెక్టు కాశీని చేపట్టారో అదే మాదిరిగా అసొంలోని బడ్డదువ దేవాలయం అలాగే అంబా బాచి జాతరను మేడారం జాతరలాగా అభివృద్ధి చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### కారుణ్య నియామకాలు కల్పించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలోని 164 మోడల్ స్కూల్స్‌లో 2650 డైరెక్ట్ రిక్రూట్మెంట్, రెగ్యులర్‌సిబ్బంది (ప్రిన్సిపల్స్, పోస్టు గ్రాడ్యుయేటే టీచర్స్, టీచర్స్ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ రెగ్యులర్ విధానంలో 2013 నుండి ఆరో తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు బోధన చేస్తున్నారు. గత 11 యేళ్లుగా అమలుకు నోచుకోని ఎపిజిఎల్ఐ, జిఐఎస్, హెల్త్‌స్కీం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలు, సర్వీస్ నిబంధనలు, కారుణ్య నియామ కాలు అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆకాంక్షిస్తున్నాం. కారుణ్య నియామకాలు అమలు చేసి కుటుంబా లను ఆదుకోవాలి.మోడల్ స్కూల్స్‌లో నెలకొన్న దీర్ఘకాలిక ఆర్థికేతర పెండింగ్ అంశాలను పరిష్కరించాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పొగాకు నిషేధంతోనే సత్ఫలితాలు

**దాదాపు 2.6 కోట్ల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు పొగాకు ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. మొత్తం 4.57 కోట్ల మంది ప్రజలు పొగాకుపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే పొగాకు ఉత్పత్తులపై పూర్తిస్థాయి నిషేధం విధించే ముందు పొగాకుపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధిమార్గాలు చూపెట్టాలి. ఆ తర్వాత నియంత్రణ చర్యలుమానుకొని పూర్తిస్థాయి నిషేధంవిధించేలా అడుగులు వేయాలి. అవసరమైతే పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయాలి. అప్పుడే పొగాకుఉత్పత్తుల ద్వారా కలిగే దుష్పరిణామాల నుంచి దేశాన్ని, ప్రజలను కాపాడుకోగలుగుతాం.**

ఫిరోజ్ ఖాన్

ఆరోగ్యానికి హానికరంగా మారిన గుట్కాపై నిషేధాన్ని మరో యేడాది పాటు పొడిగిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు గుట్కా తయారీ, క్రయవిక్రయాలను నిషేధిస్తూ ఫుడ్ సేఫ్టీ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. గుట్కా, పాన్‌మాసాలాల్లో ఆరో గ్యానికి హాని కలిగించే పొగాకు, నికోటిన్ ఉండడం మూ లంగానే వాటిని నిషేధించినట్లు పేర్కొంది. 2025 మే 24 వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని, గుట్కాను తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేసింది. అయి తే తెలంగాణతోపాటు మరికొన్ని రాష్ట్రాలు గుట్కా విక్రయా లపై ఇలాంటి నిర్ణయమే తీసుకున్నా ఇప్పటికీ క్రయవిక్ర యాలు జరుగుతూనే ఉన్నాయి. నిబంధనలు సరిగా అమ లు చేయలేకపోవడం, కోర్టు కేసుల కారణంగా అడ్డంకులు వస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా గుట్కా, పొగాకు విక్రయాలను నిషేధిస్తూ పార్లమెంటులో చట్టం చేస్తేనే సత్ఫలితాలు వచ్చే అవకాశముంది. ఆహార భద్రత ప్రమాణాల చట్టం2011 ప్రకారం పొగాకు ఉత్పత్తు లపై 2012 నుంచి పలు రాష్ట్రాలు వాటిని నిషేధించడం మొదలు పెట్టాయి.ఉమ్మడిరాష్ట్రంలో ఎపి ప్రభుత్వం 2013 జనవరి 9న గుట్కా ఉత్పత్తులను నిషేధించింది. యేటా నిషేధం కొనసాగించేలా గెజిట్ జారీచేసింది.అయితే గుట్కా ను మాత్రమే నిషేధించడంతో పొగాకుతో తయారయ్యే పాన్ మసాలా ఉత్పత్తులు మార్కెట్‌లో బాగా పెరిగాయి. దీంతో 2014 జనవరి 9న సమగ్రంగా ఆదేశాలు ఇచ్చింది. నికోటి న్, పొగాకు ఆనవాళ్లు ఉండి నోటి ద్వారా తీసుకునే అన్ని ఉత్పత్తులపైనా నిషేధం విధించింది. చాప్ టొబాకో, ప్యూర్ టొబాకో, ఖైనీ, ఖారా, పొగాకు ముక్కలు,పొగాకు ఆనవాళ్లు ఉండేవన్నీ నిషేధిత జాబితాలో ఉంటాయని వివరణ ఇచ్చిం ది. తెలంగాణ ఏర్పాటైన తర్వాతకూడా ఇవే ఆదేశాలు అమ లవుతున్నాయి.గుట్కా,పాన్ మసాలాలపై నిషేధాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో 160 పిటిషన్లు దాఖలు కాగా, 2021నవంబర్‌లో వీటన్నింటిని న్యాయస్థానం కొట్టివేసింది. గుట్కా నిషేధాన్ని సమర్థించింది.అయితే ఆ తర్వాత వ్యాపా రులు సుప్రీంకోర్టును ఆశ్రయించి నిషేధంపై స్టే తెచ్చుకు న్నారు. తమిళనాడులోనూ 2018లో గుట్కాపై నిషేధం విధించగా, దీన్ని మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్‌లోనూ దాదాపు ఇలాగే జరిగింది. అయితే తమి ళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా 2023 ఏప్రిల్‌లో హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. దీంతో నిషేధం కొనసాగినట్లయింది. పొగాకు ఉత్పత్తుల వినియో గంపై 2014లో భారత్ చట్టం చేసింది. దీని తరువాత




సిగరెట్ పెట్టెపై 'పొగతాగడం ఆరోగ్యానికి హానికరం' అనే పదాలు రాయాలని సూచించింది. ఈ నిర్ణయంపై సిగరెట్ తయారీదారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2016లో సుప్రీంకోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. అంతేకా కుండా పొగతాగే అలవాటును మాన్పించడాన్ని అనేక రకా లైన ఆంక్షలను అమల్లోకి తెచ్చారు.గుట్కాను నిషేధించడం, బహిరంగ ప్రదేశాలలో సిగరెట్లు తాగనివ్వకపోవడం, పొగా కు ఉత్పత్తుల ప్రచారాలపై నిషేధం, పద్దెనిమిదేళ్లలోపు పిల్ల లకు పొగాకు ఉత్పత్తులను విక్రయించకుండా ఉండడం, పాఠశాలలు, కళాశాలల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిషేధించారు. సిగరెట్ ప్యాకెట్లు, గోడలు, బిల్‌బోర్డులు, హోర్డింగులు, సినిమా థియేటర్లలో ఇంకా అనేకమార్గాల్లో పొగాకు తాగడం హానికరమంటూ విస్తృతం గా ప్రచారం చేశారు. పన్నులు కూడా భారీగా పెంచారు. అయితే వాటితో అనుకున్నంత సత్ఫలితాలు కనిపించలేదు. ఎంతగా ప్రచారం చేసినా, సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీల రూపంలోపొగాకు వాడకం యేటేటా పెరుగుతోందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. పొగాకు, నికోటిన్ ఉత్పత్తుల వినియోగంతో అధిక శాతం మంది నోటి కేన్సర్ బారినపడుతున్నారు. గ్లోబల్ అడల్ట్‌టుబాకో సర్వే ప్రకారం సిగరెట్లు, బీడీల కంటే ఎక్కువగా పొగరహిత పొగాకుకే ప్రజలు ఆకర్షితులవుతున్నారని తేలింది.దాదాపు 26 శాతం మంది పెద్దలు పొగలేని పొగాకును ఉపయోగిస్తున్నారని స్మోక్‌లెస్ పొగాకు వాడకం మహిళల్లో 18.4శాతం ఎక్కు వగా ఉందని నిర్ధారించారు. 12 శాతం మంది పురుషులు, 27 శాతం మంది మహిళలు పదిహేనేళ్ల నిండకముందే పొగలేని పొగాకును ఉపయోగించడం ప్రారంభిస్తున్నట్లు గురించారు.పొగాకు సంబంధిత అలవాట్లుకారణంగా యేటా ప్రపంచవ్యాప్తంగా 80లక్షల మందిచనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక చెబుతోంది. పొగాకు ఉత్పత్తులను నేరుగా వాడేవారు 70లక్షలమంది చనిపోతుంటే 10 నుంచి 13లక్షల మంది పాసివ్ స్మోకింగ్ కారణంగా మృత్యువాతప డుతున్నారు.వీరిలో మహిళలే అధికం.పొగాకు ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వ పన్ను రాబడిలో రూ.50వేల కోట్లకుపైగా జమ అవుతున్నాయి. దీని ద్వారా వార్షిక విదేశీ మారకపు ఆదాయం 2022-23లో రూ.9000 కోట్లుగా ఉన్నది. ఇండియాలో 4.64లక్షల హెక్టార్లలో పొగాకు సాగవుతున్న ది. దాదాపు 80కోట్ల కిలోల వార్షికఉత్పత్తితో దేశం ప్రపం చంలోనే రెండో అతిపెద్ద పొగాకు ఉత్పత్తిదారుగా ఉన్నది. ముఖ్యంగా పొగాకును ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, బీహార్,తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ఎక్కువగా పండిస్తున్నారు. దాదాపు 2.6 కోట్ల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు పొగాకు ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. మొత్తం 4.57 కోట్ల మంది ప్రజలు పొగాకుపై ఆధారపడి జీవిస్తున్నారు.అయితే పొగాకు ఉత్పత్తులపై పూర్తిస్థాయి నిషేధం విధించేముందు పొగాకుపై ఆధారపడి జీవిస్తున్న రైతులు,చిరువ్యాపారులకు ప్రత్యామ్నా య ఉపాధిమార్గాలు చూపెట్టాలి. ఆ తర్వాత నియంత్రణ చర్యలుమానుకొని పూర్తిస్థాయి నిషేధంవిధించేలా అడుగులు వేయాలి. అవసరమైతే పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయా లి. అప్పుడే పొగాకుఉత్పత్తుల ద్వారా కలిగే దుష్పరిణామా ల నుంచి దేశాన్ని, ప్రజలను కాపాడుకోగలుగుతాం. ●

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

రామ కిష్టయ్య సంగనభట్ల

అన్నిదానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టుమిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ,బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్‌లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినో త్సవాన్ని ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపుకుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం అవశ్యకతను తెలియచేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరిచే విధానాలను మెరుగు పరుచుకునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభమయిం ది. రక్తదానం చేయాలంటే చాలా మంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమఆరోగ్యానికి ప్రమాదమని భయపడుతుం టారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికిపోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతుంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉం టారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్యశాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించారు. తన పరిశోధనల్లో నాలుగు రక్తవర్గాలను కొను గొన్నారు. అవి ఎ,బి,ఎబి, ఓ అనే వర్గాలుగా విభజించారు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజి టివ్‌గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయ డానికి వీలులేదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించాలనుకుంటే పరీక్ష నాళి కలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపో తుంది. ఈమూడింటిలో ఎక్కువ మందం ఉన్నపొర, ఎండు గడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని ప్లాస్మా అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లడి పొర తెల్లరక్తకణాలు. అట్టడుగు దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం నాలుగు వేల విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మా త్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవుతుం టాయి. అయితే దాతలు ఎవరైనా రక్తాన్ని దానం చేసి, మరొ కరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరం




లో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కి స్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చేవిధానమే రక్త దానం.ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని 'గ్రహీత' అని, ఇచ్చే వ్యక్తిని 'దాత' అని అంటారు. ఓ గ్రూప్ రక్తం కలిగిన వారిని 'విశ్వదాత' అని ఎబిగ్రూపుల రక్తం కలిగినవారిని 'విశ్వ గ్రహీత' అని అంటారు. రక్తం రంగుచూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంతమంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగపడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయవ చ్చంటే ఎబి గ్రూప్ వారు ఎబి గ్రూప్‌కి, ఎ గ్రూప్ వారు ఎబి గ్రూపుల వారికి, బి గ్రూప్ వారు బి, ఎబి గ్రూపుల వారికి, ఓ గ్రూప్ ఎ,బి, ఎబి, ఓ గ్రూపుల వారందరికి దానం చేయ వచ్చు. అదేవిధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చంటే ఎబి గ్రూప్ ఉన్నవారు అన్ని గ్రూపుల నుంచి, బిగ్రూప్ వారు బి,ఓ గ్రూపుల వారి నుంచి, ఎ గ్రూపు వారు ఎ,ఓ గ్రూపుల వారి నుంచి, ఓ గ్రూపు వారు ఓ గ్రూపు నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసులోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానంచేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి మూడు, నాలుగు నెలలకు ఒకసారి రక్తాన్నిదానం చేయవచ్చు.18యేళ్లు నిండినవారు జీవితకాలంలో 168సార్లు రక్తదానం చేయవచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35నుంచి 45రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడురూపాల్లో విభజిస్తారు. రెడ్‌సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్‌అనే ఈమూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు.రక్తం అవసరమైనవారికే కాదు, దానిని దానం చేసేదాతలకూ ఆరోగ్యానికి మేలుకలుగుతుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడంవల్ల శరీరం లో ఉత్పత్తయ్యే ఇనుముశాతం పూర్తినియంత్రణలో ఉండడమే దీనికి కారణం.రక్తదానం కేన్సర్ బారినపడే అవకాశాల్ని దాదా పుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబం ధించిన అనేకరకాలైన రక్తపరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసు కునే అవకాశం దొరుకుతుంది.రక్తదానం చేయడంవల్ల శరీరం లోని కేలరీలు ఖర్చుఅవుతాయి.దీంతో బరువు పెరిగే ప్రమా దంనుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. ఆరోగ్యవంతుడైన దాత ప్రతీ56రోజులకు ఒకసారి ఎర్రరక్తకణా లను డొనేట్ చేయవచ్చు.దాత కనీసం ఏడురోజుల విరామం తో సంవత్సరానికి 24సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. ●

# కాలం చెల్లిన విధానాలతో మావోలు



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దండకారణ్యంలో మావోయిస్టులకు మరోగట్టి ఎదురుదెబ్బ తగిలిం ది.తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్ పూర్ -దంతెవాడ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో శనివారం భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోగా ఆరుగురు సాయుధ మావోలు మరణించారని బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్ మీడియాకు వివరించారు. ఈ ఘటన లో పెద్దఎత్తున ఆయుధాలు, మందు గుండు సామాగ్రి, తూటాలు, ఇతర సామాగ్రితోపాటు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ప్రకటించారు. 18వ లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై నప్పటి నుండి దండకారణ్యంలో భద్రతాబలగాల చేతిలో మావోలు వరుసగా మరణిస్తూ ఉన్నారు. తాజాగా ఎన్నికల ప్రక్రియ ముగిసి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైంది. హ్యాట్రిక్ ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేయడానికి కొన్ని గంటల ముందు జూన్ 8న దండకారణ్యంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై ముగిసే సమయానికి నూటపాతిక మంది మావోలు మరణించడం గమనార్హం. అంతేగాకఎన్నో ఆధునిక ఆయుధాలను, మందుగుండును మావోలు కోల్పో యారు. ఇది మావోయిస్టులకు ఊహించని శరాఘాతం. అంతేగాక సహచరులను కోల్పోయిన అయోమయ స్థితిలో కొందరు మావోలు పోలీసులకు లొంగిపోయారు. మరెందరో అరెస్టు అయ్యారు. మరోవైపు దండకారణ్యంలోని మావోల ప్రాబల్యం గల ప్రాంతాల్లో ప్రజలు, ఆదివాసీలు పెద్దఎత్తున పోలింగ్‌లో పాల్గొని పార్లమెంట్‌కు తమ ప్రతినిధిని ఎన్నుకో వడం, గత రెండు దశాబ్దాల కాలంలో ఎన్నికల్లో పాల్గొనని వారు, మావోల ఎన్నికల బహిష్కరణ పిలుపునకు తలొగ్గి పోలింగ్‌కు దూరంగా ఉన్న ఆదివాసీలు సైతం ఈసారి ఉత్సాహంగా ఓట్లు వేసిన సమాచారాన్ని మీడియా ప్రపం చానికి చూపింది.కేవలం దండకారణ్యంలోనే కాదు జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లోని ఒకప్పటి 'రెడ్ కారిడార్'లోని ఆదివాసీ ప్రాంతాల్లోనూ తొలిసారిగా ఓటువేసిన వారు ఎందరో ఉన్నారని పత్రికలు అనేక ఫొటోలు, కథనాలను ప్రచురించా యి. దీంతో వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా మావోల పరిస్థితి మారింది. కోట్లాది మంది భారతీయులు ఎన్నికలను ఉత్సవంగా, పండుగ వాతావరణంలో జరుపు కుంటూ, ప్రజాస్వామ్యం పరిఢవిల్లేందుకు తమవంతు బాధ్యతను తాము నిర్వహించేందుకు కదిలిన తీరు అంద రిని అబ్బురపరిచింది. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ మని కోట్లాది మంది ఓటర్లు రుజువు చేశారు. ఇంతపెద్ద క్రతువును ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడం అపురూపమని విజ్ఞుల మాట. అలాంటి ఈ క్రతువును, ఎన్నికల్ని బహిష్కరించమని పిలుపునిస్తూ, సాయుధ చర్య లకు, విధ్వంసకర సంఘటనలకు మావోలు పాల్పడటం ఏవిధంగా చూసినా అతకని వ్యవహారంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామిక వ్యవస్థలు పరిఢవిల్లుతూ,



దానిలోని మేలిమిని చివరి పౌరుడి వరకు చేరవేసేందుకు నిరంతరం కృషి జరుగుతున్న వేళ నాల్గవ పారిశ్రామిక విప్లవ వెలుగులు తేజోవంతంగా పరచుకోగా, వాటి ఫలాలు సాధారణ ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఆస్వాదిస్తున్న తరు ణంలో ఆ పరిమళం మరింత చిక్కబడుతున్న సమయాన మావోయిస్టులు ఇలా పూర్తి వ్యతిరేక దిశలో కాలం చెల్లిన కమ్యూనిస్టు భావజాలంతో, సాయుధంగా అలజడి సృష్టిం చడం వల్ల ఒరిగేది ఏమిటి? బూడిద శూన్యం. జూన్ 10న తెలంగాణ సరిహద్దుల్లోని చర్లప్రాంతంలో పోలీసులు బూబీ ట్రాప్స్ కనుగొన్నారు. భారత్ ఇప్పుడు ఆర్థికంగా ప్రపంచం లోనే శరవేగంగా దూసుకుపోతోంది. వర్తమానంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఉండగా త్వరలో మూడవస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. అగ్రరాజ్యాలు గా చెప్పుకుంటున్న దేశాలు సైతం ఇప్పుడు భారత్‌వైపు ఆశగా చూస్తున్నాయి. ఈ 'దృశ్యం' స్పష్టంగా అందరికి కనిపిస్తోంది. సాంకేతిక రంగంలోనూ, అంతరిక్ష రంగంలోనూ భారత్ ప్రదర్శిస్తున్న అద్భుత విజయాలతో నిఖిల లోకం నివ్వెరపోతోంది. ఇలాంటి సందర్భంలో ఈ విజయ పరంపరను చూడ నిరాకరిస్తూ వందేళ్ల పూర్వం పొరుగు దేశం చైనాలో అక్కడి నాయకుడు మావో చూపిన మార్గం ఇప్పుడు భారత్‌కు మేలైనదని భావిస్తూ తుపాకిగొట్టంద్వారా రాజ్యాధికారం సాధించేందుకు సుదీర్ఘకాల సాయుధ పోరా టం అంటూ, అందులో భాగంగా 'లాంగ్‌మార్చ్' చేస్తూ ముందుగా పల్లెల్ని, పట్టణాల్ని, నగరాల్ని ప్రజాసైన్యం ద్వారా విముక్తి చేస్తామని పునఃపునః ప్రకటిస్తూ కవాతు చేయడం కాలంచెల్లిన పద్ధతి అని గుర్తించకపోవడం విషా దం,మహావిషాదం. యుద్ధం, యుద్ధతంత్రం, యుద్ధనైపు ణ్యం, చాతుర్యం, ఆయుధాలు సమస్తం సంపూర్ణంగా మారి పోయిన సందర్భంలో సాయుధ మావోయిస్టులు వందేళ్ల క్రితం చైనా మోడల్‌ను గెరిల్లా పోరును తలకెత్తుకుని అమా యకుల జీవితాలను బలితీసుకోవడం దుర్మార్గంగాక ఏమవు తుంది?ప్రపంచంలోని పలుప్రాంతాల్లో జరుగుతున్న సాయు ధ ఘర్షణలు, ఫలితాలను గమనిస్తూనే విజ్ఞతకు విషయ పరిజ్ఞానానికి మారుపేరుగా భావించే మావోలు ఇలా దశా బ్దాల తరబడి దండకారణ్యాన్ని ఎర్రబార్చడం, ఆదివాసీల జీవితాలతో ఆడుకోవడం, వారి అభివృద్ధికి, సమకాలీన జ్ఞా నానికి అడ్డుకాలుపెట్టడం ఏవిధంగా ఆహ్వానించదగ్గ విషయ మవుతుంది? మావోలు ఎంచుకున్న మార్గానికి మాన్యత లేదని ప్రపంచం ఇప్పటికే కోడైకూస్తోంది. మానవుని చైత న్యం, జ్ఞానం, అతని ఆకాంక్షలు కమ్యూనిస్టు నియంతృత్వ స్థాయిని ఎప్పుడో దాటింది. పెద్దపెద్ద అంగలు వేస్తూ ఇప్ప టికే ఎంతోదూరం ముందుకుసాగింది.ఆ నడక ఆ ప్రస్థానం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నా పట్టించుకోకపోతే నేరం ఎవరిదవు తుంది? ఇదిపూర్తిగా పిడివాదుల లక్షణం.కేంద్రంలో ఎన్డీయే సర్కారు 2047నాటికి వికసిత భారత్, ఆత్మనిర్భర్ భారత్ కలతో,అందుకు అనుగుణమైన ప్రణాళికలతో సిద్ధమవుతున్న వేళ బాధ్యతగల సామాజిక స్పృహగల ప్రతిపౌరుడు మావో యిస్టుల కాలం చెల్లిన విధానాలపై, వైఖరిపై స్పందించాల్సి న సమయమిది. ఆ స్పందనతో సదరు మావోల పిడివాదం కాస్త విచ్చుకుపోతుందని భావిద్దాం. కొసమెరుపు ఏమిటంటే ఎన్డీయే సర్కారు ప్రమాణ స్వీకారోత్సవానికి నేపాల్ మావో యిస్టు నాయకుడు ప్రచండ అతిథిగా హాజరయ్యారు. దీన్ని బట్టి ఏం అర్థమవుతుంది మిత్రమా! ●

# ఉగ్రమూకల ఏరివేతకు కార్యాచరణ

## జమ్ముకాశ్మీర్ పరిస్థితిపై ప్రధాని మోడీ సమీక్ష



**న్యూఢిల్లీ,జూన్ 13:** జమ్ముకాశ్మీర్‌లో పరిస్థితులను పూర్తిగా సమీక్షించి కఠిన కార్యాచరణ అమలు చేయాలని ప్రధానిమోడీ సూచించారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ ఇతర సీనియర్ అధికారులతో కలిసి జమ్ముకాశ్మీర్‌లోని ప్రస్తుతపరిస్థితులను ఆయన సమీక్షించారు. ఇటీవలి కాలంలో వరుసవెంబడి జరుగుతున్న ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్లపైనా సమావేశంలో సమీక్షించారు. అత్యంత కీలకంగా జరిగిన ఈ సమావేశంలో జమ్ముకాశ్మీర్‌లోని ప్రస్తుతపరిస్థితిని అధికారులు వివరించారు. ఉగ్రవాద వ్యతిరేకచర్యల్లో పూర్తి శక్తివంతమైన కార్యాచరణ చేపట్టాలని, కాశ్మీర్‌లోయలో పూర్తిశాంతియుత వాతావరణం ఏర్పాటుకావాలని మోడీ సూచించారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌మనోజ్ సిన్హా ఇతర సీనియర్ అధికారులతో ప్రస్తుత జమ్ముకాశ్మీర్ పరిస్థితులు, ఉగ్రవ్యతిరేక కార్యకలాపాలప్రగతి వంటి వాటిపై చర్చించారు. లెఫ్టినెంట్ గవర్నర్ సిన్హా కూడా జమ్ముకాశ్మీర్‌లో పాలనా యంత్రాం గంచేపట్టిన చర్యలపై సమగ్ర నివేదిక ఇచ్చారు. జమ్ములోని రియాసీ, కతువా, దోడా జిల్లాల్లో ఇటీవల జరిగిన ఉగ్రదాడులు కూడా సమావే శంలో ప్రస్తావించారు. తొమ్మిది మంది యాత్రీ కులు మృతిచెందడం, మరొక సిఆర్‌పీఎఫ్ జవాను కూడా చనిపోవడం వంటివి జరిగాయి. మరో ఏడుగురు సెక్యూరిటీ సిబ్బంది, సామాన్య పౌరులు పలువురు గాయపడినట్లు తేలింది. జమ్ముకాశ్మీర్‌లోని అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేసారు.

ఉగ్రవాదుల ఏరివేతను చేపట్టారు. ఇప్పటికే ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టారు. నలుగురు ఉగ్రవాదుల స్కెచ్‌లను కూడా విడుదలచేసారు. అలాగే 20 లక్షలరూపాయల రివార్డును కూడా ప్రకటించారు. భదేర్‌వాహ్, థాత్రి, గన్డోహ్ వంటి ఎగువ ప్రాంతాలనుంచే వీరు ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. సుందర్‌బని, నౌషేరా, దోమానా, లాంబేరి, అఖ్నూర్ ప్రాంతాలు, ఇతర జమ్ముజిల్లాలుకూడా హైఅలర్ట్‌లో ఉన్నాయి.

సెక్యూరిటీ సిబ్బంది స్థావరాలపై ఉగ్రవాదుల దాడులు ఉండవచ్చని ముందుగానే కేంద్ర నిఘా సంస్థలు హెచ్చరిం చాయి. కొన్ని ఉగ్రవాద సంస్థలు ఫిదాయిన్ అంటే ఆత్మాహుతి దాడులకు కూడా కుట్రలుచేస్తు న్నట్లు తేలింది. భద్రతా బలగాల స్థావరాలు, ఇతర ఆయుధ డంప్‌లున్నచోటనే ఈ ఆత్మాహుతి దాడులు చేయాలని ఉగ్రవాదులు కుట్రలుచేస్తు న్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఎలాంటి పరిస్థితులనైనా సరే ఎదుర్కొనే సామర్థ్యం మన సిబ్బందికి ఉందని, సమూలంగా ఏరివేతకే ప్రాధాన్యం ఇవ్వాలని మోడీ ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చారు.



## జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ పునర్నియామకం

**న్యూఢిల్లీ, జూన్ 13:** జాతీయభద్రతా సలహాదారు అజిత్ దోవల్ పునర్నియామకం జరిగింది. ఆయనతోపాటు ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి పికెమిశ్రా పదవీకాలాన్ని కూడా పొడిగించినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. జూన్ పదవ తేదీనుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ పొడిగించారు. జమ్ము కాశ్మీర్‌లో అధికరణం రద్దు తర్వాత ఏర్పడిన పరిస్థితులను అంచనావేసి భద్రతా బలగాలను సమన్వయంచేస్తూ సాధారణ స్థితికి తీసుకు రావడంలో ఆయన కీలకపాత్రపోషించారు. అలాగే పుల్వామా దాడి జరిగి 41మంది సైనికులు అమరులయిన తర్వాత ప్రతీకారంగా భారత్ నిర్వహించిన మెరుపుదాడుల రూపకర్తకూడా అజిత్‌దోవల్‌అనే చెపుతారు. ఆయన్నే మళ్లీ జాతీయభద్రతా సలహాదారుగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసారు. దోవల్‌కు కేబినెట్‌మంత్రి హోదా లభిస్తుంది. ఆయన నియామకానికి సంబంధించిన నియమ నిబంధనలు విడిగా ఆయనకు పంపించడం జరుగుతుందని కేంద్ర నియామకాల శాఖ ప్రకటించింది.



## ఢిల్లీలో నీటి సంక్షోభం సుప్రీం కోర్టులో హిమాచల్ యూటర్న్

**న్యూఢిల్లీ, జూన్ 13:** దేశ రాజధానిలో నీటి సంక్షోభంపై సుప్రీంకోర్టులో జరుగుతోన్న విచారణలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ వినిపించిన వాదన ఆశ్చర్యపరిచింది. ఢిల్లీకి నీరు విడుదల చేశామని ఇటీవల చెప్పిన రాష్ట్రం తమ వద్ద మిగులు జలాలే లేవని తాజాగా కోర్టులో పేర్కొంది.

ఢిల్లీ వాసులు కొద్దిరోజులుగా హీట్‌వేవ్, నీటి ఎద్దడితో ఇబ్బందిపడుతున్నారు. ఇందుకు పరిష్కారంగా 137 క్యూసెక్కుల అదనపు జలాలను హిమాచల్‌ప్రదేశ్ విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ నీటి ప్రవాహం ఢిల్లీకి సరఫరా అయ్యేలా సహకరించమని హర్యానాకు సూచించింది. ఈ నేపథ్యంలో నిన్న హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు మీడియాతో మాట్లాడుతూ మేం ఇప్పటికే నీటిని విడుదల చేశాం. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు వెల్లడించాలని మా న్యాయవాదులకు సూచించాం అని చెప్పారు. కానీ ఈ రోజు కోర్టులో ఆ రాష్ట్ర తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ మా దగ్గర అసలు మిగులు జలలే లేవు. ఇంతకుముందు ఈ విషయాన్ని మేం సరిగా చెప్పలేకపోయాం. ప్రవాహానికి ఆటంకం కలిగిందని గతంలో చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నాం అని వెల్లడించారు. దీనిపై చర్యలు తీసుకునే వీలుందంటూ కోర్టు తీవ్రంగా స్పందించింది. దాంతో ఆ న్యాయవాది కోర్టుకు క్షమాపణలు చెప్పారు. ఈ నీటి సంక్షోభానికి ఒక ముగింపు పలికేలా పరిష్కారం చూపాలని అప్పర్ రివర్ యమునా బోర్డుకు సూచించింది. హీట్‌వేవ్ కారణంగా కొద్ది కాలంగా రాష్ట్రంలో నీటి డిమాండ్ గణనీయంగా పెరిగిందని తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ క్రమంలోనే సుప్రీంలో విచారణ జరుగుతోంది.

## పశ్చిమ యుపిలో బల్యాన్ వర్సెస్ సోమ్

### ఎన్నికల్లో ఓటమికి అంతర్గత కుమ్ములాటలే కీలకం

**లక్నో,జూన్ 13:** సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ యూపిలో బిజెపికి షాక్ తగిలిన సంగతి తెలిసిందే. నేతలమధ్య అంతర్గత కుమ్ములాటలే ఇందుకు దోహదంచేసాయని ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. ఇపుడు నేతలందరూ ఒకరిపైఒకరు విమర్శలు చేసుకుంటూ బహిరంగ పడటంతో అసలు చిత్రం బయటపడుతోంది. పశ్చిమ యుపిలోని ఇద్దరు కీలక నేతలు సంజీవ్ బల్యాన్, సంగీత్‌సోమ్‌లు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలే ఇందుకు అద్దం పడుతున్నాయి. సోమ్ లెటర్‌హెడ్‌పై విడుదలయిన లేఖ ఇందుకు సాక్ష్యంగా నిలిచింది. సంజీవ్ బల్యాన్ అవినీతిలోపెరిగిపోయాడని పేర్కొంటూ సోమ్ లెటర్‌హెడ్‌పై లేఖ విడుదలయింది. అయితే తాను అలాంటి లేఖను విడుదలచేయలేదని, తన లెటర్‌హెడ్‌పై తనకు నచ్చినవారెవరో ఇలా కుట్రలుచేసారని సంగీత్‌సోమ్ స్పష్టం చేసినా వివాదం ఎక్కడా సద్దుమణగలేదు. సంజీవ్ బలత్యాన్ పశ్చిమయుపిలోని ముజఫరానగర్ స్థానంలో బలమైన జాట్ నాయకుడిగా ఉన్నారు. గతడచిన రెండు ఎన్నికల్లో ఎగలిచి రెండోసారి మోడీ ప్రభుత్వంలో సహాయ మంత్రిగాకూడా పనిచేసారు. ఈసారి సమాజ్‌వాదిపార్టీహరేంద్ర సింగ్ మాలిక్‌చేతిలో ఓటమి పాలయ్యారు. రాజ్‌పుట్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సోమ్ మాట్లాడుతూ తాను బిజెపికి అంకితమైన కార్యకర్తనని, తాను ఏ ఒక్క వ్యక్తి కోసమో పనిచేయనని, కమలం గుర్తుకోసం పని చేస్తానన్నారు. సర్ధానాస్తానంలో విజయం కోసం తనకు బాధ్యతలు అప్పగించిందని, సంక్లిష్ట పరిస్థితులున్నప్పటికీ బిజెపి గెలిచిందని అన్నారు. అయితే బల్యాన్ ఓటమికి గల కారణాలేమిటో ఆయన చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## రాజ్యసభకు ఎన్నికల్లో ఓడిన మాజీలు!



**న్యూఢిల్లీ, జూన్ 13:** సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చవిచూసిన సిట్టింగ్ కేంద్రమంత్రులు ముగ్గురికి రాజ్యసభ టికెట్లు ఇవ్వాలని బిజెపి హైకమాండ్ యోచిస్తోంది,. ఓటమి చవిచూసిన కీలకనేతల్లో కనీసం ముగ్గురికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలని నిర్ణయించింది. వీరిలో ప్రతిష్టాత్మకమైన అమేథినుంచి ఓటమి చవిచూసిన కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరాని, జార్ఖండ్‌నుంచి అర్జున్‌ముండా, ఆర్‌కే సింగ్ ఈముగ్గురూ మోడీ రెండో విడత కేబినెట్‌లో కేంద్ర మంత్రులుగా పనిచేసారు. అయితే సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి చవిచూసారు. రాజ్యసభ సభ్యులుగా ఉంటూ లోక్‌సభకు పోటీచేసి కొందరు సభ్యులు గెలవడంతో వారి స్థానాలను భర్తీచేయాల్సిన అవసరం ఉంది. జులై 12వ తేదీ ఈస్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల సంఘం కూడా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఈఖాళీలు అస్సాం, బీహార్, మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల్లో ఉన్నాయి.రాజ్యసభనుంచి లోక్‌సభకు రావడంతో ఈఖాళీలు ఏర్పడ్డాయి. వారిలో శరబానంద సోనోవాల్ అస్సాంనుంచి బీహార్ నుంచి వివేక్‌ఠాకూర్, మధ్యప్రదేశ్‌నుంచి జ్యోతిరాదిత్య సింధియా, మహారాష్ట్రనుంచి పియూష్ గోయల్‌లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీరు ఖాళీచేసినరాజ్యసభ స్థానాలను ఓటమి పాలయిన కేంద్రమాజీమంత్రులతో భర్తీచేయాలని బిజెపి భావిస్తోంది.

స్మృతి ఇరానిని కాంగ్రెస్ కుటుంబ విధేయుడు కిశోరిలాల్‌శర్మ ఓడించారు. 48ఏళ్ల కేంద్ర మాజీ మంత్రి బిజెపినాయకత్వంలో కీలకమైన మహిళా నేతగా ఉన్నారు. పార్టీకి ఆమెసేవలు ఆస్థి వంటివని భావిస్తున్న బిజెపి ఆమెకు రాజ్యసభ సీటు ఇవ్వాలనినిర్ణయించింది. అలాగే జార్ఖండ్‌లోని కుంతి స్థానంనుంచి పోటీచేసిన అర్జున్ ముండా కాంగ్రెస్‌అభ్యర్థి కాళీ చరణ్‌ముండా చేతిలో ఓటమి చవిచూసారు. 56 ఏళ్ల ప్రముఖ గిరిజన నాయకుడు బిజెపికి అవసరమని భావిస్తోంది. జార్ఖండ్ మాజీ సీఎంగా కూడా ఆయనకు అపారమైన అనుభవం ఉంది.ముండా వంటి వారిని రాజ్యసభకు పంపిస్తే మరింత శక్తివంతం అవుతుందని భావిస్తున్నారు. దీనికితోడు ముండా కూడా బిజెపితో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉన్నారు. అయన అభ్యర్థిత్వం దాదాపు ఖరారయినట్లేనని చెపుతున్నారు. అదేవిధంగా సిపిఐఎంఎల్ అభ్యర్థి సుదామా ప్రసాద్‌చేతిలో బీహార్‌లోని ఆర్రాస్థానంనుంచి పోటీచేసిన ఆర్కేసింగ్ ఓటమి చవిచూసారు. ఇంధనం, సాంప్రదాయేతర ఇంధనవనరుల సహాయ మంత్రిగాపనిచేసారు. రాజకీయంగానే కాకుండా ఆయనకు పాలనాపరంగా అపారమైన అనుభవం ఉంది. 71 ఏళ్ల ఆర్కేసింగ్ సేవలు విద్యుత్‌రంగానికి సుపరిపాలనకు అవసరమని భావిస్తున్న బిజెపి ఆయన్ను కూడా ఎగువసభకు పంపించాలనినిర్ణయించింది. ఇలాంటినేతలను రాజ్యసభకు పంపించడం ద్వారా బిజెపి వారి ప్రతిభను వినియోగించుకోవాలనిచూస్తోంది. సాంప్రదాయేతర ఇంధనవనరులరంగంలోను, విద్యుత్‌రంగంలోను ఆర్కేసింగ్‌కు మంచి అనుభవం ఉంది. దీనికితోడు అధికారిగా పనిచేసిన పాలనానుభవం కూడా మెండుగా ఉండటంతో అటు స్మృతి ఇరాని, అర్జున్‌ముండాలతో పాటు ఆర్కేసింగ్‌ను కూడా రాజ్యసభకు పంపించాలని బిజెపి హైకమాండ్ భావిస్తోంది.



## అరుణాచల్‌లో మాజీ సిఎం సతీమణి రాష్ట్రంలోనే తొలి మహిళా మంత్రి!

**ఇటానగర్, జూన్ 13:** అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పెమా ఖండూ వరుసగా మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు 11 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దోర్జీ ఖండూ స్టేట్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుకను నిర్వహించారు. ఈసారి ఆ రాష్ట్ర చరిత్రలో ఒక మహిళ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె దొసాంగ్లు పుల్. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో హాయులియాంగ్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ ముఖ్యమంత్రి కలిఖో పుల్ సతీమణి అయినా ఆమెను మద్దతుదారులు ఐరన్‌లేడీ అని పిలుస్తుంటారు. భర్త మరణానంతరం ఆయన ప్రాతినిథ్యం వహించిన ఆ స్థానంలో 2016 నుంచి ఎన్నికవుతున్నారు. అయితే ప్రస్తుత క్యాబినెట్‌లో ఆమెకు ఏ శాఖ అప్పగిస్తాలో తెలియాల్సి ఉంది. మాజీ సిఎం దోర్జీ ఖండూ కుమారుడు పెమా ఖండూ. పెమా 2000లో కాంగ్రెస్‌లో చేరారు. తండ్రి మరణం తర్వాత రాజకీయాల్లో పెమా వేగంగా ఎదిగారు. నబమ్ తుకి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 2016లో అరుణాచల్‌లో రాజ్యాంగ సంక్షోభం తలెత్తింది. రాష్ట్రపతి పాలనను ఎత్తివేశాక బిజెపి మద్దతుతో ఏర్పాటైన కలిఖో పుల్ సర్కార్‌లో పెమా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత పిపిఎలో చేరిన ఆయన ఆ వెంటనే తన మద్దతుదారులతోకలిసి బిజెపిలో చేరారు. తాజా ఎన్నికల్లో 60 స్థానాలకు 46 సీట్లను గెలుచుకుని వరుసగా మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి అగ్రనేతలు అమిత్‌షా, జెపి నడ్డా, కిరణ్ రిజిజు వంటి వారు హాజరయ్యారు.

## మెట్లపైనే కాలిపోయిన మృతదేహాలు..

### కువైట్ అగ్నిప్రమాదంలో భయానక దృశ్యాలు



**న్యూఢిల్లీ, జూన్ 13:** కువైట్‌లోని మంగాఫ్‌లో ఉన్న భవనంలో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటన మృతుల్లో 42 మంది భారతీయులు ఉన్నారు. వారి మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. దాంతో వాటి గుర్తింపు కోసం డిఎన్ఎ పరీక్షలు నిర్వహిస్తున్నారని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. మృతులను గుర్తించిన వెంటనే వారి బంధువులకు సమాచారం అందిస్తాం. మన వాయుసేన విమానం ఆ మృతదేహాలను స్వదేశానికి తీసుకు వస్తుంది అని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. మెట్లపై కాలిపోయిన మృతదేహాలు కనిపించాయని స్థానిక మీడియా వెల్లడించింది. కొందరుప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలో నుంచి దూకి గాయపడ్డారని పేర్కొంది. తలుపుకు తాళం వేసి ఉండటంతో భవనంపై భాగానికి వెళ్లలేకపోయినట్లు పేర్కొంది.

ఈ ఘటనపై విదేశాంగ మంత్రి జైశంకర్ కువైట్ ప్రభుత్వంతో మాట్లాడారు. అగ్నిప్రమాద మృతులను సాధ్యమైనంత త్వరగా వెనక్కి పంపేలా చూడాలని కోరారు. అలాగే గాయపడిన వారికి వైద్యసహాయం అందుతోందని చెప్పారు. మంగాఫ్‌లో ఉన్న అల్ మంగాఫ్ అనే ఆరు అంతస్తుల భవనాన్ని ఎన్‌బిటిసి అనే కంపెనీ అద్దెకు తీసుకుంది. అందులో 195 మంది కార్మికులు నివసిస్తున్నారు. వారు నిద్రిస్తున్న సమయంలో వంట గదిలో చెలరేగిన మంటలు క్షణాల్లో భవనం మొత్తం వ్యాపించడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 49 మంది ప్రాణాలు విడిచారు. ఈ ఘటన నేపథ్యంలో విదేశాల్లో నివసిస్తోన్న భారతీయుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ కోరింది. పని ప్రదేశాల్లో మెరుగైన వసతులు కల్పించేలా బిల్లుతీసుకురావాలని డిమాండ్ చేసింది. ఈ ప్రమాదంపై కువైట్ మంత్రి మాట్లాడుతూ కంపెనీ, భవన యజమానుల అత్యాశ వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని విమర్శించారు. ఆ భవనాన్ని ఎన్‌బిటిసి సంస్థ అద్దెకు తీసుకుంది. వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండానే అక్కడ కార్మికులను ఉంచింది. ఫలితంగా 49 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 21 మంది కేరళ, అయిదుగురు తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు.

## బంగ్లా ఎంపి హత్య కేసులో కీలక వివరాలు వెల్లడి



**కోల్‌కతా, జూన్ 13:** వ్యక్తిగత పర్యటన నిమిత్తం కోల్‌కతాకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన బంగ్లాదేశ్ ఎంపి అన్వరుల్ అజిమ్ అనార్ హత్య కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. అతడు అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన ఇద్దరు వ్యక్తులు అతని ముఖానికి దిండు అదిమి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసినట్లు తేలింది. ఇటీవల నేపాల్‌లో అరెస్టయిన మహమ్మద్ సియామ్ హుస్సేన్ పోలీసులకు పలు వివరాలు వెల్లడించాడు. హత్య అనంతరం అనార్‌కు చెందిన కొన్ని శరీరభాగాలను చిన్న చిన్న ప్లాస్టిక్ కవర్లలో పెట్టి న్యూటౌన్, బాగ్‌జోలా ప్రాంతంలోని కాలువలో పడేశారు. మరికొన్ని భాగాలను ఓ సూట్‌కేసులో ఉంచి దానిని బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని బంగాన్ అనే ప్రాంతంలో వదిలేసి వచ్చారు. ఈ హత్యకు కుట్రదారుడిగా భావిస్తున్న అక్తరుజమాన్ స్నేహితురాలు కూడా తనతోపాటు అనార్‌ను హత్య చేసిందని హుస్సేన్ పోలీసులకు వెల్లడించాడు.

వ్యక్తిగత పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన బంగ్లాదేశ్ ఎంపి హత్యకు గురికావడాన్ని పశ్చిమబెంగాల్ సిఐడి సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఈ కేసులో అయిదుగురిని అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురుని ఢాకా నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 9వ తేదీన నిందితుల నుంచి సేకరించిన సమాచారం మేరకు దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఓ నది ఒడ్డున మనిషి ఎముకలను సేకరించింది. దీంతోపాటు అపార్ట్‌మెంట్ సెప్టిక్ ట్యాంక్ నుంచి కొన్ని కిలోల మానవ మాంసాన్ని వెలికితీసింది. ఆ మాంసం మనిషిదిగా తేలడంతో డిఎన్ఎ పరీక్షలకు పంపనున్నారు. గత నెల 12న చికిత్స కోసం కోల్‌కతాకు వచ్చిన బంగ్లా ఎంపి అన్వర్ గోపాల్ అనే వ్యక్తి ఇంట్లో బసచేశాడు. మర్నాడు చికిత్స నిమిత్తం వైద్యశాలకని బయలుదేరి వెళ్లాడు. అతడు తిరిగి రాకపోవడంతో 18న బిస్వాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అమెరికాలో ఉండే అక్తరుజమాన్ అద్దెకు తీసుకున్న కోల్‌కతా టౌన్‌హాల్ ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లిన అన్వర్ తిరిగి వెనక్కి రాలేదు. ఈ క్రమంలో పోలీసులు ఆ అపార్ట్‌మెంట్‌కు చేరుకోగా అక్కడ వారికి రక్తపు మరకలు కనిపించాయి. ఫోరెన్సిక్ బృందాల సాయంతో మరిన్ని ఆధారాలు సేకరించారు. ఆ మహిళ అక్తరు జమాన్‌కు తెలిసిన వ్యక్తేనని ఆమె సాయంతోనే వలపు వల విసిరి పక్కా పథకం ప్రకారం ఎంపిని స్నేహితుడే దారుణంగా హత్య చేయించినట్లు పోలీసులు ఓ నిర్ధారణకు వచ్చారు.

## మంగోలియాను పీడిస్తున్న 'జడ్'

### అతిశీతల వాతావరణం కారణంగా 71 లక్షల పశువులు మృతి!

**హనోయ్, జూన్ 13:** ప్రకృతి వైపరీత్యమైన జడ్ కారణంగా మంగోలియా సతమతవుతోంది. తీవ్ర అనావృష్టి తర్వాత అతిశీతల చలికాలం వస్తే దాన్ని మంగోలియాలో జడ్ అంటారు. అటువంటి వాతావరణ వైపరీత్యంలో పచ్చగడ్డి కూడా మొలవక పశువులు పెద్ద సంఖ్యలో చనిపోతాయి. ప్రస్తుతం మంగోలియాలో జరుగుతున్నది అదే. జడ్ వల్ల ఈ యేడాది ఒక్క ఫిబ్రవరిలోనే 21 లక్షల పశువులు, గొర్రెలు, మేకలు చనిపోగా మే నెల కల్లా ఆ సంఖ్య 71 లక్షలకు చేరింది. వాటిలో 80 శాతాన్ని 56 లక్షల జీవాలను పాతిపెట్టారు. లేదంటే అంటువ్యాధులు ప్రబలుతాయి. దేశంలో జడ్ వల్ల మున్ముందు మొత్తం కోటీ 49 లక్షల జీవాలు చనిపోవచ్చునని, ఇది మంగోలియా పశు సంపదలో 24 శాతానికి సమానమని ఉప ప్రధాని ఎస్.అమార్ సైఖాన్ చెప్పారు. మంగోలియా జనాభా 33 లక్షలైతే వారికి 6.5 కోట్ల



పశువులు, యాక్‌లు, గొర్రెలు, మేకలు, గుర్రాలు ఉన్నాయి. వీటిని జాతీయ సంపదగా ఆ దేశ రాజ్యాంగం ప్రకటించింది.

మంగోలియా ఎగుమతుల్లో గనుల నుంచి తవ్వి తీసిన ఖనిజాల తర్వాత మాంసం, ఇతర జంతు ఉత్పత్తులతే రెండో స్థానం. వ్యవసాయంలో 80 శాతం వాటా పశుపాలన, మేకలు, గొర్రెల పెంపకానిదే. దీనివల్ల మంగోలియా జిడిపిలో 11 శాతం లభిస్తోంది. కానీ, ఇప్పుడు జడ్ వల్ల మంగోలియా ఆర్థిక అస్థిరతకు లోనవుతోంది. ప్రధాన వృత్తి అయిన పశుపాలన దెబ్బతినడంతో ప్రజలు దేశ రాజధాని ఉలాన్ బటోర్‌కు, ఇతర పట్టణాలకు వలస పోతున్నారు. కానీ, అక్కడ వారందరికీ సరపడా పనులు లేవు. గతంలో దశాబ్దానాకి ఒకసారి వచ్చిన జడ్ ఇప్పుడు వాతావరణ మార్పుల వల్ల మరింత తరచుగా వచ్చిపడుతోంది.

ప్రస్తుత జడ్ గడచిన పదేళ్లలో ఆరోది. మహా తీవ్రమైనది. జనానికి తీవ్ర ఆహార ఎదురవుతోంది. మంగోలియాను ఆదుకోవడానికి 60 లక్షల డాలర్ల విరాళాలను సేకరించాలని అంతర్జాతీయ సంస్థలు తలపెట్టినా మార్చి మధ్య నాటికి అందులో 20 శాతాన్ని కూడా సేకరించలేకపోయాయి. ఉక్రెయిన్, గాజా యుద్ధాలపై ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతం కావడమే ఇందుకు కారణం.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ముఖ్యమంత్రి ని కలిసిన ఏలూరు కలెక్టర్



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఏలూరు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ గురువారం సెక్రటేరియట్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. నారా చంద్రబాబునాయుడు సెక్రటేరియట్ లో ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పుష్పగుచ్చాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలిశారు

# ప్రధానమంత్రిని కలిసిన బిజెపి కపర్ది



**ప్రభాతవార్త** పాలకొల్లు : ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పాలకొల్లు కొంతేరుకు చెందిన బిజెపి నాయకుడు కృష్ణాజిల్లా ఇన్చార్జి ఉన్నమట్ల కబడ్డీ గన్నవరం విమానాశ్రయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన పీఎం అభినందించారు. తనకి అవకాశాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు పునందరీశ్వరి కల్పించారని ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రిని కలిసే అరుదైన అవకాశం తనకు లభించడానికి అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. వికసిద్భారత్ లక్ష్యాన్ని గొప్ప సంకల్పంగా తీసుకుని ప్రధాన మోడీ అమలు చేయదాన్ని కబడ్డీ మోడీతో అన్నారు. మూడోసారి ప్రధాని కావడం దేశ ఆర్థిక ముందడుగుకు దేశ రక్షణకు ఎంతో అండగా నిలిచా అన్నారు.

# వైసీపీ నేతలు ప్రజల పక్షాన పోరాడండి

## - ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ


కైకలూరు జూన్ 13 (ప్రభాతవార్త): ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసిపి ఓటమితో పార్టీలోని నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని, ప్రజల పక్షాన ఉండి ప్రజా సమస్యల పట్ల పోరాడాలని శాసనమండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణ వైసీపీ నేతలకు పిలుపునిచ్చారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు తో సమావేశం నిర్వహించి ఓటమి పై దిశా నిర్దేశం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ జయమంగళ కైకలూరు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఫలితాలను చూసి మీరు నిబ్బరాన్ని కోల్పోవాల్సిన అవసరం లేదని పిలుపునిచ్చారు. గత చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా మేనిఫెస్టోలో 99 శాతం వాగ్దానాలు అమలు చేసామని, మన నాయకులు,కార్యకర్తల పై కేసులు పెట్టినా తట్టుకుని ప్రజల కోసం



పోరాటం చేయాలని వెంకటరమణ కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సయ్యపురాజు గుర్రాజు, దాసరి అబ్రహం లింకన్, తదితరులు పాల్గొన్నారు.

# భూ హక్కు చట్టం రద్దుతో సర్వత్రా హర్షం

- న్యాయవాదులు రైతుల్లో ఆనందం
- హామీ నెరవేర్చుకున్న చంద్రబాబు
- ఎల్ పి నంబర్ల సమస్య తేల్చాలని విజ్ఞప్తి
- జోరు అందుకోనున్న రిజిస్ట్రేషన్ లు



**ప్రభాతవార్త.... నరసాపురం :** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పెద్ద దుమారాన్ని లేపింది. జగన్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చింది. ఈ యాక్టు అమలు అయితే జరిగే నష్టాన్ని రైతులు న్యాయవాదులు దాదాపు ఆరు నెలల పాటు విధులను బహిష్కరించి ఆదాయాన్ని పోగొట్టుకుని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని కూడా మొక్కవోని ధైర్యంతో ఆందోళన జరిపారు. కోర్టులో దస్త్రాలు కదల్లేదు. పలుచోట్ల బందులు నిర్వహించారు. పశ్చిమ ఏలూరు జిల్లాలో ఈ యాక్ట రద్దును కోరుతూ ఉద్యమాన్ని అత్యంత బలంగా నిర్వహించారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం రావడం చంద్రబాబు ఈ చట్టం రద్దు చేస్తూ రెండో సంతకాన్ని చేయడం న్యాయవాదులు హర్షం వెలిబుచ్చారు. నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు కార్యదర్శి ఆర్ జె కుమార్ పలువురు న్యాయవాదులు ఈ సందర్భంగా హర్షం వెలిబుచ్చారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో పాటు ప్రస్తుతం జరుగుతున్న సర్వే ఎల్ పి నంబర్ల కేటాయింపు తీవ్ర గందరగోళాన్ని తెచ్చాయి. ప్రతి మండలంలోనూ ఐదారు గ్రామాల్లో ఎల్ పి నంబర్ల సమస్యతో రిజిస్ట్రేషన్లు కూడా ఆగిపోయాయి. అటు సచివాలయాల్లోనూ ఇటు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చే కోట్లాది రూపాయలకు ఈ విధానం గండి కొట్టింది. ఒక ఆయకట్టులో గ్రూపుగా ఎల్ పి నంబర్లు కేటాయించడంతో ఆ ప్రాంత రిజిస్ట్రేషన్ కు వన్ బి సమస్య అడ్డు వచ్చి రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. క్రయ దస్తావేజులతోపాటు బ్యాంకు తనకాలు కుమార్తెలకిచ్చే పసుపు కుంకుమ భూములు రిజిస్ట్రేషన్లు కాక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ శాఖకు రావలసిన కోట్లాది రూపాయల ఆదాయం కూడా గండి కొట్టింది. ప్రభుత్వం ఎల్పీ నెంబర్లతో సమస్య లేకుండా పాత విధానంతో రిజిస్ట్రేషన్లు చేయడానికి అనుమతి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. సర్వే కారణంగా గ్రామాల్లో భూ విస్తీర్ణాలను తగ్గిస్తూ అనేకమంది రైతులకు వన్ బి కేటాయించారు. ఈ సమస్యలు కూడా స్పందనలో రెవెన్యూ శాఖకు కొల్లలుగా వచ్చి పడుతున్నాయి. పట్టాదారు పాసుబుక్కులో ఉన్న విధంగా ఇంతకు పూర్వం కేటాయించిన పద్ధతిలో అడంగల్ అమలు చేయాలని జాయింట్ ఎల్పీ నెంబర్ విధానాన్ని ఎత్తివేయాలని రైతులు కోరుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ పై సంతకం చేయడం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం అన్న క్యాంటీన్ ప్రసాదాన్ని తిరిగి అందించడానికి అనుమతి మంజూరు చేయడం సర్వత్ర హర్షం తెలుపుతున్నారు.

# మంత్రి నిమ్మలను సత్కరించిన రంగసాయి.



భీమవరం జూన్ 13 ప్రభాతవార్త : భీమవరం వచ్చిన రాష్ట్ర మంత్రి వర్యులు పాలకొల్లు నియోజవర్గ శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడును గురువారం భీమవరం కు చెందిన సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి సత్కరించారు. రాష్ట్రాభివృద్ధికి మంత్రి నిమ్మల పాత్ర ఎంతో ఉంటుందని, నాకు 18 ఏళ్లుగా తెలుసని ఆయన ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి మీలాంటి వారంతా భాగస్వాములు కావాలని మంత్రి అన్నట్లు రంగసాయి తెలిపారు. ముందుగా అతిరాత్ర మహాయగ క్రతువులో ఉంచిన శాలువాలతో మంత్రి నిమ్మల రామానాయుడు ను సత్కరించారు.

# జూన్, 29న జాతీయ లోక్ అధాలత్

## జూలై 27వ తేదీ నుండి ఆగస్టు 3వ తేదీ వరకు సుప్రీంకోర్టు నందు ప్రత్యేక లోక్ అదాలత్....

ఏలూరు, **ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా... ప్రభాతవార్త ..** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాల ప్రకారం జూన్ 29న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్ పర్సన్ మేరీ గ్రేస్ కుమారి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సంయుక్తంగా గురువారం ఏలూరు కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్ పర్సన్ మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ జూన్ 29వ తేదిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్, సివిల్ కేసులు, వాహన ప్రమాద భీమా కేసులు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు లావాదేల కేసులు, శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ మరియు ట్రాన్స్పోర్ట్ ఫైనాన్సులకు సంబంధించిన ఈపీలను మరియు ప్రీ లిటిగేషన్ కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఈ జాతీయ లోక్ ఆదాలత్ నందు రాజీయోగ్యమైన కేసులకు ఇరుపక్షాలకు మధ్యవర్తిత్వం ద్వారా ప్రీ సిటింగ్ లోక్ అదాలత్ ను ప్రతిరోజు ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు న్యాయ సేవాధికార సంస్థ మొదటి అంతస్తు నందు నిర్వహిస్తున్నామని కావున రాజీ పడదలుచుకున్న కక్షిదారులు వారి యొక్క కేసు వివరాలతో స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని సంప్రదించవచ్చని సూచించారు. అలాగే ఇతర ప్రాంతాల్లో నివసించేవారు ఆన్ లైన్ ద్వారా మధ్యవర్తిత్వం నిర్వహించి రాజీ చేయడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే నెల అనగా జూలై 27వ తేదీ నుండి ఆగస్టు 3వ తేదీ వరకు సుప్రీంకోర్టు నందు ప్రత్యేక





లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని ఈ లోక్ అదాలత్ నందు రాజీ యోగ్యమైన కేసులను గుర్తించి సంబంధిత కోర్టుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, కావున కక్షిదారులను ఈ నోటీసులను తీసుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు నిర్వహించే ప్రీ లోక్ అదాలత్ సిటింగులకు హాజరై కేసులను రాజీ చేసుకోవాల్సిందిగా తెలిపారు. దీనిద్వారా సమయము, డబ్బు వృధా కాకుండా సత్వర న్యాయం పొందవచ్చిన తెలిపారు.

# క్యాన్సర్ వ్యాధి స్క్రీనింగ్ పై శిక్షణ

**ప్రభాతవార్త ఏలూరు/ ఉమ్మడి** పశ్చిమగోదావరి జిల్లా. జనరల్ ఆసుపత్రి,ఏలూరు నందు గురువారం జిల్లా లోని వైద్యాధికారులకు,యం.యల్.హెచ్.పి లకు మరియు ఎ.యన్.యం.లకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమము ఏలూరు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.యస్.శర్మిష్ట ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమును రాష్ట్ర పరిశీలకులు డాక్టర్.మోహన క్రిష్ణ ప్రారంభించినారు. ఈ శిక్షణా కార్యక్రమము జూన్ 13,2024 మొదలుకొని విడతల వారిగా జూలై 3 వ తేది2024 వరకు ఏలూరు జిల్లా నందు జరుగుతుంది అని తెలియ పరిచినారు . భారత దేశంలో క్యాన్సర్ కేసులు 34% ఉన్నాయని,ఈ కేసులను తగ్గించుట కొరకు 30 సంవత్సరములు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులను అందరిని పరీక్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని, 3.0 స్క్రీనింగ్ తో పాటు జూలై 2024 , గ్రామాలలో ఎ.యన్.యం.లు మరియు యం.యల్.హెచ్.పి లద్వారా క్యాన్సర్ సర్వే నిర్వహించి అనుమానిత కేసులను దగ్గరలోని సామాజిక ఆరోగ్య కేంద్రములకు ,ఏరియా ఆసుపత్రులకు మరియు వైద్య కళాశాలలకు రిఫర్ చేసి పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ యం.నాగేశ్వరరావు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె.నరేంద్ర క్రిష్ణ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రభాతవార్త, ఏలూరు సిటీ :** ఏలూరు శనివారపు పేట సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు, లైన్ల మరమ్మత్తు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ ఈఈ జేపీసీ.నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో విద్యాసాగర్, ఆదర్శ నగర్, శ్రీనివాస నగర్, సారధి ఫంక్షన్ హాలు, అన్నే వెంకటేశ్వరరావు కాలనీ, బెన్నలా చర్చ్ ఏరియాలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# టైలర్స్ డే సందర్భంగా 8 మంది కుట్టు మిషన్లదారులకు సత్కారం.

భీమవరం జూన్ 13 ప్రభాతవార్త : దర్జీ వృత్తి (టైలరింగ్) అంటే ఆనాటి రోజుల్లో ఒక వెలుగు వెలిగిందని, ప్రస్తుతం రెడీమేడ్ వస్త్రాల వ్యవస్థ రావడంతో దర్జీ వృత్తి క్రమేణా మసకబారుతు వస్తోందని గాంధీ కస్తూరిబా ఆదర్శ మహిళ కేంద్రం కుట్టు మిషన్ శిక్షణ ఉపాధ్యాయులు దుర్గ రత్నమాల అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గాంధీ కస్తూరిబా ఆదర్శ మహిళ కేంద్రంలో జాతీయ కుట్టు యంత్రం దినోత్సవాన్ని నిర్వహించి 8 మందిని సత్కరించారు. రత్నమాల మాట్లాడుతూ కొన్నేళ్ల క్రితం శుభాకార్యాలు, పండుగలు వస్తున్నాయంటే దర్జీలకు చేతినిండా పని ఉండేదని, పల్లెల్లో పట్టణాల్లో దర్జీలను ఎంతో ఆదరించేవారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ దుర్గాబాయి దేశ్ ముఖ్ స్థాపించిన ఆదర్శ మహిళా సంఘాల్లో భీమవరం గాంధీ కస్తూరిబా ఆదర్శ మహిళ కేంద్రం ఒకటని, 15 ఏళ్లుగా కుట్టు మిషన్లు శిక్షణ అందిస్తున్నారని అన్నారు. ఈ కేంద్రంలో 42 మంది శిక్షణ పొందుతున్నారని అన్నారు. అనంతరం దర్జీలైన భీమవరం పట్టణ టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శివకవి సాంబమూర్తి, కార్యదర్శులు త్రినాధ్, ఎన్ రామ కోటేశ్వరరావు, దుర్గ రత్నమాల మరో నలుగురిని సత్కరించారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు..




# ప్లాస్టిక్ రహిత సమాజం రావాలి

చాట్రాయి, **జూన్ 13, ప్రభాతవార్త :** పర్యావరణానికి ప్రాణాంతకమైన ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తుమ్మ గూడెం ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకట్రావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా గురువారం పాఠశాలలో పునః ప్రారంభం కావడంతో విద్యార్థులతో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నుండి భూగోళాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణహిత సమాజ స్థాపనే తమ కర్తవ్యం గా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.దీనివల్ల సమాజానికి మేలు జరగడంతో పాటు మనిషి ఆరోగ్యంలో కూడా ఎంతో మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులలో చైతన్యం తీసుకువచ్చి ప్లాస్టిక్ లేని సమాజాన్ని నిర్మించేందుకు నడుం బిగించాల్సిన అవసరం ఉందని చెప్పారు.








# వైభవంగావిజయ గణపతి వార్షికోత్సవం.

భీమవరం జూన్ 13 ప్రభాతవార్త : అంబేద్కర్ సెంటర్లోని యనమదుర్రు గట్టుపై వేం చేసి ఉన్న శ్రీ విజయ గణపతి స్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకాలు, లక్ష గరిక పూజ,లక్ష్మీ గణపతి యాగం, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి పల్లకి యాత్రలో చిన్నారులు చేసిన కోలాటం నృత్యం అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమంలో భీమవరం టాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేగి భగవాన్ నారాయణ, పంపన కృష్ణ, మోటిపల్లి వెంకటరత్నం, మిడత మధు ,దొంగ వెంకన్న, వీరవల్లి అజయ్ ,శ్రీను (బుట్టు), సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

అత్తిలి- **జూన్ 13( ప్రభాత వార్త) :**తణుకు మండలం తేతలి గ్రామ పరిధిలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. మృతుడు ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామానికి చెందిన గాజులపాటి శివనాగరాజు (25) గా గుర్తించారు. పైడిపర్రు గౌతమి స్పిన్నింగ్ మిల్లులో కార్మికుడిగా పని చేస్తున్నాడు. చివటం నుంచి తేతలి వేళ్లే రోడ్డులో పంటబోదెలో బుధవారం రాత్రి శవమై శివనాగరాజు తేలాడు. గట్టుపై మోటారుసైకిల్ ఉంది. స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపు తప్పి పంటబోదెలో పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు శివనాగరాజుకు భార్య శిరీష, ఏడాదిన్న బాబు ఉన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తణుకు రూరల్ ఎస్సై చంద్రశేఖర్




తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు.

# మద్యం మత్తులో ఇరువురి మధ్య ఘర్షణ, ఒకరి హత్య



తణుకు, జూన్ 13,ప్రభాతవార్త : మద్యం మత్తులో జరిగిన చిన్నపాటి ఘర్షణ ఒక హత్యకు దారితీసిన ఉదాంతం తణుకు మండలం దువ్వ గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద చోటు చేసుకుంది. ఈ ఘటనలో పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన కౌరు భాస్కరరావు (40) మృతి చెందాడు. స్థానిక సమాచారం మేరకు దువ్వ మద్యం దుకాణం వద్ద ఇరువురు వ్యక్తులు గొడవపడుతున్నారు. అప్పుడే మద్యం కొనుగోలు కోసం కౌరు భాస్కరరావు అక్కడికి వెళ్ళాడు. గొడవపడుతున్న ఇద్దరి వ్యక్తులను వారించే ప్రయత్నం చేసాడు. గొడవ క్రమక్రమంగా పెరిగి అసలు మధ్యలో రావడానికి నువ్వు ఎవరు అంటూ దువ్వ గ్రామానికి చెందిన కాకి రామకృష్ణ, కౌరు భాస్కరరావు పై వాగ్వివాదానికి దిగాడు. అనవసరంగా మధ్యలో దూరడం నాదే పొరపాటు అనుకుంటూ అక్కడినుండి మోటారుసైకిల్‌పై వెళ్లిపోవడానికి బయలుదేరాడు. వెళ్లిపోతున్న భాస్కరరావును రామకృష్ణ వెంబడించి గాజుపెంకుతో చాతీ భాగంలో పొడిచాడు. బండిపై కొద్దిదూరం వెళ్లిన తర్వాత భాస్కరరావు కింద పడి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోపు



భాస్కరరావు మృతి చెందాడు. తణుకు రూరల్ సీఐ జీవీవీ.నాగేశ్వరరావు, ఎస్సై కె.చంద్రశేఖర్, సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, రామకృష్ణను అదుపులోకి తీసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియచేసారు.

# వ్యవసాయ డిప్లమో కోర్సులకు నోటిఫికేషన్ విడుదల

పెనుమంట్ర, జూన్-13, ప్రభాతవార్త: ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే వ్యవసాయ డిప్లమో కోర్సుల కొరకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు ఎ.డి.ఆర్. వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. డి. శ్రీనివాస్ తెలిపారు. ఈ కోర్సు కొరకు దరఖాస్తు చేయుటకు పదో తరగతి పాసైనవారితో పాటు ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా అర్హు లేనని తెలిపారు. అభ్యర్థులు 31 ఆగస్టు 2023 నాటికి 15-22 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. 31 ఆగస్టు 2002 నుంచి 31 ఆగస్టు 2009 లోపు జన్మించి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివిన వారికి, మున్సిపల్ పరిధిలో చదివిన వారికి మధ్య 75:25 నిష్పత్తిలో సీట్ల కేటాయింపు జరుగు తుందన్నారు. ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవటానికి జూన్-01వ తేదీ నుండి జూన్-20 వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. సీట్ల కేటాయింపు విద్యార్థి పదవ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగానే జరుగుతుందనీ, ఏ విధమైన ప్రవేశ పరీక్షా నిర్వహించటం లేదనీ తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.angrau.ac.in ను వీక్షించ వలసిందిగా కోరారు. స్థానికులు ఏవైనా సందేహాలుంటే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు లేదా వ్యవసాయ పాలిటెక్నిక్, మారుటేరు లో సంప్రదించాలని తెలిపారు. అలాగే మరిన్ని వివరాల కోసం వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ని 08814 297297 నంబరులో కార్యాలయ వేళలలో సంప్రదించాలని తెలిపారు.

## సరస్వతి దేవి పూజతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించిన విద్యార్థులు



పెనుమంట్ర, జూన్-13, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాలలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరం ఆరంభం అవుతున్న శుభవేళ ప్రతి విద్యార్థినీ విద్యార్థి లకు స్కూల్ నందు ఏర్పాటుచేసిన సరస్వతీ దేవి చిత్రపటానికి గులాబీ పువ్వులతో పూజచేసి వారి వారి విద్య యందు మరింత మెరుగైన ప్రతిభను కనపరచాలనేటటువంటి ఉద్దేశంతో ఆ సరస్వతీదేవి కి పూజ చేసి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ గుడిమెట్ల రామారెడ్డి, కోనాల శ్రీనివాస్ రెడ్డి, బి తులసి సీ.హెచ్ సుజాత, వి బాలమణిక్యం, పి విమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూన్ 29న జాతీయ లోక్ అదాలత్




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (న్యూఢిల్లీ) ఆదేశాల మేరకుని ఈ నెల 29న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్‌పర్సన్ మేరీ గ్రేస్‌కుమారి తెలిపారు. గురువారం జంగారెడ్డిగూడెం కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేస్‌కుమారి మాట్లాడుతూ రాజీ కాదగిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని, తద్వారా ధనం, సమయాన్ని ఆదా చేసుకోవచ్చున్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.రత్నప్రసాద్ మాట్లాడుతూ జులై 27 నుంచి ఆగస్టు 3వ తేది వరకు సుప్రీంకోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని, ఈ లోక్ అదాలత్‌లో రాజీయోగ్యమైన కేసులను గుర్తించి సంబంధిత కోర్టుల ద్వారా నోటీసులు జారీ చేస్తామన్నారు. లోక్ అదాలత్ సిట్టింగులకు హాజరై కేసులను రాజీ చేసుకోవాలన్నారు.

# ఉపాధి పనిని వంద రోజులు చూపాలి




పెనుమంట్ర, జూన్-13, ప్రభాతవార్త: ఉపాధిహామీ చట్టాన్ని అమలు చేసి వంద రోజులు పని చెప్పాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాల్లో పనులు పరిశీలించిన సందర్భంగా పెనుగొండ మండల కమిటీ సభ్యులు షేక్ పాదుషా మాట్లాడుతూ పని కావాలని అడిగే వారికి పని చూపటం లేదన్నారు. ఈ సందర్భంగా నడిపూడి గ్రామ ఉపాధి కార్మికుడు వేముల శ్రీనివాస్ తెలిపారు. కేవలం ఉపాధి పనులు 20 రోజులు మాత్రమే చేసామని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి 300 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించగా 200 రూపాయల నుండి 250 మాత్రమే పడుతున్నాయని పలు గ్రామాల్లో కార్మికులు తెలిపారు. రామన్నపాలెం, సిద్ధాంతం గ్రామాల్లో కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# పార్థసారథి మంత్రి కావటం నూజివీడు ప్రజల అదృష్టం
## ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా



నూజివీడు, జూన్13 ప్రభాతవార్త: నూజివీడు ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి కి మంత్రి పదవి వచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నూజివీడు నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్థసారధికి మంత్రి పదవి రావడం నూజివీడు ప్రజల అదృష్టం అన్నారు. రాష్ట్రమంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో నూజివీడు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూజివీడులో గత 35 సంవత్సరాల తర్వాత మంత్రి పదవి వచ్చిందన్నారు. జమీందారు వంశీయులు ఎమ్మార్ అప్పారావు, పాలడుగు వెంకట్రావు తర్వాత నూజివీడు మంత్రి పదవి దక్కింది పార్థసారథి కావడం నూజివీడు ప్రజల అదృష్టంగా భావించవచ్చు అన్నారు. నూజివీడు నియోజకవర్గం నుంచి మొట్ట మొదటిసారి తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంఎల్ఏ గా గెలిచిన కొలుసు పార్థసారథికి మంత్రి పదవి రావటం మాకు ఆనందదాయకం అని, పార్టీ పెట్టిన గత 40 సంవత్సరాలలో 5 సార్లు పార్టీ అభ్యర్థులు నెగ్గిన మొదటిసారి మంత్రి గా సారథి గారు ఎన్నికయ్యారు అని, మంత్రి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావ మరియు నియోగకవర్గంలో 87 గ్రామాలలో సుమారు 71 గ్రామాలలో సారథికి స్పష్టమైన మెజారిటీ వచ్చింది మరియు టౌన్లో 30 వార్డు లలో 28 వార్డులలో మెజారిటీ ఇచ్చి ప్రజలు ఆశీర్వదించారు అని తెలియజేశారు. మెట్ట వ్యవసాయం మీద ఆధారపడిన ఈ నూజివీడు నియోజకవర్గంకు మంత్రి పదవి రావటంతో మేము అంత కలసి ఈ నియోజకవర్గంను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా చేసేందుకు శతవిధాలా కృషి చేస్తాం అని తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజలందరీ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి బాటలో నడిపేందుకు మంత్రి సారథి ఆధ్వర్యంలో తాము కూడా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వీరమాచనేని సత్యనారాయణ, అక్కినేని చంద్రశేఖర్, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొల్లేరు గ్రామాల్లో కామినేని గెలుపుపై సంబరాలు



కైకలూరు జూన్ 13 (ప్రభాతవార్త) : కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ గెలుపుతో పాటు భారీ మెజార్టీ వచ్చిన సందర్భంగా కొల్లేరు గ్రామాల్లో సంబరాలు చేసుకుంటున్నారు. గురువారం మండలంలోని పెంచికలమర్రు గ్రామంలో నిర్వహించిన విజయోత్సవ సభలో తెలుగుదేశం పార్టీ కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, బి కే యం నాని,జనసేన నాయకులు కొల్లి బాబి, కో కన్వీనర్ తేరా రమేష్, జయమంగళ సుబ్బరాజు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రథమంగా అతిథులకు గ్రామ మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలోని వడ్డీ కులస్తులందరిని ఏకతాటి పైకి తీసుకువచ్చి కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ గెలుపు కు అఖండ మెజారిటీ చేకూర్చిన ఘనత కొల్లేరు ముద్దుబిడ్డ, టిడిపి రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే యేసు రాజుకే దక్కిందన్నారు. యేసురాజు మాట్లాడుతూ కొల్లేరు ప్రజలందరి సహకారంతోనే ఇంతటి మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వ విజయోత్సవ కేకును గ్రామస్తులతో కలిసి కట్ చేసి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సైదుగాంధీ, సైదు కొండలు,సైదు దుర్గారావు , జల్లూరు వెంకన్న, భలే రాంబాబు,నాగార్జున, బాలాజీ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మహిళలు,కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

# తోటను కలిసిన రాష్ట్ర మంత్రి నిమ్మల



భీమవరం జూన్ 13 ప్రభాతవార్త : ఏపీ ప్రభుత్వ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. తోట సీతారామలక్ష్మి ఇంటి వద్దకు విచ్చేసిన మంత్రి నిమ్మలకు భీమవరం నియోజకవర్గ టిడిపి నాయకులు భారీఎత్తున స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు సాలువాలతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తోట సీతారామలక్ష్మి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలుగా 2014 జిల్లాలో మొత్తం స్థానాలను టిడిపి గెలుచుకోవడం జరిగిందని ఎన్నికలకు ఆరు నెలలు ముందుగానే ఇదే కార్యాలయంలో తిరిగి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అన్ని స్థానాలను గెలవనున్నామని తెలిపామని సీతారామలక్ష్మి రాజ్యసభ సభ్యురాలుగా జిల్లా అధ్యక్షురాలుగా నీతి నిజాయితీలతో సమర్థవంతంగా పనిచేశారని వారిని మర్యాదగాపూర్వకంగా కలవడానికి విచ్చేశానని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి అంగన్వాడీ డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ వీరవాసరం ఎంపీపి వీరవల్లి చంద్రశేఖర్ దుర్గభవాని రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ నేదునూరి గంగాధర్ దొంగ వెంకటేశ్వరరావు మరపట్ల శ్యాంబాబు ఎండి ఫిరోజ్ ఎండి ఖలీల్ మిర్తిపాటి గున్నేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడును కలిసిన శ్యామ్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కింజరాపు అచ్చెన్నాయుడును జంగారెడ్డిగూడెం పట్టణానికిచెందిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన పాలన ఉంటుందన్నారు. అనంతరం శేషు మాట్లాడుతూ అచ్చెన్నాయుడు నాయకత్వంలో పార్టీకి, ప్రజలకు మంచి జరుగుతుందన్నారు.

## కాపు సంక్షేమ జిల్లా అధ్యక్షునిగా నిరంజన్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కాపు సంక్షేమ సేవా సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షునిగా పూజారి నిరంజతన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీరాములు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా పనిచేసిన నిరంజన్ టీడీపీలో క్రియాశీలకంగా సేవలందిస్తున్నారు.

## అత్తిలి జనసేన కార్యాలయం వద్ద సంబరాలు.



అత్తిలి - జూన్ 13( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ లో జనసేన ,టిడిపి ,బిజెపి పార్టీ లు కలిసి సమిష్టిగా పోటీ చేసిన సందర్భంగా జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించటం తో పాటు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా,పవన్ కళ్యాణ్ మంత్రి గా ఇతర మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన సంధర్భంగా తణుకు నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో అత్తిలి గ్రామంలో గల జనసేన పార్టీ కార్యాలయం వద్ద బాణా సంచా కాల్చి కేకు కట్ చేసి శు భాకాంక్షలు తెలియచేశారు. తణుకు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ భారీ మెజారిటీతో సాదించిన ఘన విజయం ప్రజలందరి విజయంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ,టీడీపీ నాయకులు ,బీజేపీ నాయకులు పాల్గొని దుర్మార్గ పాలనకు చరమగీతం పాడటంలో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరుచుకునే విదంగా పరిపాలన సాగించటంలో అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు, మోడీ పవన్ కళ్యాణ్ చిత్రపటం బహుకరణ



జీలుగుమిల్లి, జూన్-13, ప్రభాతవార్త: మండలంలోని పిరాజవరం సచివాలయానికి స్థానిక టిడిపి నాయకులు చంద్రబాబు, మోడీ, పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని గురువారం బహుకరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో కూటమి ప్రభుత్వం అందించే ప్రతి ప్రభుత్వ పథకాన్ని సచివాలయ సిబ్బంది అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అన్ని రకాలలోఅన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గూడపాటి పుల్లయ్య దొర, జాస్తి సత్యనారాయణ, టిడిపి గ్రామ అధ్యక్షులు దొంగ మురళి, జనసేన నాయకులు సూరిశెట్టి మహేష్, వెలగల అజయ్, అచ్యుత శ్రీను, ఉండవల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో వైసీపీ నాయకులు ధర్నా



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయ భవనంపై ఉన్న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పేరుతో ఉన్న బోర్డును కొందరు తొలగించడంపై నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం వైసీపీ శ్రేణులు, నాయకులు, కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు ధర్నా నిర్వహించారు. మంగళవారం కొందరు దుండగులు నిచ్చెన వేసుకుని ఎంతో ఎత్తులో ఉన్న డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మున్సిపల్ ఆఫీస్ అనే పేరుతో ఉన్న బోర్డును ధ్వంసం చేశారు. ఈ సంఘటనతో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, చింతలపూడి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు, వైసీపీ నాయకులు జెట్టి గుర్నాథరావు, మండవల్లి సోంబాబు, చిటికెల అచ్యుతరామయ్య, ముప్పిడి అంజి, పోల్నాటి బాబ్జీ, షేక్ అక్బర్, మేడవరపు విద్యాసాగర్, మానవత రమణమూర్తి, కనుమూరి లావణ్య, ముప్పిడి శ్రీనివాసరావు, బత్తిన చిన్న, నేట్రు సుబ్బలక్ష్మి, మల్నీడి బాబి తదితరులు పాల్గొన్నారు. రాజశేఖర్ రెడ్డి అమర్ రహే, బోర్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, తిరిగి బోర్డును ఏర్పాటు చేయలంటూ నినాదాలు చేశారు.

# మానవతా చే కుట్టుమిషన్ బహుకరణ



అత్తిలి - జూన్ 13( ప్రభాత వార్త ): తణుకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సభ్యుడు వంగూరి హనుమంతరావు భార్య సుశీల పుట్టిన రోజు సందర్భంగా మసీదు వద్ద బ్యాగ్గులు కుడుతున్న షేక్ ఆస్కారి జహాన్ కు షూటింగ్ మిషన్ ను అందచేశారు. 11 వేలు విలువ చేసే మిషన్ ను రోటరీ క్లబ్ లో జరిగిన కార్యక్రమం లో అందచేశారు. జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గేమింగ్ రాజా , చౌన్వించె ఎస్వీ సతీష్ బాబు , కఠారి శారదాదేవి , విశ్వనాధరాజు , ఎక్కిన కసి విశ్వనాధం , వివి రామకృష్ణ , కెవిన్ రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ కేసులు తగ్గుదలకు చర్యలు



**ప్రభాతవార్త :** భారతదేశంలో కేన్సర్ కేసులు 34 శాతం ఉన్నాయని, ఈ కేసులను తగ్గించడానికి 30 ఏళ్ళు, అంతకంటే ఎక్కువ వయసున్న వ్యక్తులను అందరినీ పరీక్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ఎన్‌సీడీ 3.0 స్క్రీనింగ్‌తో పాటు ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ ద్వారాకేన్సర్ సర్వే నిర్వహిస్తుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ట తెలిపారు. గురువారం ఏలూరులో వైద్యాధికారులకు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలకు కేన్సర్ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ మోహన కృష్ణ ప్రారంభించారు. ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ ద్వారా కేన్సర్ సర్వే నిర్వహించి,అనుమానిత కేసులను దగ్గరలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలకు ఏరియా ఆసుపత్రులకు, వైద్య కళాశాలలకు రిఫర్ చేసే పరీక్షలు నిర్వహిస్తారన్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఎం.నాగేశ్వరరావు, ఎన్‌సీడీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కే.నరేంద్ర కృష్ణ పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్ ర్యాలీలో మండల కూటమి పార్టీల నాయకులు....



ప్రభాత వార్త పెరవలి మండలం : నిడదవోలు నియోజకవర్గం తొలిసారి మంత్రివర్గంలో స్థానం దక్కించుకుని నియోజవర్గం వచ్చిన సందర్భంగా గురువారం మండలంలో గల టిడిపి జనసేన బీజేపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పెరవలి మండలం నుండి బయలుదేరి వెళ్లి నిడదవోలు మండలం సమిశ్రగుడెం వద్ద రాష్ట మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్న ర్యాలీలో పాల్గొన్నారు

## రహదారిపైకి ఒరిగిన చెట్లకొమ్మలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఇటీవల కురిసిన వర్షాలకు జంగారెడ్డిగూడెం -బుట్టాయగూడెం , మార్కండేయపురం సమీపంలో చెట్ల కొమ్మలు రోడ్లపైకి ఒరిగాయి. ఇక్కడే మలుపు ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని వాహనదారులు పేర్కొంటున్నారు. తక్షణమే రోడ్డుపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.


# మంత్రి పార్థసారథిని కలిసిన ప్రసాద్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఏలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధిని జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, కార్యదర్శి తూటికుంట రాము, ఏపీ స్టేట్ టీడీపీ బీసీ సాధికార డైరెక్టర్ చేను ప్రసాద్, సత్యకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# మంత్రి నిమ్మలకు అభినందనలు



పోడూరు, జూన్-13, ప్రభాతవార్త: పాలకొల్లు శాసనసభ్యులు డా. నిమ్మల రామానాయుడు మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న తరుణంలో పలువురు ఆయనను అభినందించారు. గురువారం పాలకొల్లు రామానాయుడు నివాసంలో ఆయనను మాజీ శాసన మండల సభ్యులు అంగర రామ్మోహన్ రావు, తాడేపల్లిగూడెం టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి, పెచ్చెట్టి బాబు, మామిడి శెట్టి పెద్దిరాజు, కోడి విజయభాస్కర్, కడలి గోపి, జీవి, యలమంచిలి చిన్ని తదితరులు కలసి అభినందించారు. నిమ్మలకు మంత్రి పదవి దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మంత్రివర్గంలో నిమ్మలకు సమచిత స్థానం దక్కడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు వారు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు.

# బక్రీద్ సందర్భంగా గో వధ చేస్తే చర్యలు.

అత్తిలి - జూన్ 13( ప్రభాత వార్త ): భారత పాసు సంక్షేమ బోర్డు ఉత్తరువులు ప్రకారం గో వదను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందని , జూన్ 17 న బక్రీద్ పండుగ సందర్భంగా గో వధ చేసినా , గోవులను అక్రమ రవాణా చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పాసు సంవర్ధక సఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు అన్నారు. సుప్రీం కోర్ట్ , హై కోర్ట్ ఉత్తరువుల ప్రకారం 1960 లో గో వధ నిషేధ చట్టాన్ని తీసుకు వచ్చారన్నారు. అత్తిలి , తణుకు మండలాల్లో గో వధ చేయరాదని గో వధ కోసం రవాణా చేయరాదని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



చాట్రాయి, జూన్ 13, ప్రభాతవార్త : బూరుగు గూడెం-చిన్నంపేట గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు కి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల ప్రకారం చాట్రాయి మండలం కోటపాడు గ్రామానికి చెందిన సాయిబాబు కోటపాడు నుండి చాట్రాయి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్నాం టాటా ఏసీ వాహనం ఢీకొట్టడంతో సాయిబాబుకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం 108 అంబులెన్స్ కు అందటంతో హుటాహుటిన వచ్చి వైద్య పరీక్షల నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 'విశ్వం' నుంచి గోపీచంద్ బర్త్‌డే స్పెషల్!

మాచోస్టార్ గోపీచంద్, శ్రీను వైట్ల, టీజీ విశ్వప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ 'విశ్వం' నుంచి గోపీచంద్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్ విడుదల



మాచోస్టార్ గోపీచంద్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తన లేటెస్ట్ మూవీ 'విశ్వం' మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. షెడ్స్, క్యాప్‌తో, టండీ పోస్టర్‌లో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. దర్శకుడు శ్రీను వైట్ల తన హీరోలను స్టైలిష్ బెస్ట్ అవతార్‌లలో ప్రజెంట్ చేయ డంలో స్పెషలిస్ట్, విశ్వం కోసం మేకోవర్ అయిన గోపీ చంద్ పోస్టర్‌లో మేకర్స్ ఫస్ట్ స్ట్రైక్ వీడియోతో ఈద్ సందర్భంగా మాస్‌ఫీస్ట్‌ని అందించారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని పీపుల్ టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నా రు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. కెవి గుహన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తు న్నారు. శ్రీనువైట్ల పలు బ్లాక్‌బర్స్టర్స్ తో అనుబంధం ఉన్న గోపిమోహన్ స్క్రీన్‌ప్లే డైరెక్టర్ కిరణ్‌మన్నె. ఈ సినిమాలో హీరోయిన్, ఇతర వివరాలు త్వరలో తెలియ జేయనున్నారు మేకర్స్. విశ్వం సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. నటీనటులు: 'మాచో స్టార్' గోపీచంద్, సాంకేతిక విభాగం: దర్శకత్వం: శ్రీను వైట్ల సమర్పణ : దనేపూడి చక్రపాణ, నిర్మాతలు : టీజే విశ్వప్రసాద్ అండ్ వేణు దనెపూడి సహ నిర్మాత : వివేక్‌కూచిబట్ల క్రియేటివ్ ప్రొడ్యూసర్ : కృతిప్రసాద్ బ్యానర్ : పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ డీవోపీ: కే వి గుహన్, సంగీతం : చైతన్ భరద్వాజ్, రైటర్స్: గోపమోహన్, భాను -నందు, ప్రవీణ్‌వర్మ, ఎడిటర్: అమర్‌రెడ్డి కుడుముల.

# 'హరోం హర' ప్రీ రిలీజ్ ఈవెంట్

హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రైమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హ హరోం హర గ్రాండ్‌గా విడుదల కానుం ది. ఈ నేప థ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని నిర్వ హించారు. యంగ్ హీరోలు అడివి శేష్, విశ్వక్‌సేన్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో సుధీర్ బాబు ఆడియో ఇంట్రాక్షన్ చేశారు. ఆడియో ఇంట్రాక్షన్ లో సూపర్ స్టార్ మహేష్‌బాబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. హరోం హర టీం అందరికీ ఆల్‌దిబెస్ట్. సినిమాట్రైలర్ చూశాను. చాలా ఎక్స యింటింగ్‌గా అనిపిం చింది. సుధీర్‌బాబు చాలా కొత్తగా కనిపించాడు. బ్యాగ్‌డ్రాప్, ప్రిమైజ్ కొత్తగా వుంది. ఈ రోజుల్లో ఆడియన్స్ ఇలాంటి బ్యాక్‌డ్రాప్‌ను ఇష్టపడుతున్నారు. హరోం హర టైటిల్ ట్రాక్ చాలా నచ్చింది. టీం అంతా హార్డ్‌వర్క్ చేసింది. ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. సుధీర్ బాబు మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌లు వచ్చిన విశ్వక్, అడవిశేష్‌కి థ్యాంక్స్. మా నాన్నగారు ఫస్ట్‌టైం నా సినిమాకి సంబంధించిన ఈవెంట్‌కు రావడం ఆనందంగా వుంది. ఇప్పటి వరకు ఇలాంటి తెలుగు ఇండస్ట్రీలో ఇలాంటి బ్యాక్ డ్రాప్‌తో ఎలాంటి సినిమా రాలేదు. చూసినపుడు ఆడియెన్స్ ఇదే ఫీలవుతారు. జూన్14 ప్లీజ్ వాచ్ ఇట్ థియేటర్. హీరో అడివి శేష్ మాట్లాడుతూ, ఈవెంట్‌కి రావడం హ్యాపీగా ఉంది. హరోంహరని దేవన్ నుంచి ఫాలో అవుతున్నాను. ప్రోమోస్ అన్నీబావున్నాయి. ట్రైలర్ చాలా నచ్చింది. సుధీర్ ఇంత మంచి సినిమా చేస్తున్నాడని ఈ ఈవెంట్‌కు వచ్చాను. సుధీర్ చాలా మంచి సినిమా చేశారు. టీం అందరికీ గుడ్‌లక్ అని చెప్పారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి కంటెంట్ ప్రామెసింగ్‌గా ఉంది. డైరెక్టర్‌ని చూసి షాక్ అయ్యా. తను చాలా ఎనర్జీమెంట్రైన్ చేస్తున్నారు. సినిమాపై కాన్ఫిడెంట్‌గా వున్నాను. సుధీర్‌బాబు, సుబ్రహ్మణ్యంకి థ్యాంక్స్. ఈ సినిమా డెఫినెట్‌గా బావుంటుంది. అందరు థియేటర్స్‌కి వచ్చి ఎంజాయ్ చేయండి అని కోరారు. డైరెక్టర్ మారుతూ మాట్లాడుతూ, సుబ్రహ్మణ్యం చాలా ఫ్యాషన్ వున్న నిర్మాత. ట్రైలర్ చూసి షాక్ అయ్యాను. చాలా అద్భుతంగా తీశారు. ఈ సినిమా నా ఫ్రెండ్స్ అందరూ బావుందని చెపుతుంటే చాలా హ్యాపీగా అనిపించింది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ తెలిపారు.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మ్యూజిక్ షాప్ మూర్తి'

అజయ్‌ఘోష్, చాందినీ చౌదరి ముఖ్యపాత్రల్లో తెరకెక్కిన చిత్రం మ్యూజిక్ షాప్ మూర్తి ఫ్లై హై సినిమా బ్యానర్ పై హర్షగారపాటి, ఈ మూవీని నిర్మించారు. శివ పాలడగు ఈ సినిమా కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. 'మ్యూజిక్ షాప్ మూర్తి' జూన్ 14న విడుదల కానుంది. ఈ కమలం దర్శకుడు శివపాలడు మీడితో ముచ్చటించారు.

**మీ నేపథ్యం, సినిమా ప్రయాణం గురించి చెప్పండి?**

మాది విజయవాడ. అమెరికాలో ఉద్యోగం చేశారు. అక్కడ నాకు ఫ్రెండ్‌గా హర పరిచయమయ్యాడు. అమెరికాలోనే డైరెక్షన్ కోర్సులో డిప్లామా చేశాను. నాకు మొదటి సినిమా అవకాశం చాలా సులభంగానే వచ్చింది. నా ఫ్రెండ్స్ నిర్మాతలు కావడంతో అంతా ఈజీగా జరిగిపోయింది.

**మ్యూజిక్‌షాప్ మూర్తి కథకు అజయ్ ఘోష్‌నే ఎందుకు అనుకున్నారు?**

పాతికేళ్ల కుర్రాడి కథ చెబితే మళ్లీ రొటీన్ అవుతుందిని, కాస్త కొత్తగా ఉండాలనే ఈ మ్యూజిక్ షాప్ మూర్తి కథను రాసుకున్నాను. అజయ్‌ఘోష్ అయితే బాగుంటుం దని అనుకున్నాను. కాస్త కొత్తగా ఉంటుందనే ఆయనతో ఈ క్యారెక్టర్ వేయించాను. ఆయన అద్భుతంగాఎమోషన్స్ పండి స్తారని నాకు తెలుసు. ఈ సినిమా అనుకుంటుందన్న టైంలో ఇంకా పుష్పరాలేదు. కానీఆయన ఈ పాత్ర పోషించగలరని అనుకున్నాను.

**చాందినీ చౌదరి పాత్రకు ఉండే ప్రాముఖ్యత ఏంటి?**

చాందినీ చౌదరి పాత్రలోనే సినిమా ప్రారంభం అవుతుంది. ఆ పాత్ర చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. మూర్తి జీవితంలో అంజన వల్ల వచ్చిన మార్పులు సినిమాని ముందుకు తీసుకెళ్తాయి. అంజన క్యారెక్టర్‌లో చాందినీ చౌదరి అద్భుతంగా నటించారు. ఆమెకు ఇందులో తగిన ప్రాధాన్యం లభించింది.

**ఈ సినిమా కోసం మ్యూజిక్ మీద ఏమైనా రీసెర్చ్ చేశారా?**

మ్యూజిక్ మీద చాలా రీసెర్చ్‌చేశాం. అప్పటి తరం సంగీతం, నేటి ట్రెండ్ మ్యూజిక్ ఇలాం అన్నింటిపై పరిశోధించాం. పవన్ మంచి సంగీతాన్ని ఇచ్చారు. ప్రతీ పాట సందర్భానుసారంగానే వస్తుంది. ఎక్కడా ఇరికించినట్టుగా అనిపించదు.

**బడ్జెట్ పరంగా ఏమైనా సమస్యలు వచ్చాయా?**

ఈ సినిమా ప్రయాణంలో నాకు బడ్జెట్ పరంగా ఎలాంటి సమస్యలు రాలేదు. నా స్నేహితులే నిర్మాతలు కావడంలో, వారు నామీద నమ్మకంతో ఖర్చుకి వెనుకాడలేదు. అనుకున్నదాని కంటేకాస్త ఎక్కువే ఖర్చు అయినా, ఎక్కడా వృథాగా ఖర్చు పెట్టలేదు.

**మొదటి సినిమా కదా? తెరకెక్కించడంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?**

నాకు మంచి టీం దొరికింది. ఆ టీం సహాయంతోనే సినిమాను ఇంతవరకు తీసుకురాగలిగాను. అయితే సినిమా తీయడం కంటే పోస్ట్ ప్రొడక్షన్ వర్, రిలీజ్ చేయడం, ప్రమోషన్స్ చేయడం చాలా కష్టంగా అనిపించింది. మొత్తానికి మా సినిమా జూన్ 14న రాబోతోంది. చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతం సినిమాలు సరిగ్గా ఆడటంలేదు.

**మీకు మీ చిత్రంపై ఉన్న నమ్మకం ఎంటి?**

చిన్న సినిమా, పెద్ద సినిమా అన్న తేడా ఇప్పుడు లేదు. చిన్న చిత్రాలకు ఓపెనింగ్స్ అంతగా రాకపోవచ్చు. కానీ కంటెంట్ ఉంటే, ఎమోషన్స్ ఉంటే, ఆడియెన్స్‌కు కనెక్ట్ అయితే చిన్న చిత్రాలే పెద్ద విజయాలను సాధిస్తాయి. మా సినిమా కంటెంట్, మా చిత్రంలోని ఎమోషన్స్ మీద చాలా నమ్మకం ఉంది. ఈ చిత్రం అందరికీ నచ్చుతుంది.



దర్శకుడు శివపాలడుగు

# 'యేవమ్' అందర్ని అలరిస్తుంది

చాందిని చౌదరి, వశిష్టసింహా, భరత్‌రాజ్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ప్రకాష్ దంతులూరి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలి..



దర్శకుడు ప్రకాష్ దంతులూరి

**మీ నేపథ్యం ఏమిటి?**

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా నా కెరీర్ ప్రారంభమైంది. ఓ టీమ్‌లో హిందీలో లగాన్, తెలుగులో ఖుషి సినిమాలు నన్ను దర్శకుడిగా మారడానికి ప్రేరణ ఇచ్చాయి. ఆ సమయంలో నేను రాసుకున్న ఓ కథ ప్రియాంకదత్‌కి వినిపించారు. అశ్వనీదత్ కూడా కథ విని నాకు దర్శకత్వం ఇచ్చారు. నా తొలి సినిమా వైజయంతి తరువాత నా బిజినెస్‌ల్లో బిజీగా అవ్వడం వల్ల చాలా గ్యాప్ తీసుకున్నాను. కోవిడ్ గ్యాప్‌లో మళ్లీ సినిమా చేయాలని అనిపించింది. అనుకోకుండా నవదీప్‌ను కలుసుకున్నాను. నవదీప్‌కు కాన్సెప్ట్ నచ్చి ఈ సినిమాకు నిర్మాతగా మారాడు.

**యేవమ్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

యేవమ్ అనేది సంస్కృత పదం, ఇదిహాసాలు, పురాణాలు చెప్పినప్పుడు ఇది ఇలా జరిగింది అని చెప్పడాన్ని యేవమ్ అంటారు. ఈ సినిమాలోని పాత్రలు రియల్‌లైఫ్ పాత్రలా ఉంటాయి. నలుగురు విభిన్నమైన వ్యక్తుల కథ ఇది. వంశీ అన్వేషణ లాంటి థ్రిల్లర్‌ను మనకు తెలిసిన పాత్రల్లో చెబితే ఎలా వుంటుంది అనేది యేవమ్.


**ఎవరికీ తెలియని ఈ టైటిల్ పెట్టడం రిస్క్ అనిపించలేదా?** ఈ టైటిల్ అర్థం ఎవరికి తెలియదని తెలుసు. కానీ కథకు ఇదే యాప్ట్ టైటిల్. ఒక్కసారి సినిమా చూసిన తరువాత ఈ టైటిల్ గురించి అర్థం అవుతుంది. టైటిల్ గురించి ఇంత డిస్కషన్ జరగడం మాకు ప్లస్సే అవుతుంది.

# 'యుఫోరియా' స్పెషల్ వీడియో రిలీజ్

కాలభైరవ.. భారతదేశానికి ఆస్కార్ సాధించి పెట్టిన 'నాటు నాటు..' పాటను పాడి ఆస్కార్ వేదికను ఓ ఊపు ఊపారు. ఆయన ఓ వైపు సింగర్‌గా, మరోవైపు యంగ్ మ్యూజికల్ సెన్సేషన్ ఓ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఆ క్రేజీ సినిమాయే 'యుఫో రియా". వైవిధ్యమైన సినిమాలు, భారీ చిత్రాలను తెరకెక్కించటంలో సెన్సేషన్ యూత్‌ఫుల్ సోషల్ డ్రామా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. 'యుఫోరియా'కు సంబంధించిన ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ



నేపథ్యంలో చిత్ర యూనిట్ మ్యూజిక్ అవుతున్నారంటూ ఓ స్పెషల్ వీడియో ద్వారా అనౌన్స్ చేసింది. గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మాతగా ఈ చిత్రం రూపొందనుంది. ఈ సినిమా నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని టీమ్ తెలియజేసింది.




# 'లవ్‌మోక్టైల్2' విడుదల

కన్నడ బ్లాక్ బస్టర్ నిర్మాత, రచయిత, దర్శకుడు హీరో డార్లింగ్‌కృష్ణ నటించిన లవ్ మాక్టైల్2 మూవీ నేడు (శుక్రవారం) విడుదల కాబోతోంది. ఈ సినిమాకు సంగీతం డార్లింగ్‌కృష్ణ గతంలో జాకీ, మధరంగి, రుద్రతాండవ, చార్లీ లవ్ మాక్టైల్ వంటి సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడు. ఈ సినిమాలో మిలిన నాగరాజ్, అమృతఅయ్యంగర్, రచల్ డెవిడ్, నకుల్‌అభయాన్కర్ ముఖ్యపాత్రలు పోషించారు. డార్లింగ్‌కృష్ణ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరించడమే కాక హీరోగా మెప్పించాడు. కన్నడలో ఈ లవ్ మాక్టైల్, లవ్ మాక్టైల్ 2 బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలుగా నిలవగా, ఇప్పుడు ఈ సినిమాని తెలుగులో కంచి కామాక్షి కొల్‌కతా కాళీ క్రియేషన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎం.వి.ఆర్ కృష్ణ మాట్లాడుతూ, కన్నడలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమాని తెలుగులో అనువదించి ప్రేక్షకుల ముందు హీరోగా మంచి సినిమాల్లో నటించాడని, అతను దర్శకత్వం చేస్తూ నటించిన ఈ సినిమా కన్నడ బ్లాక్‌బస్టర్‌గా నిలవగా నేడు (శుక్రవారం) తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకోని రాబోతున్నాం డిస్ట్రిబ్యూటర్లు చూసి బాగుందని రిలీజ్ చేయడానికి ఇష్టపడి కొనుక్కున్నారు. తెలుగు ప్రేక్షకులు కూడా ఈ సినిమా చూసి ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. నటీనటులు: డార్లింగ్‌కృష్ణ, మిలిననాగరాజ్, అమృతఅయ్యంగర్, రచల్‌డేవిడ్, నకుల్ అభయాన్కర్. టెక్నికల్ టీమ్: నిర్మాణం: కంచి కామాక్షి కొల్‌కతా కాళీక్రియేషన్స్ నిర్మాత: ఎంవిఆర్ కృష్ణ, మ్యూజిక్:నకుల్‌అభయాన్కర్ లిరిసిస్ట్:గురుచరణ్, మ్యూజిక్ లేబుల్: జాంకర్ మ్యూజిక్, డిఓపి, ఎడిటర్ : శ్రీ క్రేజీ మైండ్స్.



# 'రేవు' త్వరలో గ్రాండ్ రిలీజ్‌కు రెడీ..

వంశీరామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి ఏపూరి హరీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా నిర్మాణ పర్యవేక్షకులుగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమా లు పూర్తి చేసుకున్న రేవు సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసి న కార్యక్రమంలో చిత్ర వివరాలు తెలిపారు. నిర్మాణ పర్య వేక్షకులు, సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, ముందుగా మా మిత్రుడు పర్వతనేని రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు. నేను గుంటూరులో ఉండగా ఒక వ్యక్తి రేవు సినిమాకు సంబంధించిన కొంత పుటేజ్ చూపించాడు. పుటేజ్ ఆసక్తిరకంగా అనిపించింది. నేను గుంటూరులో ఉండగా ఒకవ్యక్తి రేవు సినిమాకి సంబంధించి కొంత పుటేజ్ చూపించాడు. పుటేజ్ ఆసక్తికరంగా అనిపించింది. నేను హైదరాబాద్ వచ్చాక మా మిత్రుడు పర్వతనేని రాంబాబుతో రేవు మూవీ గురించి మాట్లాడాను. రాంబాబు తన మిత్రుడు, ప్రొడ్యూసర్ డాక్టర్ మురళీ గింజుపల్లితో మాట్లాడాను. మీరు ప్రొసీడ్ అవ్వండి అన్నారు. మేమంతా ఎలాంటి అనుభూతికి లోనయ్యామో అదే అనుభూతిని మీరంతా థియేటర్‌లో చూస్తూ పొందుతారు సినిమా రిలీజ్‌కు రెడీగా ఉంది. మేము రిలీజ్ డేట్ త్వరలోనే అనౌన్స్ చేస్తామన్నారు. ఎగ్జిక్యూటివ్ పర్వతనేని మాట్లాడుతూ. రేవు ప్రెస్ మీట్‌కు వచ్చిన మీడియా మిత్రులకు వెల్‌కమ్. నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందిస్తున్న మిత్రులకు కృతజ్ఞతలు. రేవు సినిమాను త్వరలోనే మీ ముందుకు తీసుకొస్తున్నాం మంచి కంటెంట్ ఉన్న చిత్రమిది. నిర్మాత డా॥ మురళీ గింజుపల్లి మాట్లాడుతూ, నేను యూఎస్‌లో ఉంటాను. సినిమాలంటే ఫ్యాషన్. మా సంస్థ ద్వారా మొదట ఒక మంచి సినిమాతో అడుగు పెట్టాలని కోరుకున్నాను. రేవు సినిమా పర్వతనేని రాంబాబు చెప్పడం ఆయన నిర్ణయానికి ఓకే అనటం మాకు అవకాశం కల్పించిన ప్రభుకి థ్యాంక్స్. నటుడు అజయ్ మాట్లాడుతూ, మా రేవు సినిమాకు ప్రభుగారు, పర్వతనేని రాంబాబు, డాక్టర్ మురళీ సపోర్ట్ చేశారు. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు హరినాథ్‌కి థ్యాంక్స్. నటుడు హేమంత్ మాట్లా డుతూ, రేవు సినిమాలో విలన్ క్యారెక్టర్‌లో మీ ముందుకు రాబోతున్నాను. మా టీమ్ అందరికీ సపోర్ట్ కావాలి. మా సినిమా, మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న ప్రభు, పర్వతనేని రాంబాబు, డాక్టర్ మురళి గింజుపల్లికి థ్యాంక్స్ అన్నారు.



# 'పద్మవ్యూహంలో చక్రధారి' మూవీ ట్రైలర్

వీసీ క్రియేషన్స్ బ్యానర్‌పై కే.ఓ. రామరాజు నిర్మాతగా, సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం పద్మవ్యూహంలో చక్రధారి. ప్రవీణ్ రాజ్ కుమార్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్ చేతులమీదుగా రిలీజైన ఈట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తుంది. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడుతూ యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైన్ సినిమా ఉండబోతుందని పేర్కొన్నారు. ట్రైలర్ బాగుందని ప్రేక్షకులకు సినిమాపై మంచి అంచనాలు ఏర్పడే విధంగా ఉందని తెలిపారు. సినిమా నిర్మించి విడుదల చేయడం అనేది విజయం సాధించారు అని, సినిమా కూడా మంచి సక్సెస్ అవుతుందని అన్నారు. చిత్రంలో నటించిన హీరో ప్రవీణ్‌రాజ్‌కుమార్, హీరోయిన్స్ శశికాటిక్కో,అశురెడ్డిలకు ప్రత్యేక విషెష్ చెప్పారు. అలాగే చిత్రంలో నటించిన మిగితా నటీనటులకు, టెక్నిషియన్స్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ..జూన్ 21న ప్రేక్షకుల ముందుకు వస్తున్న 'పద్మవ్యూహంలో చక్రధారి' సినిమాను ఆదరించి, విజయవంతం చేయాలని కోరారు. ట్రైలర్‌లో చూపినట్లు ఫస్ట్‌లవ్‌లో పడుతాడని, దాని నుంచి ఎలా బయటపడ్డాడు అనే దాన్ని.. ఎంతో ఆసక్తితో అన్ని హంగులు సమపాలల్లో ఉండేలా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్ధం అవుతుంది. జూన్ 21న ఘనంగా థియేటర్‌లో విడుదలకు సిద్ధం అయింది. కచ్చితంగా చిత్రం మంచి విజయం సాధి స్తుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. చిత్రం: పద్మవ్యూహంలో చక్రధారి నటీనటులు: ప్రవీణ్‌రాజ్‌కుమార్, శశికా టిక్కో, ఆషురెడ్డి, మధునందన్, భూపాల్ రాజ్, ధనరాజ్, రూపలక్ష్మి, మాస్టర్ రోహన్, ముళీధర్ గౌడ్, మహేష్ విట్టా.



# చిన్నారులకు పోషకాల జావ..

పుట్టిన పాపాయికి ఆరు నెలల వరకూ తల్లిపాలే అన్నీ. ఇక ఆ తర్వాత నుంచీ వాళ్లకు పోషకాహారం ఏం ఇవ్వాలి? ఎంత ఇవ్వాలి? ఎన్నో ప్రశ్నలు.. రకరకాల రెడీమేడ్ ఉత్పత్తులూ పెట్టేస్తుంటారు కొందరు తల్లులు. కానీ అవి బుజ్జాయిల ఆరోగ్యానికి మేలు చేయవు. బదులుగా పోషకాల సమ్మేళనం..సూపర్‌ఫుడ్



అయిన రాగిజావను చంటి పిల్లలకు ఇవ్వమంటున్నారు నిపుణులు. పురాతన కాలంలో విరివిగా వాడే ఈ జావ మళ్లీ ఇప్పుడు పిల్లలకు సూపర్‌ఫుడ్‌గా ఎందుకు మారిందో తెలుసుకుందాం పదండి.

✦ పసిపిల్లల్లో జీర్ణవ్యవస్థ రోజురోజుకూ వృద్ధి చెందుతుంటుంది. అందుకే తేలిగ్గా జీర్ణమయ్యే ఈ రాగిజావను పిల్లలకు తాగించడం వల్ల పొట్టకు ఏ ఇబ్బందీ కలగదు. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి మలబద్ధకం రాకుండా నిరోధిస్తుంది. పైగా ఆకలీ పెరుగతుంది. దాంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అంది ఆరోగ్యంగా ఎదుగుతారు.

✦ముఖ్మంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవసరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.

✦ ముఖ్యంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవసరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30 రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.

✦ కణాల అభివృద్ధికి ప్రొటీన్ చాలా అవసరం. రాగిలో అధికంగా ఉండే ప్రొటీన్ కండపుష్టిని పెంచుతుంది. పైగా మొలకెత్తించి చేసిన రాగిపిండిలో ప్రొటీన్ రెండు రెట్లు అధికంగా ఉంటుంది. ఇది పిల్లల్లో పోషకాహారలేమి రాకుండా అడ్డుకుంటుంది.

✦ ఇందులోని ఐరన్ రక్తహీనత రాకుండా నిరోధిస్తుంది. అందుకే రోజూ తగిన మోతాదులో పిల్లలకు దీన్ని ఇవ్వమని సూచిస్తున్నారు.

✦ రాగిజావలో ఉండే పోషకాలు, మంచి కొవ్వులు పిల్లలు ఆరోగ్యకరమైన బరువుతో ఎదగడానికి సహకరిస్తాయి.

✦ రాగుల్లోని యాంటీ ఆక్సిడెంట్ గుణాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని క్రమం తప్పకుండా ఇస్తే పిల్లల్లో దగ్గు, జలుబు, జ్వరం లాంటివి రాకుండా ఉంటాయి.

✦ రాగిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం నరాలను ప్రభావితం చేసి, మంచినిద్రను అందిస్తుంది. కాబట్టి వాళ్లు రాత్రుళ్లు బాగా నిద్రపోతారు.

ఎప్పుడు ఇవ్వొచ్చంటే... ఆరు నుంచి ఎనిమిది నెలల మధ్యలో పిల్లలకు రాగిజావ అలవాటు చేయొచ్చంటున్నారు నిపుణులు. ఈ సమయానికల్లా పిల్లల్లో చాలావరకూ తల నిలబెట్టడం, సపోర్టుతో కూర్చోవడం లాంటి మోటార్ స్కిల్స్ డెవలప్ అయి ఉంటాయి. కాబట్టి వాళ్లు ఆ రుచినీ, టెక్స్చర్‌నీ గ్రహిస్తారు. మొదట తక్కువ పరిమాణంతో మొదలు పెట్టి, అలవాటయ్యే కొద్దీ పరిమాణం పెంచుకుంటూ వెళ్లొచ్చు. చంటిపిల్లల నుంచి ఎదిగే వయసు పిల్లలందరికీ రాగిజావను ఇవ్వొచ్చు. మొలకెత్తించి తయారుచేసిన రాగిపిండి అయితే చాల మంచిది. మొలకెత్తించడం వల్ల అందులో ఉండే ప్రొటీన్లు అమైనో ఆమ్లాల రూపంలోకి మారి తేలిగ్గా జీర్ణం అవుతుంది. మరి జావ ఎండల్లోనే కాదు, అన్ని కాలాల్లోనూ పోషకాల రారాజైన రాగిజావను పిల్లలకు అందిద్దామా! □

# మోడీ బృందంలో మహిళా మంత్రులు

ఐదేళ్లకోసారి వచ్చే ఓట్ల పండగ ఇటీవలే ముగిసింది. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ తన బృందంతో కలిసి ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సారి మోడీ బృందంలో ఏడుగురు మహిళలకు స్థానం లభించింది. అందులో ఇద్దరికి క్యాబినెట్ హోదా దక్కగా..ఐదుగురికి సహాయమంత్రులుగా అవకాశం లభించింది. అయితే మోడీ **2.0**లో **10** మంది మహిళలకు మంత్రి పదవులు దక్కగా ఇప్పుడు ఆ సంఖ్య **7**కు తగ్గింది. గత ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన నిర్మలా సీతారామన్‌తో పాటుభాజపా ఎంపిలు అన్నపూర్ణాదేవి, శోభా కరంద్లాజే, రక్షా ఖడ్సే, సావిత్రి ఠాకూర్, నిముబెన్ బాంభణియా, అప్నాదళ్ ఎంపి అనుప్రియా పటేల్ మంత్రి పదవులు సొంతం చేసుకన్నారు. కేంద్ర మంత్రులుగా ప్రభుత్వంలో ముఖ్య పాత్ర పోషించే అవకాశం దక్కించుకున్న వీరి గురించి మీకోసం..

## పోటీ చెయ్యకుండానే మరోసారి ...



నిర్మలా సీతారామన్ 1959 ఆగస్టు 18వ తేదీన తమిళనాడులోని ముదరైలోని జన్మించారు. ఆమె తిరుచిరాపల్లిలోని సీతాలక్ష్మి రామస్వామి కాలేజీ నుంచి ఎకనమిక్స్‌లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఆ తర్వాత న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ పూర్తి చేశారు. చదువు పూర్తి చేసిన తర్వాత లండన్ వెళ్లిన ఆమె. అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్‌లో అసిస్టెంట్ ఎకనమిస్ట్‌గా పని చేశారు. ఆ తర్వాత భారత్‌కు తిరిగి వచ్చిన నిర్మల 2003 నుంచి 2005 దాకా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా పని చేశారు. ఈ సమయంలో పలు మహిళా అంశాలపై గళమెత్తారు. 2008లో భాజపాలో చేరిన ఆమె 2014 వరకూ పార్టీ అధికార ప్రతినిధిగా సేవలందించారు. 2014లో మోదీ ప్రభుత్వంలో మొదటిసారి మంత్రిగా నియమితులయ్యారు. ఆ సమయంలో ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కీలకమైన రక్షణ, ఆర్థిక శాఖలకు మంత్రిగా సేవలందించారు. 2022లో ఫోర్బ్స్ ప్రకటించిన 100 మందిలో శక్తివంతులైన మహిళల్లో ఒకరిగా నిలిచారు. ఆర్థిక మంత్రిగా వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టి పలు రికార్డులను నమెదు చేశారు. ఈ నక్రమంలోనే మరోసారి క్యాబినెట్ హోదా దక్కించుకున్నారు. రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతోన్న నిర్మల ఇంతవరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకపోవడం గమనార్హం.



**అనూహ్యంగాఅడుగుపెట్టి ...** అప్పటివరకు సాధారణ గృహిణిగా ఉన్న **అన్నపూర్ణాదేవి** భర్త రమేష్ యాదవ్ మరణంతో అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చారు. 1998లో కోడర్మా స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆర్జేడీ పార్టీ తరపున పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి రాష్ట్ర మంత్రిగానూ సేవలం దించారు. 2014 నుంచి 2019 వరకు అర్జేడీ జార్ఖండ్ శాఖకు అధ్యక్షురాలిగా పనిచేశారు. రాజకీయ సమీకరణాలు మారడంతో 2019లో ఆమె భాజపాలో చేరారు. అదే సంవత్సరం మొదటి సారిగా కోడర్మా పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. రాంచీ విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన ఆమెకు 2021లో కేంద్రమంత్రిగా అవకాశం లభించింది. తాజాగా అదే నియోజకవర్గం నుంచి మరోసారి పోటీ చేసిన ఆమె తన సమీప సిపిఐ(ఎం) అభ్యర్థి వినోద్ కుమార్ సింగ్‌పై 3.77 లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ క్రమంలోనే తాజా మంత్రివర్గంలో క్యాబినెట్ హోదా దక్కించుకున్నారు.



**రాజధానిలో ఏకైక మహిళ ..** కర్ణాటకలోని ఓ మారుమూల గ్రామంలో జన్మించిన **శోభా కరంద్లాజే**ను అందరూ ముద్దుగా 'శోభక్క' అని పిలుస్తుంటారు. ఆమె సోషల్ వర్క్ విభాగంలో మంగళూరు విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ చేశారు. ఆ తర్వాత మైసూర్ యూనివర్సిటీలో సామాజిక శాస్త్రంలో ఎంఏ చేశారు. రాడికల్ భావాలు కలిగిన శోభ చిన్నవయసులోనే ఆర్ఎస్ఎస్‌లో చేరి కీలక సభ్యురాలిగా మారారు. 1996లో భాజపాలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ క్రమంలోనే ఉడిపి జిల్లా భాజపా మహిళా మోర్చా విభాగానికి జనరల్ సెక్రటరీగా ఎంపికయ్యారు. 2008లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన శోభ.. పలు శాఖలకు రాష్ట్రమంత్రిగానూ సేవలందించారు. ఆ తర్వాత 2014, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఉడిపి-చిక్కమగలూరు స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. ఈ క్రమంలోనే 2021లో మొదటిసారి కేంద్రమంత్రిగా అవకాశం దక్కించు కున్నారు. 2024 ఎన్నికల్లో తన నియోజకవర్గాన్ని వదలిపెట్టిన శోభ.. బెంగళూరు నార్త్ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధిం చారు. తద్వారా బెంగళూరు స్థానానికి ఎన్నికైన మొదటి మహిళా ఎంపిగా చరిత్ర సృష్టిం చరు.

**సామాజిక కార్యకర్తగా మొదలై...**

మధ్యప్రదేశ్‌కు చెందిన **సావిత్ర ఠాకూర్** 1996లో ప్రజాజీవితం లోకి వచ్చారు. దాదాపు పదేళ్ల పాటు సామాజిక కార్యకర్తగా పనిచేసిన ఆమె గిరిజన, పేద మహిళల అభ్యున్నతి కోసం కృషి




చేశారు. ఆ తర్వాత 2003లో భాజపాలో చేరిన ఆమె జిల్లా పంచాయతీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత సంవత్సరం వ్యవధిలోనే జిల్లా పంచాయతీ అధ్యక్షురాలిగా ప్రమోషన్ సాధించారు. 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ధార్ స్థానం నుంచి పోటీ చేసి మొదటిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. 2019లో టికెట్ లభించకపోయినా పార్టీలోనే ఉంటూ వివిధ పదవులు నిర్వర్తించారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ధార్ సీటు దర్కించుకుని రెండోసారి ఎంపిగా విజయం సాధించారు. ఈ క్రమంలోనే మొదటిసరిగా మంత్రివర్గంలో చోటు సంపాదించుకున్నారు. □

# అది అతి అయ్యిందేమో !

**బరువు పెరిగితే ఎక్కువ తినేస్తున్నామేమో అన్న కంగారు. నిద్ర పట్టకపోతుంటే ముందే మెనోపాజ్ వస్తోందేమో అన్న భయం, గాయాలు మానకపోతే మధుమేహమేమో ఇలా అనుమానించుకుంటూ పోతుంటాం. అయితే ఒత్తిడి కలిగించే హార్మోను పెరిగిందేమో గమనించుకోమంటున్నారు నిపుణులు.**

✦ మెటబాలవజం సరిగా ఉండాలన్నా.. రక్తంలో చక్కెరలు, హార్మోన్ల స్థాయుల్లో సమన్వయం జరగాలన్నా కాస్త ఒత్తిడి మంచిదే. అంటే దానికి కారణమయ్యే కార్టిసాల్



కొద్దిస్థాయుల్లో విడుదలైతే ఆరోగ్యమే. అది హద్దు దాటితేనే అనారోగ్యం పొట్ట పెరిగిపోతోంది. దుస్తుల్లోంచి కనిపిస్తోందంటూ తెగ ఇబ్బంది పడిపోతాం కదా! అది పెరుగుతూ వస్తోన్నా అనుమానించాల్సిందే. ఒత్తిడితో తెలియకుండానే స్వీట్లు, చిరుతిళ్లవైపు ఆకర్షితులం అవుతాం. అదేమో బరువు పెరగడానికి కారణమవుతుంది. ఒత్తిడి పెరిగేకొద్దీ శరీరంలో నిల్వ ఉండే గ్లూకోజు ఎక్కువగా ఉత్తపత్తి అవుతుంది.

అదీ పొట్ట దగ్గర కొవ్వుగా చేరుతుందట.

✦ రాత్రుళ్లు నిద్ర పట్టకపోవడం పట్టినా పదే పదే మెలకువ రావడమూ కార్టిసాల్ పెరిగడానికి సూచనలే. పదే పదే ముఖం వాయడం, నీరు చేరినట్లుగా అనిపించినా తేలిగ్గా తీసుకోవద్దు. అంతెందుకు శరీరంపై ఏవైనా గాయాలైతే కొన్ని రోజుల్లో మానడం మామూలే. గాయం తీవ్రతను బట్టి నయమయ్యే సమయంలో మార్పు ఉంటుంది. చిన్నచిన్నవీ తగ్గడం లేదంటే దానికి కారణమయ్యే సైటోకైన్స్ సరిగా పనిచేయడం లేదని అర్థం పెరిగిన ఒత్తిడి హార్మోన్ ఉత్పత్తి సైటోకైన్స్ పనితీరుకు అడ్డుపడి, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌కి కారణమవుతాయి.

✦ తిండి పడలేదు, జీర్ణవ్యవస్థలో ఏదో ఇబ్బంది.. గ్యాస్ పదే పదే పలకరిస్తోంటే మనం చెప్పుకొనే కారణాలే ఇవి. కొన్నిసార్లు నెలసరి రాబోతోందని సర్దిపుచ్చుకుంటాం కూడా. కానీ అతి ఒత్తిడి కూడా జీర్ణప్రనరకియపై ప్రభావం చూపుతుంది. □

# కంద దోశ



మినప్పిండి, బియ్యపిండి దోశలు సాధారణం. ఎప్పుడూ అదే అంటే విసుగొస్తుందని రవ్వ దోశ, టొమాటో దోశ. అంటూ చాలా రకాలు చేయడం తెలిసిందే. అంతకంటే ఇంకొంచెం ప్రత్యేకంగా ఉండాలని..కంద దోశ వేసుకొంటారు కొందరు. ఈ దుంపలో దురద గుణాలుంటాయిగా అనుకుంటున్నారు. మరేం ఫరవాలేదు. కొంచెం మందంగా ఉండే ఈ దుంపను చక్కగా పీల్ చేసి ఉప్పునీళ్లలో నానబెట్టాలి.



కొంచెం సేపు గనుక అలా ఉంచా మంటే. ఇక ఏ ఇబ్బందీ ఉండదు. ఇంతకీ దీంతో దోశ ఎలా చేయాలంటే.. దుంపను నీళ్ల లోంచి తీసి ఇంకోసారి కడిగి, ముక్కలుగా తరగాలి. మూడు గంటలు నానబెట్టిన పెసరపప్పులో నీళ్ల వంపేసి.. మిక్సీ జార్‌లో వేయాలి. దానికి కంద ముక్కలు అంగుళం సైజు అల్లం ముక్క ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు కొన్ని నీళ్ల జోడించి గ్రైండ్ చేస్తే పిండి సిద్ధమైపోతుంది. ఈ మిశ్రమానికి కాస్త బియ్యప్పిండి జోడిస్తే దోశలు మరింత క్రిస్పీగా వస్తాయి. పల్లీ చట్నీతో హ్యాపీగా తరుగు వేసి..దిబ్బరొట్టె కూడా చేసుకోవచ్చు. ఈ వెరైటీ దోశ మీకూ నచ్చు తుంది. ఒకసారి ప్రయత్నించి చూడండి. □

# చులకన చేయొద్దు !

కొంత మంది దంపతుల్దిరూ నింపాదిగా చర్చించుకోరు ఒకరిపై మరొకరు కోపంతో రగిలిపోతారు. ఒకరినొకరు నిందించుకోవడం మొదలుపెడతారు. ఇటువంటి వాతావరణం కుటుంబ సంతోషాన్ని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు. కాబట్టి..



ఎదుటివారితో మాట కలపడం ఓ కళ. అందులోనూ జీవిత భాగస్వామితో మరింత అపురూపంగా మాట్లాడాలి. అప్పుడే ఆ వైవాహికబంధం సాఫీగా సాగిపోతుంది. అలా జరగలంటే ఎదుటివారికన్నా తామే ఎక్కువ, నాకే అన్నీ తెలుసనే ఆలోచన భార్యాభర్తల్లో ఎవరికీ ఉండకూడదు. లేదంటే భాగస్వామిపై చులకన భావం పెరుగతుంది. అలాకాకుండా అవతలివారిలోనిప్రత్యేకతను గుర్తించి విలువనివ్వండి. ఇద్దరి మధ్యా అసమానతలకు చోటుండదు.

**నియంత్రించుకోవాలి....** దంపతులు ఏదైనా విషయంపై చర్చించుకున్నప్పుడు..ఎదుటివారు చెప్పింది నచ్చకపోతే కోపానినన ప్రదర్శించొద్దు. కూల్‌గా ఆ సంద ర్భాన్ని డీల్ చేయడం నేర్చుకోవాలి. స్వీయ నియంత్రణ ఉం డాలి. అవతలి వారెందు కలా మాట్లాడు తున్నారని ఆలోచించాలి. ఇలా ఇరువురూ చేసేనత సమస్య తేలికవుతుంది కోపానికి తావుండదు.

**మృదువైన మాటలతో..** ఏ విషయాన్నైనా చర్చించాలనుకున్నప్పుడు మృదువైన మాటలతోనే సంభాషణ కొనసాగించాలి. ఎదుటివారి అభిప్రాయానికి విలువనిస్తూ, వారు చెప్పేది పూర్తిగా వినాలి. ఆ తర్వాత మీ ఆలోచననీ మృదువుగా చెప్పగలగాలి. ఇది అవతలివారికి ఒత్తిడి కలిగించదు. పైగా ఒకరికొకరు సానుకూలంగా అభిప్రాయాలను పంచుకునే వాతావరణం ఏర్పడుతుంది. ఇక కోపాలకు తావేది?

**అవతలివారి గురించి ఆలోచించి..** భార్యాభర్తల్లో ఏ ఒక్కరు కోపాన్ని ప్రదర్శించినా ఎదుటివారు దాన్ని తగ్గించడానికి ప్రయత్నించాలి. మీరు బాధపడుతూ కూర్చోక. భాగస్వామికి ఎలా అనిపించిందో అన్న కోణంలో ఆలోచించాలి. వారి స్థానంలో ఉండి ఆలోచించాలి. అవతలివారి అర్థమవడమే కాదు. సమస్యా తీరుతుంది. □

# వ్యాక్సింగ్ ఇంట్లోనే ఇక !

దీర్ఘ కాలం పాటు అవాంఛిత రోమాలు రాకుండా ఉంటాయని చాలామంది వ్యాక్సింగ్ చేయించుకుంటారు. కానీ అన్నిసార్లూ పార్లర్‌కి వెళ్లడం కుదరకపోవచ్చు. ఇంట్లోనే చేసుకుందామంటేనేమో.. వాక్స్ ఆరిపోతోంటే పదే పదే వేడిచేయడం దగ్గర్నుంచి పూర్తయ్యాక ఆ పాత్రని శుభ్రపరచడం వరకు పెద్ద తతంగంలా తోస్తుంది. కానీ ఈ ప్రక్రియనూ సులువు చేస్తూ కొన్ని మార్గాలున్నాయని తెలుసా?

**పెదాల కోసం...** పెదవి పైభాగం, కనుబొమలకీ వ్యాక్స్ చేయించు కుంటారా? అయితే వాటికోసం ప్రత్యేకంగా వ్యాక్సింగ్ స్ట్రిప్స్ ఉన్నాయని తెలుసా? వీటిని కావాల్సిన ప్రదేశంలో అతికించుకుని, కొద్దిసేపయ్యాక లాగేస్తే సరిపోతుంది. చిన్నగా ఉంటాయి కాబట్టి, ఇబ్బందీ ఉండదు. పైగా కూల్ వ్యాక్స్ కాబట్టి, కాలుతుందన్న భయమూ అక్కర్లేదు. వ్యాక్సింగ్ పెన్ అయినా ఉత్తమ ఎంపికే! దీన్ని కాసేపు వేడినీటిలో వేసి ఉంచితే.. లోపలి పదార్థం సులువుగా బయటకు వచ్చేలా తయారవుతుంది. కావాల్సిన ప్రదేశంలో రాసి, స్ట్రిప్‌తో లాగేస్తే సరి. పై పెదవి, కనుబొమలు, గడ్డం వంటి ప్రదేశాలకు చక్కని ఏర్పాటు కదూ.



**రోల్ చేయడమే...** కాళ్లు, చేతులకు కాస్త ఎక్కువ మొత్తంలోనే వ్యాక్స్ కావాలి. అలాగని పాత్రలో ఎప్పటికప్పుడు వేడిచేసుకుంటూ వాడుకోవాలంటే చిరాకే దాన్ని సులువు చేస్తుందీ వ్యాక్సింగ్ రోలర్. ఇదో ఎలక్ట్రిక్ పరికరం కరెంటులో పనిచేస్తుంది. దీనిలో వ్యాక్స్‌తో నిండిన కాట్రిడ్జ్ ఉంటుంది. అవసరమైనప్పుడు బటన్ ఆన్ చేసుకుంటే వ్యాక్స్ వేడవుతుంది. దాన్ని కావాల్సిన ప్రదేశంలో రోల్ చేసుకుంటే వ్యాక్స్ పలుచని పొరలా అంటుకుంటుంది. స్ట్రిప్స్ సాయంతో అవాంఛిత రోమాలను లాగేయడమే. ఇదైతే అతిగా వేడెక్కడం, కాలుతుందేమో అన్న భయం ఉండదు. కావాల్సినప్పుడు స్విచ్ ఆన్ చేసుకుంటే సరిపోతుంది.



**నొప్పి ఉండదు...** చాలకాలం పాటు రోమాలు రావన్నది వాస్తవమే కానీ, వ్యాక్సింగ్ చేయించుకునేప్పుడు కలిగే నొప్పి, మంటలను భరించడమే కష్టం కదూ. అయితే ఈ వ్యాక్సింగ్ పౌడర్లు ప్రయత్నించేయండి. చాక్లెట్, గంధం, రోజ్, పసుపు వంటి ఫ్లేవర్లలో. సహజ పదార్థాలతో చేస్తున్నారు. వేడిచేయాల్సిన పని ఉండదు నొప్పి భయం అసలే లేదు. కావాల్సినంత పొడిని తీసుకుని నీళ్లు లేదా పాలల్లో కలపాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, ఆరనివ్వాలి. ఆపై తడి వస్త్రం లేదా టిష్యూతో తుడిస్తే చాలు వెంట్రుకలన్నీ ఊడొచ్చేస్తాయి. చర్మానికీ పోషణ. □




# ముందుకు సాగిపో !



కట్టెలు కొట్టి జీవనం సాగించే నిరుపేద వ్యక్తిని చూసిన ఒక సాధువుకు సానుభూతి కలిగింది. అతని దగ్గరకు వెళ్లి ఎన్నాళ్లిలా చెట్లు నరుకుతూ ఇక్కడే ఉండి కష్టపడతావు? ముందుకు వెళ్లు అన్నాడు. సాధువు సలహా పాటించి అతడు అరణ్యంలో కొంచెం ముందుకు వెళ్లాడు. అక్కడ చందన వృక్షాల వనం కనిపించింది. ఈ గంధం చెట్లను నరికి, విక్రయించి ధనికుడయ్యాడు. సాధువు ఇక్కడ ఆగిపొమ్మనలేదు. ముందుకు వెళ్లమన్నాడు కదా! అనుకున్న శ్రామికుడు ఇంకా ముందుకు వెళ్లాడు. అకనకడ అతనికి రాగి గని కనిపించింది. ఆ లోహాన్ని తవ్వి, అమ్ముతూ మరింత ధనవంతుడయ్యాడు. అకనకడితో ఆగిపోకుండా ఇంకా ఇంకా ముందుకు వెళ్లగా..కట్టెలు కొట్టే వ్యక్తికి వెండి, ఆపైన బంగారు నగనులు తారస పడ్డాయి. చివరికి అతనికి వజ్రాల గని కనిపించింది. దాంతో అతడు కుబేరుడై పోయాడు. గురుదేవులు రామకృష్ణ పరమహంస- శిష్యులకు తరచూ ఈ కథ చెప్పేవారు. ఆధ్యాత్మిక ప్రయాణంలో చిన్న చిననన అనుభూతులు, దర్శనాలతో సంతృప్తి చెందకూడదు. సాధనల విషయంలో ఇంకా, ఇంకా ముందుకు వెళ్లాలి. పారమార్థిక చైతన్యానికి ముగింపు అంటూ ఏమీ లేదు. సాధన తీవ్రత పెరుగుతుననన కొద్దీ ఆధ్యాత్మిక అనుభూతి సాంద్రత మరింత పెరుగుతుంది అంటూ హితవు పలికేవారు.

ఆధ్యాత్మికం

# దీని వాడకంలో గుర్తుంచుకోవాల్సినవి..



✱ కాస్త గట్టి వస్తువులు, సున్నితమైన వస్తువుల్ని జిప్‌లాక్ ఉన్న మెష్ బ్యాగ్‌లో వేసి వాషర్‌లో వేయాలి. తద్వారా అటు అవి, ఇటు వాషింగ్ మెషీన్ డ్యామేజ్ కాకుండా జాగ్రత్తపడచ్చు.

✱. చాలావరకు చల్లటి లేదా గోరువెచ్చటి నీటిని ఉపయోగించడమే మంచిది. అలాగే క్విక్ వాష్ ఆప్షన్ ఎంచుకుంటే వాటి నాణ్యత దెబ్బతినకుండా ఉంటుంది.

✱. అలాగే అన్ని వస్తువులకు గాఢత తక్కువగా ఉండే డిటర్జెంట్/లిక్విడ్ ఉపయోగించడం ఉత్తమం. మరీ సున్నితమైన వస్తువులైతే క్యాస్టైల్ సోప్ లిక్విడ్‌ని వాడచ్చు.

✱ కొన్ని వస్తువుల నుంచి దుర్వాసన వస్తుంటుంది. అలాంటప్పుడు వాష్ సైకిల్‌లో అరకప్పు వైట్ వెనిగర్ వేస్తే సరి.

✱ ఇక వీటన్నింటినీ ఎండలో ఆరబెట్టడం వల్ల వాటిలోని బ్యాక్టీరియా, ఇతర క్రిములు తొలగిపోయి మరింత శుభ్రపడతాయి.

✱ వీటన్నింటితోపాటు గుర్తుంచుకోవాల్సిన అతి ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఆయా వస్తువుల్ని వాషర్‌లో వేసే ముందు వాటి లేబుల్‌ని పరిశీలించడం మంచిది. అలాగే మీరు ఉపయోగించే వాషర్‌లో ఆయా వస్తువులు శుభ్రం చేసే ఫీచర్లు ఉన్నాయో, లేదో ముందే చూసుకోవడం మర్చిపోవద్దు తద్వారా ఆయా వస్తువులు, వాషర్, రెండూ పాడవకుండా జాగ్రత్తపడచ్చు. □

## ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారత్ షట్లర్ల శుభారభం



**ఢిల్లీ:** ఆస్ట్రేలియా ఓపెనన‌బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు శుభారంభం చేశారు. సిడ్నీలో జరుగుతున్న ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల సింగిల్స్ విభాగాల్లో పలువురు తొలి రౌండ్ విఘ్నాన్ని విజయవంతంగా దాటారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్- అర్జున్ అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి ద్వయం 21-17, 21-19తో మలేషియాకు చెందిన లిమ్-వొంగ్‌ను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. పురుషుల తొలి రౌండ్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 21-10, 23-21తో బ్రెజిల్‌కు చెందిన కోలెహాడి ఒలివిరను ఓడించగా, కిరణ్ జార్జి 21-17, 21-10తో కెనడాకు చెందిన జియ డొంగ్‌ను చిత్తు చేసి రెండో రౌండ్‌కు చేరారు. సమీర్ వర్మ 21-10, 21-10తో ఆస్ట్రేఇయాను మట్టి కరిపించాడు. ఇక మంజునాథ్, రవి, సుబ్రహ్మణ్యస్, అభిషేక్ ఓటమిపాలయ్యారు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్ 21-10, 21-8తో భారత్‌కే చెందిన మొపటిని ఓడించిగా, ఆకర్షి కశ్యప్ 21-14, 21-11తో ఉక్రెయిన్‌కు చెందిన పొలిన బురొవను చిత్తు చేసింది. అనుపమ ఉపాధ్యాయ 21-14, 23-21తో మలేషియాకు చెందిన వాంగ్ లియాంగ్‌ను ఓటమిపాల్చేసింది.

## ఇండియన్ గ్రాండ్ ప్రి లో తెలంగాణ నిత్యకు స్వర్ణం



**ఢిల్లీ:** ఇండియన్ గ్రాండ్‌ప్రి-3లో తెలంగాణ యువ అథ్లెట్‌కు స్వర్ణ పతకం దక్కింది. బెంగుళూరు వేదికగా జరుగుతున్న ఇండియన్ గ్రాండ్‌ప్రి-3లో అథ్లెట్ గందె నిత్య స్వర్ణ పతకంతో మెరిసింది. మహిళల 200 మీటర్ల రేసును నిత్య 24.23 సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచింది. కాగా కర్నాటకకు చెందిన కావేరీ 24.38 సెక్లనలో, తమిళ నాడుకు చెందిన అభినయ 24.39 సెకన్లలో ముగించి వరుసగా రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

# టి 20 నుండి న్యూజిలాండ్ ఔట్

## 13 పరుగుల తేడాతో వెస్టిండీస్ గెలుపు

## సూపర్ 8కి చేరుకున్న కరేబియన్ జట్టు



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీ నుండి న్యూజిలాండ్ వైదొలగింది. ఈ టోర్నీలో మొదటి నుండి న్యూజిలాండ్ పేలవ ప్రదర్శన కొనసాగిస్తూనే ఉంది. దీంతో గురువారం వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 13 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఫలితంగా టీ 20 వరల్డ్ కప్, 9వ ఎడిషన్ నుండి న్యూజిలాండ్ ఇంటి దారి పట్టాల్సి వచ్చింది. న్యూజిలాండ్ విజయం సాధించి సూపర్ 8కు చేరుకుంది. తరౌబా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేసింది. వెస్టిండీస్ బ్యాటర్లలో రూథర్ ఫర్డ్ 39 బంతుల్లో 68 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్ల కొట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగిలిన కరేబియన్ బ్యాటర్లు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయారు.

నికోలాస్ పూరన్ 12 బంతుల్లో 17 పరుగులు, బ్రాండన్ కింగ్ 12 బంతుల్లో 9 పరుగులు, అఖేల్ హుస్సేన్ 17 బంతుల్లో 15 పరుగులు, అంద్రూ రసూల్ 7 బంతుల్లో 14 పరుగులు, రామరో షెఫ్‌హర్డ్ 13 బంతుల్లో 13 పరుగులు, అల్జరీ జోసఫ్ 6 బంతుల్లో 6 పరుగులు చేయగలిగారు. న్యూజిలాండ్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ 3 వికెట్లతో సత్తా చాటగా, సౌథీ, ఫెర్గూసన్ తలా రెండు వికెట్లు, నీషమ్, శాంట్నర్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులకే పరిమితమైంది. విండీస్ పేసన్ అల్జరీ సోసఫ్ 4 వికెట్లతో కివీస్‌ను దెబ్బతీశాడు. జోసఫ్ తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 19 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు సాధించాడు. అతడితో పాటు, స్పిన్నర్ మోటీ 3 వికెట్లతో చెలరేగాడు. ఇక బ్లాక్ క్యాప్స్ బ్యాటర్లలో గ్లెన్ ఫిలిప్స్ 33 బంతుల్లో 40 పరుగులే. 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఫిన్ అల్లెన్ 23 బంతుల్లో 26 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, మిచెల్ సంట్నర్ 12 బంతుల్లో 21 పరుగులు చేసి జట్టుకు స్కోరు పెంచాడు. మిగిలిన వారు బ్యాటింగ్‌లో విఫమయ్యారు. డేవాన్ కాన్వే 5 పరుగులు, రచిన్ రవీంద్ర 10 పరుగులు, కానే విలియమ్స్సన్ 1 పరుగు, డైరల్ మిచెల్ 12 పరుగులు, జేమ్స్ నీషమ్ 10 పరుగులు, టార్గెట్ బౌల్ట్ 7 పరులతో సరిపెట్టారు. కాగా ఈ విజయంతో వెస్టిండీస్ గ్రూప్ సి నుండి సూపర్-8కి అర్హత సాధించింది. ఇక ఓటమి పాలైన న్యూజిలాండ్ తమ సూపర్-8 అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. వాస్తవంగా అయితే ఈ టోర్నీ నుండి న్యూజిలాండ్ దాదాపు ఇంటి ముఖంపట్టిందనే చెప్పవచ్చు. రెండు ఓటములతో న్యూజిలాండ్ పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటికే గ్రూప్ సి నుండి విండీస్ సూపర్-8కు క్వాలిఫై కాగా, మ రో బెర్త్ కోసం ఆఫ్గనిస్థాన్ అడుగు దూరంలో నిలిచింది. ఇప్పటి వరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆఫ్గన్ ఘన విజయం సాధించి గ్రూప్ సి పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉంది. ఆఫ్గన్‌కు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించినా నేరుగా సూపర్-8కు ఆఫ్గనిస్థాన్ క్వాలిఫై అవుతుంది.

# టీమిండియా విజయంతో పాక్ హ్యాపీ



### సూపర్-8పై ఆశలు చిగురించిన దాయాది దేశం

### ఇక అమెరికా, పాక్‌కు ఐర్లాండ్ ఆట తీరే ఆధారం

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించడం పట్ల భారత్‌కు చిరకాల శత్రువు పాకిస్థాన్ సంతోషంతో మునిగిపోయింది. సూపర్-8కు చేరుకోవడంలో విఫలమై ఇంటిదారి పట్టేందుకు సిద్దమవుతున్న తరుణంలో టీమిండియా విజయం మళ్లీ పాక్ జట్టుకు ఆశలు చిగురించేలా చేసింది. సూపర్-8 దశకు చేరునే క్రమంలో తమ ఆశలు పదిలం కావడంతో పాక్ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతోంది. ఇదే సమయంలో ఇక చివరి అవకాశంగా అమెరికా, పాక్‌కు ఐర్లాండ్‌తో ఆడే మ్యాచ్ తీరుతోనే ఈ రెంటిలో ఏది సూపర్-8కు చేరుకుంటుందనేది ఆధారపడి ఉంటుంది. టీ 20 ప్రపంచ కప్-2024 ఆరంభంలో పాకిస్థాన్ వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిపోయింది. గ్రూప్ ఎ లో ఉన్న అమెరికా, టీమిండియా చేతిలో చిత్తైన బాబర్ అజం నేతృత్వంలోని పాక్ టీమ్ కెనడాపై గెలుపుతో ఒకింత ఊపిరి పీల్చుకుంది. అయితే సూపర్-8లోకి అడుగు పెట్టాలంటే అమెరికాతో పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పటికే మొనాంక్ పటేల్ సేన రెండు విజయాలు సాధించి పాకిస్థాన్ కంటే మెరుగైన స్థితిలో ఉండటమే ఇందుకు కారణం. ఇలాంటి దశలో టీమిండియా-అమెరికా మ్యాచ్ ఫలితంపై పాకిస్థాన్ ఆశలు పెట్టుకుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన అమెరికాను ఓడిస్తే పాక్ సూపర్-8కు చేరువయ్యే అవకాశం ఉంటుంది. అందుకు తగినట్లుగానే భారత్ టీమ్ బుధవారం నాటి మ్యాచ్‌లో అమెనికాను 7 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో పాయింట్ల పరంగా అమెరికా కంటే వెనకబడి ఉన్నా, రన్ రేటు పరంగా ఆ జట్టు కంటే మెరుగైన స్థితిలోకి పాక్ జట్టు వెళ్లింది. ఈ క్రమంలో తదుపరి ఐర్లాండ్తట మ్యాచ్‌లో తాము గెలవడం, అమెరికా ఓడటం జరిగితే పాక్ సూపర్-8కు చేరువయ్యే అవకాశం ముంగిట నిలిచింది. కాగా పాకిస్థాన్ సూపర్-8కు చేరాలంటే గ్రూప్ ఎ లో ఉన్న టీమిండియా ఇప్పటికే మూడు విజయాలతో ఆరు పాయింట్లతో టాపర్‌గా నిలిచి సూపర్-8కు చేరుకుంది. రెండో స్థానం కోసం అమెరికా, పాకిస్థాన్ పోటీ పడుతున్నాయి. ఈ రెండు జట్లు ఇప్పటికే గ్రూప్ దశలో మూడేసి మ్యాచ్‌లు ఆడాయి. అమెరికా రెండి విజయాలతో 4 పాయింట్లు సాధించగా, పాకిస్థాన్ ఒకటి గెలిచి 2 పాయింట్లతో నిలిచింది. అయితే టీమిండియా చేతిలో ఓటమి తర్వాత నెట్ రేట్ పరంగా అమెరికా పాక్ కంటే వెనుకబడింది. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి కారణంగా అమెరికా నెట్ రేట్ +0.127 ఉండగా, పాకిస్థాన్ నెట్ రేట్ +0.191గా నమోదైంది. ఈ నేపథ్యంలో లీగ్ దశలో తమకు మిగిలిన ఆఖరి మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా సూపర్-8కు చేరుతుంది. అయితే రెండూ తమ తమ మ్యాచ్‌లలో గెలిస్తే అప్పడు నెట్ రన్ రేటు కీలకంగా మారుతుంది. ఇక ఆఖరి మ్యాచ్‌లో అమెరికా, పాకిస్థాన్‌ల ప్రత్యర్ధి ఐర్లాండ్ కావడం విశేషం. ఈ రెండు జట్లలో ఏది సూపర్-8కు చేరాలన్నా ఐర్లాండ్ ఆటతీరుపై ఆధారపడి ఉంటుంది.


## వివాదాస్పద గోల్‌తో భారత్ ఓటమి

### ఫిఫా, ఎఎఫ్‌సిలకు ఫుట్‌బాల్ సమాఖ్య లేఖ



**ఢిల్లీ:** వివాదాస్పద గోల్ కారణంగా ఓటమి చెంద డంపై భారత్ సీరియస్‌గా తీసుకుంది. ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఫీఫా) వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ ఆసియా జోన్‌లో మూడో రౌండ్‌కు ముందంజ వేయాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో అనూహ్య పరిణామాల నేపధ్యంలో భారత్ ఓటమి చెందింది. ఈ మ్యాచ్‌లో ఖతార్ చేసిన వివాదాస్పద గోల్‌పై ఫిఫాతో పాటు, ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఎఫ్‌సీ)లకు ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) అభ్యంతరం వ్యక్తం చేస్తూ లేఖ రాసింది. ఖతార్‌తో జరిగిన ఈ మ్యాచ్ 72వ నిముషంలో ఆ జట్టు ఆటగాడు యూఊసెఫ్ ఐమెన్ చేసిన గోల్ వివాదాస్పదమైంది. గోల్ లైన్ అవతల పడ్డ బంతిని అందుకున్న యూసుఫ్ గోల్ కొట్టినా రిఫరీ మాత్రం దానిని సరైందిగానే గుర్తించాడు. దీంతో ఆ నిర్ణయం వివాదాస్పదమైంది. దీనిపై ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య స్పందిస్తూ ఖతార్‌తో మ్యాచ్ ఓడటం భారత్ ఫుట్‌బాల్ అభిమానులను తీవ్ర నిరాశ పరించిందని తెలిపింది. అయితే ఆటలో గెలుపు ఓటములు సహజమని, కానీ క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యమని పేర్కొంది. మా టీమ్‌కు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించాలని కోరుతున్నట్లు ఆ లేఖలో భారత్ పేర్కొంది.

# వడ్డీరేట్ల పెంపుజోలికి వెళ్లని ఫెడ్ రిజర్వ్




**వాషింగ్టన్, జూన్ 13:** అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగించడంతో టాప్ ఐటి సంస్థల్లో ఇన్వెస్టర్లు 25వేల కోట్ల వరకూ పెట్టుబడులు పెంచారు. ద్రవ్యోల్బణం కొంత మేర పెరిగే అవకాశాలుండటంతో వడ్డీరేట్ల జోలికి పోలేదు. అమెరికా కేంద్రబ్యాంకు పాలసీ రేట్లను కేవలం 5.25 నుంచి 5.50శాతం మధ్యనే ఉంచింది. 2024లో కేవలం ఒకే ఒక్క రేట్‌కట్‌కు వెళ్లవచ్చని అంచనాలు. ద్రవ్యోల్బణం తగ్గించేదిశగా చర్యలు తీసుకునేందుకే ఒకే ఒక్క రేట్ కట్ ఇవ్వాలని భావించినట్లు తెలుస్తోంది. రెండుశాతం ద్రవ్యోల్బణ లక్ష్యాలను అధిగమించేందుకు వీలుగా వడ్డీరేట్ల జోలికి వెళ్లలేదని తేలింది. దీర్ఘకాలంలో 2.8శాతంగా ఉండవచ్చని, అందువల్లనే ద్రవ్యోల్బణం 2.6శాతంనుంచి 2.4 శాతం మేర ఉండవచ్చని అంచనావేసింది. వడ్డీరేట్ల కట్స్ ఈఏడాదిలో తక్కువగానే ఉంటాయని అందువల్లనే ఇన్వెస్టర్లు ఈక్విటీ మార్కెట్లవైపునకు వెళ్లవచ్చన్న అంచనాలున్నాయి. 2025 లేదా 2026 సంవత్సరాల్లోనే ఒక పూర్తి పర్సంటేజ్‌పాయింట్ తగ్గించవచ్చన్న అంచనాలున్నాయి. నిరుద్యోగిత రేటు నాలుగుశాతంగా ఉంటుందని అంచనాఉంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను 2022లోను 2023లోను కూడా పెంచుతూ వచ్చింది. రెండేళ్లక్రితం అమెరికా ద్రవ్యోల్బణం 40 ఏళ్ల గరిష్టానికి చేరినపుడే వడ్డీరేట్లను తగ్గిస్తూ వచ్చింది. ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ వడ్డీరేట్లకు సంబంధించి రేట్ కట్‌పై తుది సమీక్ష నిర్వహిస్తారని అంచనా. ద్రవ్యోల్బణం రెండుశాతానికి దిగి వచ్చిన తరుణంలోనే వడ్డీరేట్లజోలికి వెళ్లాలని నిర్ణయించారు. వినియోగరంగ ధరలు ఏడాది కంటే గరిష్టంగా 3.3శాతం పెరిగాయి. ముందునెల కంటే వార్షికవృద్ధిలో పెరిగింది. వినియోగరంగ ధరలసూచీ ఏప్రిల్, మేనెలల్లో నిలకడగా ఉంది. గ్యాసోలైన్ ధరలు క్షీణించడంకొంత మేలుచేసినా అద్దెలు, రెస్టారెంట్ ధరలు పెరగడంతో ధరలసూచీ కొంతమేర పెరిగింది. ఉపాధికల్పన పరంగా 2.72 లక్షల ఉద్యోగాలను మేనెలలో కొత్తగా వచ్చిచేరాయి. సగటునవేతనాలు కూడా ఏడాది క్రితం కంటే 4.1 శాతంగా పెరిగాయి.

# 22న జీఎస్టీ మండలి 53వ సమావేశం

### కొత్త ప్రభుత్వంలో ఆర్థికమంత్రి తొలి సమీక్ష

**న్యూఢిల్లీ,జూన్ 13:** సార్వత్రికఎన్నికలు ముగిసాయి. ఇక కొత్తప్రభుత్వానికి వందరోజుల కార్యాచరణ కీలకంగా మారింది. ముందు రాబడులు పెంచుకోవడం, ప్రత్యక్ష పరోక్ష పన్నుల రాబడులను సమీక్షించడం కొత్త ఆర్థిక మంత్రి వంతుగా వచ్చింది. అందు కోసమే అన్నట్లుగానే బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా 53వ జీఎస్టీ మండలి సమావేశం నిర్వహించనున్నారు. ఈనెల 22వ తేదీ ఢిల్లీలోనే ఆర్థికమంత్రి నిర్మలా సీతా రామన్ అధ్యక్షతన మండలి సమావేశం జరుగుతుందని జిఎస్టీ మండలి ఎక్స్ ఖాతాలో పోస్టుచేసింది. ఈ సమావేశానికి రాష్ట్రాల ఆర్థికమంత్రులు అందరూ హాజరవుతారు. జిఎస్టీ రంగానికి సంబంధించి అన్ని అంశాలను కూలంకషంగా చర్చించేందుకువీలుగా జిఎస్టీ మండలి సమావేశం క్రమానుగతంగా జరుగుతుంటుంది. పన్నురేట్లు, పాలసీ మార్పులు, పాలనాపరమైన అంశాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షచేస్తుంది. పరోక్ష పన్నులహయాంలో జీఎస్టీ మండలి అత్యంత కీలకంగా పనిచేస్తోంది. దేశ ఆర్థిక లక్ష్యాలు, పౌరులపై పన్నుభారం లేకుండా సరళీకృతం చేయడం, వ్యాపారులకు పన్నులభారం లేకుండాచూడటం వంటి అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తోంది. 53వ జీఎస్టీ



మండలిలో వచ్చిన నిర్ణయాలు, సిఫారసులను వివిధ రంగాల నిపుణులు, వ్యాపారవేత్తలు, విధాన నిర్ణేతలు పౌరసంఘాలు వంటివాటితో చర్చించిన తర్వాత వాటిని అమలుచేయాలా వద్దా అన్నది నిర్ణయిస్తారు. పన్నువిధానం, వాణిజ్యం మొత్తం స్వరూపస్వభావాలను కూడా వీరే చర్చిస్తారు. 2017 జులై ఒకటవ తేదీనుంచిపరోక్ష పన్నుల వ్యవస్థలో జీఎస్టీ విధానం అమలుకు వచ్చింది. రాష్ట్రాలకు ఐదేళ్లపాటు ఈ పన్నులద్వారా ఒనగూరే నష్టానిభరించే విధంగా ఆనాడు జీఎస్టీ చట్టాన్ని రూపొందించారు. ఆ ప్రకారమే జీఎస్టీబకాయిలను రాష్ట్రాలకు విడుదల చేస్తున్నారు. మరోపక్క 2024-25 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి ప్రధానిమోడీ మూడో ఎన్డీయే ప్రభుత్వం కేంద్ర ఆర్థిక బడ్జెట్‌రూపకల్పనలో కసరత్తులుచేస్తోంది. ఆర్థికమంత్రి ముందురోజే బాధ్యతలు స్వీకరించి బడ్జెట్ పరంగా సీనియర్ అధికారులతో చర్చలు జరిపారు. బడ్జెట్ రూపకల్పనకు ముందు ప్రాధాన్యతనివ్వాలని ప్రణాళిక, సమగ్ర విశ్లేషణకు అనుగుణంగా ఉండాలన్నారు. దేశఆర్థిక ప్రాధాన్యతలు, సవాళ్లకు అనుగుణంగా బడ్జెట్ ఉండాలని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. మంత్రిత్వ శాఖలోని మొత్తం అధికారుల బృందం వ్యూహాత్మక, సమగ్ర ప్రణాళికను వచ్చే ఆర్థిక సంవత్స రానికిరూపొందించాలనిఆమె సూచించారు.

# రుణాల కోసం 'కార్పొరేట్'లో డిమాండ్: ఎస్‌బిఐ చీఫ్ దినేష్ ఖారా

**ముంబై, జూన్ 13:** కార్పొరేట్ రంగం నుంచి రుణాల కోసం డిమాండ్ పెరుగుతోందని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్ దినేష్ కుమార్ ఖారాఅన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి పరిస్థితులు ప్రస్తుతం మారాయి. కార్పొరేట్ సంస్థలు తమ బ్యాలెన్స్ షీట్‌లో తగినంత నగదు మిగులును కలిగి ఉన్నప్పుడు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, తమ కంపెనీ సామర్థ్య విస్తరణకు నిధులు సమకూర్చడానికి రుణాల కోసం వెతకడం ప్రారంభిస్తున్నాయి. వారి అవసరాల కోసం బ్యాంకులను సంప్రదిస్తున్నారు. ముఖ్యంగా రూ.5 లక్షల కోట్ల రుణాలు ఈ వరుసలో ఉన్నాయని దినేష్ ఖరా అన్నారు. వీటన్నింటినీ చూస్తే, ప్రైవేట్ రంగంలో మరిన్ని అవసరాల కోసంబ్యాంకులను సంప్రదిస్తున్నారు. ముఖ్యంగా రూ.5లక్షల కోట్ల రూపాయల రుణాలు ఈ వరుసలో ఉన్నాయని దినేష్ ఖారా చెప్పారు. వీటన్నింటిని చూస్తే, ప్రైవేట్‌రంగంలో మరిన్నిఅవకాశాలు ఉండబోతున్నాయని, ఈ రంగానికి విలువను సృష్టించే స్థితిలో ఎస్‌బిఐ ఉంటుందని ఆయన అన్నారు. రిటైల్ అగ్రికల్చర్, ఎంఎస్‌ఎంఇ రుణాలకు సంబంధించి, అధిక వడ్డీరేటు ఉన్నప్పటికీ కూడా ఎస్‌బిఐ ఈ సంవత్సరంలో రుణ పుస్తకంలో 16శాతం వృద్ధిని నమోదు చేయగలదని, పూచీకత్తు కోసం అసెస్‌మెంట్ చేస్తున్నప్పుడు, రుణగ్రహీతలు సకాలంలో రుణాన్ని తిరిగి చెల్లించగల సామర్థ్యం ఉందని తెలుసుకున్నామని తెలిపారు. హౌసింగ్, వెహికల్ లోన్‌లపై ఎలాంటి ఒత్తిడి లేదని ఖారా పేర్కొన్నారు.


# ఫెడ్ రిజర్వు నిర్ణయంతో ఐటి ఇన్వెస్టర్లకు రూ.25వేల కోట్ల లాభం

**ముంబయి, జూన్ 13:** ఫెడ్‌రిజర్వు పాలక వర్గం వడ్డీరేట్ల పెంపు లేదా కట్ జోలికి వెళ్లకపోవడంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలకు సంబంధించిన షేర్లు గణనీయంగా పెరిగాయి. దీనితో ఇన్వెస్టర్ల సంపద 25 వేల కోట్లకుపైగా పెరిగింది. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు కొంత సరళీకృతం కావడం మానిటరీ పాలసీలో కొంతమేర సడలింపులకు దోహదం చేసింది. ఐటి కంపెనీల మార్కెట్ విలువలు 25,300 కోట్లు పెరిగి 31.23 లక్షల కోట్లకు చేరింది. అన్ని ఐటి కంపెనీల షేర్లు కూడా ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ ఐటి సూచీకి మద్దతునిచ్చాయి. వరుసగా మూడో రోజు ట్రేడింగ్‌లోకూడా పెరిగాయి. వినియోగ రంగ ధరల సూచీ 3.3శాతం క్షీణించింది. మార్కెట్ అంచనాలు 3.4 శాతం కంటే తక్కువగా ఉండటం కూడా కొంతమేర స్టాక్స్‌కు కలిసొచ్చింది. ఉపాధికల్పన పెరగడం వల్లనే ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్లు ఈ ఏడాది కోత విధిస్తుందని అంచనాలువేసారు. అయితే 25 బేసిస్ పాయింట్లు మాత్రమే ఈ ఏడాది కోత విధించే అంచనాలు ఫెడ్‌రిజర్వు ప్రకటించింది. ఫెడ్ ఫండ్ ఫ్యూచర్స్ ట్రేడర్లు ఈ ఏడాది చివరినాటికి 75 బేసిస్ పాయింట్లు కోత ఉంటుందని అంచనావేసారు. ఈ ఏడాది చివరి నాటికి మాత్రమే ఫెడరల్ ఓపెన్ మార్కెట్‌కమిటీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలన్న సిఫారసులు కూడా ఐటి సంస్థలకు ఊతం ఇచ్చిందని తెలుస్తోంది. ఎందుకంటే స్టాక్స్ ఒక్కసారిగా పెరిగి ఇన్వెస్టర్ల సంపద 25 వేల కోట్ల వరకూ పెరిగింది. అమెరికాలోని స్థూల ఆర్థిక వ్యవస్థ స్థితిగతులకు అనుగుణంగా ఐటి సంస్థల పనితీరు ఉంటుంది. ఎందుకంటే ఎక్కువశాతం ఇండియా ఐటి కంపెనీలు అమెరికా క్లయింట్లతోనే డీల్స్ కలిగి ఉంటాయి. ఫెడ్ వడ్డీరేట్ల నిర్ణయంతోనే నిఫ్టీ ఐటి సూచీ ఒక్కసారిగా మూడోరోజు కూడా పెరిగింది.



# మే నెల రిటైల్ ద్రవ్యోల్బణం 4.75%


**న్యూఢిల్లీ, జూన్ 13:** వినియోగరంగ ధరలసూచి ఆధారిత ద్రవ్యోల్బణం అంటే రిటైల్ ద్రవ్యోల్బణం మేనెలలో 4.75 శాతానికి తగ్గింది. అంతకుముందునెలలో నమోదయిన 4.83శాతం నుంచి గణనీయంగా తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం మాత్రం స్థిరంగా 8.7శాతం వద్దనే ఉంది. దీనివల్ల పట్టణప్రాంతాల్లో గృహిణులకు కొంతమేర ఆహారధరల్లో 8.83శాతం అదనపు ఖర్చు ఉంటుంది. రిటైల్‌ద్రవ్యోల్బణం గత ఏడాది మేనెలలో 4.31శాతంగా నమోదయింది. ఆనాడు ఆహారధరలు మూడు శాతంకంటే తక్కువ నమోదయ్యాయి. సిపిఐ 0.5శాతం నెలవారీ పద్దతిలోపెరిగింది. ఆహార ఉత్పత్తులధరల సూచీ మాత్రం 0.73శాతం పెరిగినట్లు తెలుస్తోంది. పట్టణగ్రామీణ వినియోగదారుల మధ్య ఈ ద్రవ్యోల్బణం వినిమయ ఖర్చుపరంగా కొంత తేడాలను తెస్తోంది. మేనెలలోగ్రామీణ కుటుంబ వ్యవస్థలకు ధరల్లో 5.3శాతం పెరుగుదల చవిచూసారు. పట్టణ ప్రాంత వినియోగదారుల్లో రిటైల్ ద్రవ్యోల్బణం రేట్ 4.15శాతంగా ఉంది. అంటే 4.14శాతం మార్చినెలలో ఉంటే 4.11శాతం ఏప్రిల్‌లోఉంది. ఆర్‌బిఐ అంచనాలు రిటైల్‌ద్రవ్యోల్బణం పరంగా 4.5శాతంగా ఉంటుందని వెల్లడించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఏప్రిల్ నుంచి జూన్‌త్రైమాసికంలో 4.9శాతం మేర ఉండవచ్చని అంచనావేసింది. మే నెల ధరలసూచీనిచూస్తే ఎక్కువ శాతం ఆహార ఉత్పత్తుల్లోనే పెరుగుదల నమోదయింది. కూరగాయలధరలు 27.3 శాతం, తృణధాన్యాలు 8.7శాతం, గుడ్లు 7.6శాతం, పండ్లు 6.7శాతం, పప్పుదినుసులు 17.14శాతంగా నమోదయ్యాయి. ఏడాదిమొత్తంగాచూస్తే పదిశాతంద్రవ్యోల్బణంగా అంచనా వేసారు. ఇక మాంసం, చేపల ధరలు మేనెలలో 7.3శాతంగా ఉన్నాయి. ఏప్రిల్‌లో 8.2శాతం కంటే స్వల్పంగా తగ్గాయి. వంటనూనెల ధరలు 6.7శాతంగా ఉన్నాయి. గతఏడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గాయి.



# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలపై ఫెడ్‌రిజర్వు ఎఫెక్ట్!

**ముంబయి, జూన్ 13:** రికార్డుస్థాయిని చేరిన స్టాక్ మార్కెట్లు వెనక్కి తగ్గి చివరకు స్వల్ప లాభాలతోనే సరిపెట్టుకున్నాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ జీవనకాల గరిష్ఠానికి తొలి ట్రేడింగ్‌లో నమోదుచేసింది. 77,145.5 పాయింట్లకు చేరిన సెన్సెక్స్ చివరకు 76,811 పాయింట్ల వద్ద స్థిరపడింది. 204 పాయింట్ల ఎగువన ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 23,399 పాయింట్లువద్దకు చేరి 76 పాయింట్ల ఎగువన ట్రేడింగ్ నిలిపివేసింది. రికార్డుస్థాయిలో ట్రేడింగ్ గరిష్ఠానికి కూడా చేరింది. 23,481.5 పాయింట్ల వద్దకు చేరి చివరకు 23,399 పాయింట్ల వద్ద ముగిసింది. మహీంద్ర, టైటాన్ కంపెనీ, ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్ర, అల్ట్రాటెక్ సిమెంట్, విప్రో, టిసిఎస్ వంటిసంస్థలు కీలక సూచీలకు మద్దతు నిచ్చాయి. అంటే షేర్లు గరిష్టంగా పెరిగాయి. బిఎస్‌ఇ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.89 శాతం, చొప్పున పెరిగాయి. వివిధ సెక్టార్లపరంగా చూస్తే నిఫ్టీ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు సూచీలు 0.12 శాతం దిగువన ముగిసాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే ఆసక్తి చూపించారు. నిఫ్టీ ఎఫ్ఎంసిజి 0.7శాతం దిగజారింది. నిఫ్టీ రియాల్టీ సూచీ మాత్రం రెండు శాతంపెరిగింది. ఇక సెన్సెక్స్ కంపెనీల్లో విప్రో, టెక్‌మహీంద్ర, నెస్లే, టైటాన్, హెచ్‌సిఎల్ టెక్, బజాజ్‌ఫైనాన్స్, ఇన్ఫోసిస్, కోటక్‌మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సెర్వ్ సంస్థలు ఎక్కువ లాభాల్లో ముగిసాయి. హిందూస్థాన్ యూనిలీవర్, పవర్ గ్రిడ్‌సంస్థలు మాత్రమే వెనుకంజవేసినట్లు కనిపిస్తోంది. ఆసియామార్కెట్లలో సియోల్, హాంకాంగ్ మార్కెట్లు గరిష్టంగా ముగిస్తే టోక్యో,షాంఘై సంస్థలు దిగువనముగిసాయి. అమెరికా మార్కెట్లు ఆసాంతం లాభాల్లోనే ముగిసాయి. ఇక దేశీయ మార్కెట్లకు రిటైల్‌ద్రవ్యోల్బణం కూడా ప్రభావి తం చేసింది. మేనెలలో 4.75శాతం వద్ద నమోదయింది. ఏడాది కనిష్టానికి తగ్గిందని రిజర్వుబ్యాంకు అంచనాలకు అనుగుణంగానే ఉన్నట్లు వెల్లడి అయింది. రిజర్వుబ్యాంకు ఆరుశాతానికి అటూ ఇటూగా రిటైల్‌ద్రవ్యోల్బణం ఉంటుందని వెల్లడించిన సంగతి తెలిసిందే.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.